సంపుటము XVI
నెం. 4

18 సెప్టెంబరు, 1992,
శుక్రవారము,
(శక సం. 1914,
భాద్రం-2)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయసూచిక


| | | | పేజి.నెం. |
|---|---|---|---|
| 1. | ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు. | .. | 449 |
| 2. | స్వల్పవ్యవధి ప్రశ్న | .. | 471 |
| 3. | గనులు, భూగర్భశాఖామంత్రి ప్రకటన : విజయా బ్యాంకును మోసం చేసినట్లు వచ్చిన ఆరోపణలపైన | .. | 480 |
| 4. | సభా కార్యక్రమము. | .. | 501 |
| 5. | రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: 19-7-92వ తేదీన చిత్తూరు జిల్లాలో స్త్రీలపై జరిగిన అత్యాచారము గురించి. | .. | 501 |
| 6. | 1992-93 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన: | .. | 539 |
| | అభ్యర్థన నెం. VII -అబ్కారీ పరిపాలన | | |
| | అభ్యర్థన నెం. XLVI -సర్వే, గణాంకములు | | |
| | అభ్యర్థన నెం. VIII -వాణిజ్య పన్నుల నిర్వహణ | | |
| | అభ్యర్థన నెం. XXX -దేవదాయ, ధర్మాదాయ శాఖా నిర్వహణ | | |


(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1992.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(ఏడవ సమావేశము : ఇరవయ్యవ రోజు)

శుక్రవారము, 18 సెప్టెంబరు, 1992

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### DECLINE IN THE PRODUCTION OF TOBACCO

181-

*6768-Q- Sri M. Omkar (Narasampet):- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that there is decline in the production and export of tobacco from the State during the last 2 years including the current, if so, the reasons therefor;

(b) what is the quantity of tobacco produced in the State during 1991-92 and exported to other countries; and

(c) whether there is any proposal to handle the export of tobacco through Andhra Pradesh State Trading Corporation?

On behalf of Chief Minister, Minister for Cooperation (Sri V. Rambhupal Chawdary):- (a) No, Sir.

(b) During 1991-92 132.70 M.Kgs of FCV Tobacco is produced and a quantity of 24.09 M.Kgs is exported upto the end of July, 1992.

(c) No, Sir.

శ్రీ యం· ఓంకార్:- నేను అడిగిన ప్రశ్న ఏమిటంటే - వర్తమాన సంవత్సరంలో పాటు గత రెండేళ్ళుగా రాష్ట్రంలో పొగాకు ఉత్పత్తి, ఎగుమతులలో తగ్గుదల ఏర్పడిన మాట వాస్తవమేనా? అయితే, అందుకు కారణాలేమిటి? అని నేను ప్రశ్నించాను· అంటే గత రెండు సంవత్సరాలలో 1990-91 సంవత్సరానికి, 1991-92 సంవత్సరానికి పొగాకు సాగు విస్తీర్ణం ఎంత? 1991-92 సంవత్సరానికి, చెప్పారు· 1990-91 సంవత్సరానికి సంబంధించి చెప్పలేదు· రైతాంగం దగ్గర చాలా పెద్ద యెత్తున పొగాకు నిలువలు ఉంటున్నాయి· పొగాకు ఎగుమతి కావడం లేదు· సోవియట్ రష్యా దెబ్బ తింది· చైనాలో వివిధ మార్కెట్లతో సంప్రదింపులు జరుపుతున్న మాట వాస్తవమేనా? రెండింటికి సమాధానం మంత్రిగారు దయచేసి తెలియచేయవలసిందిగా కోరుతున్నాను·

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:– వర్జీనియా విషయంలో – 1989–90 సంవత్సరానికి 90 లక్షల హెక్టార్లలలో పొగాకు కల్టివేట్ అయితే ప్రొడక్షను 99 లక్షల టన్నులు ఉంది· 1990–91 సంవత్సరానికి. 90 లక్షల హెక్టార్లలలో పొగాకు కల్టివేట్ అయితే ప్రొడక్షను 102 లక్షల టన్నులు అయింది· 1991–92 సంవత్సరానికి 1·23 లక్షల హెక్టార్లలలో కల్టివేట్ అయితే ప్రొడక్షను 132·70 లక్షల టన్నులు అయింది· ఏరియా ఎక్స్‌టెన్షను పెరిగింది· ప్రొడక్షను పెరిగింది; అని నేను వెలిబుచ్చినటువంటి ఫిగర్సు ద్వారా తమరికి తెలియచేస్తున్నాను· There is no decline. As far as non-virginia Tobacco is concerned the extent of land during 1988-89 is 0.60 lakh hectares and the production was only 0.90 lakh tonnes. During 1989-90 the extent was 0.73 lakh hectares and the production was 0.31 lakh tonnes. With regard to non-virginia Tobacco the extent of land as well as the production is decreased. But, with regard to Virginia Tobacco the extent of land that has been cultivated is increased. Production of Tobacco increased. నాన్ వర్జీనియా పొగాకు తగ్గిపోయింది· వర్జీనియా పొగాకు ఏరియా ఎక్స్‌టెన్షను పెరిగింది· ప్రొడక్షను పెరిగింది· ఓంకార్‌గారు చెప్పినట్లుగా రైతుల రెమ్యూనరేటివ్ ప్రయిస్ తగ్గిందని ఆందోళన చేసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికి రిక్వెస్ట్ చేస్తే – The Government of India has directed the STC of India to purchase Tobacco in auction platforms so that minimum price for FI Grade-Rs. 32.50 per Kg for FII Grade Rs. 31 Kg and for FIII Grade Rs. 27 can be obtained. ఈ రాష్ట్రంలో టొబాకో బోర్డు 23 ఆక్షను ప్లాటుఫారమ్సు ఏర్పాటు చేసి అక్కడ ఉన్నటువంటి పొగాకును కొనడం జరిగింది·

శ్రీ యం· ఓంకార్:– నాన్ వర్జీనియా ప్రత్యేకంగా కొనేందుకు ఆక్షను ప్లాటుఫారమ్సు ఏర్పాటు చేశారు· వర్జీనియా పొగాకు····

మిస్టర్ స్పీకర్:– వర్జీనియా, నాన్ వర్జీనియా కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వము ఏర్పాటు చేసింది·····

శ్రీ యం· ఓంకార్:– గత రెండు సంవత్సరాలుగా చెప్పడం జరుగుతున్నది· రెమ్యూనరేటివ్ ప్రయిస్ రావడం లేదు, ప్రయివేటు వ్యక్తుల చిత్తానికి వదలివేశారు· టొబాకో బోర్డు తన బాధ్యతను నిర్వహించడం లేదు; అని ఈ కంప్లెయింటు వచ్చిన దృష్ట్యా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది?

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:– ఏవరేజ్ ప్రైస్ ఎక్కడా తగ్గలేదు· టొబాకో బోర్డు 23 ఆక్షను ప్లాటుఫారమ్సు ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలు చేయడం జరిగింది· గత సంవత్సరము రెమ్యూనరేటివ్ ప్రైస్ గురించి ఆందోళన చేసినప్పుడు – Our STC is in no way concerned with this. Our State Government requested

the Central Government and the Central Government in turn directed the STC of India to purchase Tobacco in auction platforms. కాంపిటీషను ఉన్నప్పుడు ఏవరేజ్ ప్రైస్ ఎక్కువ వస్తుందని యస్.టి.సి. ఎంటరు కావడం జరిగింది.

అంతేకాకుండా, మినిమం యూవరేజ్ ప్రైస్ ఎఫ్+1 గ్రేడు రు. 32.50 పర్ కే.జి. 8.40 ఎఫ్. 2 గ్రేడు రు. 31, ఎఫ్-3 గ్రేడు రు. 27 లు ప్రకారం యావరేజ్ ప్రయిస్ ఉ. తగ్గకుండా, టొబాకోను కొనుమని ఎస్.టి.సి.కి సెంట్రల్ గవర్నమెంటు ఆదేశాలివ్వడం జరిగింది. ఆ ప్రకారం కొనుగోలు చేయడం జరిగింది. ఎంటర్ కావడం కూడా జరిగింది. రైతుకు రెమ్యూనరేటివ్ ప్రయిస్ ఈ విధంగా ఏర్పాటు చేయడం ద్వారా లభించిందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– క్వశ్చన్ చాలా క్లియర్‌గా వుంది. మినిమం సపోర్ట్ ప్రయిస్ 1991-92లో వచ్చిందని పాస్ట్ ఇయర్స్‌తో కంపేర్ చేస్తే. రైతులు డిస్ట్రెస్ సేల్స్‌తో అమ్ముకొన్నారనే అభిప్రాయంతో క్వశ్చన్ వేయడం జరిగింది. నా ఆందోళన ఏమిటంటే, ప్రొడక్షన్ ఎక్కువ అవుతూ వుంది. శంకర్‌గారు కూడా అడిగారు. యూరోపియన్ కంట్రీస్‌కు ఎక్స్‌పోర్ట్ తగ్గిపోతున్నది. రైతులకు భవిష్యత్తులో పంట ఎగుమతి ఆగిపోతే వ్యాపారస్థుల దగ్గర టొబాకో నిల్వలున్నాయని అన్నారు. అది ఎక్స్‌పోర్ట్ కాకపోతే, వచ్చే సంవత్సరం కూడా దీని ప్రభావం వుంటుంది అంటున్నారు. ఈ నిల్వలు విడుదలయ్యే అవకాశం వుంటేనే టొబాకో రైతులకు వచ్చే సంవత్సరంలోనైనా మార్గం వుంటుంది. లేకపోతే వచ్చే సంవత్సరంలో మినిమం సపోర్ట్ ప్రయిస్ కూడా రాదు. బిఫోర్ లాస్ట్ ఇయర్‌తో కంపేర్ చేస్తే, డిస్ట్రెస్ సేల్స్ అవుతున్న రైతులు. ఐ అగ్రీ. మినిమం సపోర్ట్ ప్రయిస్ కంటే ఎక్కువ వుంది; పాస్ట్ ఇయర్ కంటే. ప్రశ్న చాల క్లియర్‌గా వుంది. ఈ 2 సంవత్సరాలలో ఉత్పత్తితోపాటు, ప్రొడక్షన్ మరియు ఎక్స్‌పోర్ట్ ఆఫ్ వర్జీనియా టుబాకో గురించి అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

వర్జీనియా పొగాకు ఎక్స్‌పోర్ట్ గత రెండు సంవత్సరాల నుండి కంపారిటివ్‌లీ తగ్గుతూ వుందా లేదా? ఇప్పుడు కూడా నిల్వలు వున్నాయా లేవా? ఈ నిల్వలను విడుదల చేస్తే తప్ప, మరల ఈ సంవత్సరం వర్జీనియాను కంట్రోల్ చేయడం సాధ్యము కాదు. విడుదల చేసే అవకాశం వుందా లేదా?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– వర్జీనియా టొబాకో 1987-88లో 31.03 లక్ష టన్నులను ఎక్స్‌పోర్ట్ చేస్తే, దాని విలువ 78.56 కోట్లు. 88-89లో 29.45 లక్షలు టన్నులను ఎక్స్‌పోర్ట్ చేస్తే, దాని విలువ రు. 82.74 కోట్లు. 89-90లో 35-37 లక్షల టన్నులను ఎక్స్‌పోర్ట్ చేస్తే, దాని విలువ 111.42 కోట్లు రూపాయలు. 90-91 లో 47.02 లక్షల టన్నులు ఎక్స్‌పోర్ట్ చేస్తే, దాని విలువ రు. 165.66 కోట్లు. 91-92లో 49.62 లక్షల టన్నులు ఎక్స్‌పోర్ట్ చేస్తే, దాని విలువ 268.36 కోట్లు వుంది. మరి ఇక్కడ ఎక్స్‌పోర్ట్ ప్రతి సంవత్సరం పెరిగింది. 78.56 కోట్ల నుండి 268.36 కోట్ల

వ్యాల్యూగల టొబాకోను ఎక్స్‌పోర్ట్ చేశాము. ప్రతి సంవత్సరం ఎక్స్‌పోర్ట్ గ్రోత్ వుంది. కాబట్టి, ఎంకరేజి చేస్తున్నాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- 1991-92లో ఇప్పుడు క్రాప్ ఏమీ లేదు. రైతుల దగ్గర ఏమీ లేదు. మేము ఎంత ఆందోళన చేసినా రైతుకు వచ్చేది ఏమీ లేదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- 1991-92 లో 24.09 లక్షల టన్నులు పొగాకు ఎక్స్‌పోర్ట్ చేశాము. దాని విలువ రు. 164.76 కోట్లు.

మిస్టర్ స్పీకర్:- లెటర్ ఆఫ్ క్రెడిట్ ఏదయితే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇస్తుందో, అది లేట్ అవుతుందో రైతు దెబ్బతింటాడు. సప్లయి ఆఫ్ ఫర్టిలయిజర్స్‌తో సహా దెబ్బతింటుంది కనుక, లెటర్ ఆఫ్ క్రెడిట్ తొందరగా వచ్చేట్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో ప్రయత్నం చేయాలి. ఇందులో మీరు చేసేది ఏమీ లేదు.

Sri V. Rambhupal Chowdary:- We request the Government of India, Sir.....

శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు (నందిగామ):- వర్జీనియా టొబాకో విషయం తమరికి తెలియనిది కాదు. విదేశీమారక ద్రవ్యం బాగుందని టొబాకో బోర్డు వారు చెప్పడంతో రైతులు బాగా పండించారు. 1991-92 లో టొబాకో స్టాకు ఎంత? ఎప్పుడు దీన్ని విడుదల చేస్తారు? ఇప్పుడు టొబాకో బోర్డు నిర్వీర్యమైంది. కొన్ని కోట్లయినా ఇచ్చి, 1993 లో టొబాకోను కొనడానికి ప్రభుత్వము సిద్ధంగా వుందా? రైతులను నిర్వీర్యం చేశారు. ఇప్పటికె వున్న స్టాకును కొంటే తప్ప, రైతులు మరల టొబాకో వేయడానికి ముందుకు రారు. కొన్ని ప్రాంతాలలో రైతులు 50-60 వేలు పెట్టి టొబాకో బారన్స్ పెట్టుకొన్నారు ప్రభుత్వము మీద నమ్మకంతో, ఆ బారన్స్ ఏమి కావాలి?

మిస్టర్ స్పీకర్:- టొబాకో బోర్డు ముందుకు వస్తుందా అని అడుగుతున్నారు?

శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు:- రాష్ట్ర ప్రభుత్వము స్టాకును లిఫ్ట్ చేయుటకు టొబాకో బోర్డును డిమాండు చేస్తుందా?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- రైతులకు రెమ్యునరేటివ్ ప్రయిస్ రావడానికి టొబాకో బోర్డు ఎంత ల్యాండు ఎక్స్‌టెంట్‌లో టొబాకో గ్రో చేయడానికి కొన్ని గైడు లైన్సు అనుగుణంగా టొబాకో బోర్డు పని చేస్తుంది. ముఖ్యంగా ప్రతి సంవత్సరం వర్జీనియా టొబాకో పండించడం ఎక్కువవుతున్నది. కాబట్టి అదేవిధంగా రైతులు...

శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు:- మంత్రిగారు చెప్పేదానిలో కొంచెము పొరపాటుందని నేను అభిప్రాయపడుతున్నాను. నేను రైతును కాబట్టి, టొబాకో బోర్డు అంక్షల ప్రకారం వారిచ్చిన రిజిష్ట్రేషన్ ప్రకారం రైతు టొబాకో వేస్తున్నాడు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– ఫర్ ది సేమ్ రీజన్, టొబాకో బోర్డు 1991–92లో 1.23 లక్షల హెక్టార్లలో వ్యవసాయం చేయాలని చెబితే, దాన్ని తగ్గించాలని టొబాకో బోర్డు నిర్ణయించింది. ఈ సంవత్సరం 1.03 లక్షల హెక్టారులలో పండించాలని బోర్డు డిసైడ్ చేసింది.

మిష్టర్ స్పీకర్:– టొబాకో పర్చేజర్ దగ్గరున్నా, రైతు దగ్గరున్నా గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు రెకమెండ్ చేయండి కొనడానికి.

శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు:– ఇంత ల్యాండులో ఇప్పుడు టొబాకో వేయండి, విదేశాలలో ఎక్కువ మార్కెట్ వుంది. మంచి రేటు ఇస్తాము అని వైడ్ పబ్లిసిటీ ఇచ్చారు. ప్రచారం చేసి, తరువాత నిర్వీర్యం అయింది. లోగడ చెన్నారెడ్డిగారి హయాంలో ఇదే పరిస్థితి సంభవిస్తే, కోపరేటివ్ సొసైటీస్‌ద్వారా అమ్మిన విషయం తమకు తెలియనిది కాదు.

మిష్టర్ స్పీకర్:– గవర్నమెంటు ఆఫ్ ఇండియాతప్ప, ఎవరేమీ చేయలేరు. ఎన్.ఓ.సి. కావలెను. అది వచ్చిన తరువాత వారు రికమెండ్ చేస్తారు.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):– 1992లో ఎక్స్‌పోర్ట్స్ చేసిన విషయం గురించి చెప్పారు. ప్రయివేటు వ్యాపారస్తుల దగ్గర ఎంత నిలువ వుంది? దాన్ని విడుదల చేయడానికి ఏమి ప్రయత్నాలు చేస్తున్నారు? ఎప్పుడూ, నెత్తిమీదకు వచ్చిన తరువాత, రైతులు వీదుల్లోకి వచ్చి, రాస్తారోకో చేసి, పోలీసులు కాల్పులు జరిపి, ప్రాపర్ అయిపోయిన తరువాత, దెబ్బలు తిన్నతరువాత, అప్పుడు రంగములోకి వచ్చి సపోర్టు ప్రయిస్ అని, ఇన్ని ప్లాట్‌పారమ్స్ తెరచామని అప్పుడు చెబుతారు. ముందుగా చెప్పరు. ఈ బోర్డువల్ల జరిగే పని ఏమీ లేదు. ఎన్.టి.సి. ద్వారా ముందుగానే ప్లాన్ చేసి, దాని ధర నిర్ణయించి, రిలీజ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వముతో ప్రయత్నాలు జరుపుతారా?

మిస్టర్ స్పీకర్:– మిగిలిన టొబాకోను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వము గవర్నమెంటుకు చెప్పవలసిన ధర్మం వుంది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– టొబాకో రైతుల దగ్గర లేదు. ఇప్పుడు ఏదయినా వుంటే వ్యాపారస్తుల దగ్గర మాత్రమే వుంది.

శ్రీ పి. రామయ్య:– అది ఎక్స్‌పోర్ట్స్ ఎట్లా అవుతుంది? వాళ్ళు అమ్మితే కదా రైతులకు డబ్బులు వచ్చేది.

మిష్టర్ స్పీకర్:– రైతుల దగ్గర లేనప్పుడు, వాళ్లకు ఎంత ఆర్డరుందో అంతకన్నా ఎక్కువ తీసుకుంటే స్టేట్‌కు ఏమీ రాదు.

శ్రీ ఏ. మాధవరెడ్డి (భోన్గిర్):– తెలంగాణాలో నాటు పొగాకు వేస్తారు. ఎక్స్‌పోర్ట్స్ అంటే నాటు పొగాకు కూడా వుంది కదా? కొందరు బొమ్మిడాలా బ్రదర్స్ కాని,

వి.ఎస్.టి. కానీ మిగతా కంపెనీలు వున్నారు. వీరు బాండ్స్ రైతులకు ఇస్తున్నారు. ఈ కంపెనీల మీద ఆశలు పెట్టుకొని, రైతులు పొగాకు వేస్తున్నారు. పంటలు పండిన తరువాత బాండ్స్ ఇచ్చిన వాళ్ల దగ్గర ఈ కంపెనీలు పొగాకు కొనడం లేదు. ఈ సంవత్సరం 300–400 క్వింటాల పొగాకు అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఎవరయితే నాటు పొగాకు పండించారో ఎవరి దగ్గరయితే ఆ పొగాకును కొనలేదో, ప్రభుత్వపరంగా ఏమి చర్యలు తీసుకుంటారు? ఎస్.టి.సి. ద్వారా కొనేట్లు చేస్తే బాగుంటుంది కదా? తెలంగాణా ప్రాంతములో ముఖ్యంగా నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం పొగాకు బాగా వేశారు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– నాటు పొగాకు టొబాకో పెర్మ్స్ క్రిందకు రాదు. అయినప్పటికి వి.ఎస్.టి., ఐ.ఎల్.టి.డి. బొమిడాలా బ్రదర్స్ ఈ నాటు పొగాకు గురించి– ముఖ్యంగా 40 శాతం నాటు పొగాకు వైట్ బర్లీ టొబాకో ఆదర్దాన్ టొబాకో వుంది. నాటు పొగాకు కల్టివేషన్ తగ్గుతూ వుంది. నాన్ వర్జీనియా ద్విప్ అఫ్ టొబాకోలో కూడా ఏ.క్యూ. టొబాకోకు ఎక్స్‌పోర్ట్ అవకాశాలున్నాయి. ఎక్స్‌పోర్టు వేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:– ఎస్.టి.సి. వారికి మరెవరికయినా అవసరం వుంటే తీసుకోమని చెప్పండి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– తప్పకుండా చూస్తాము.

డా. పి. శంకరరావు (షాద్‌నగర్):– వర్జీనియా టొబాకో స్టేట్‌లో ఏ ఏ ప్రాంతాలలో పండిస్తున్నారు? వర్జీనియా టొబాకో ఎక్స్‌పోర్ట్ తగ్గిపోతున్నదనే విషయం చాలా మంది సభ్యులు చెప్పారు. తరువాత కొత్త ప్రాంతాలలో ఈ పొగాకును పండించడానికి ఎంకరేజ్ చేస్తారా? మహబూబ్‌నగర్ డ్రై లాండు ఏరియా అధ్యక్షా, అక్కడ కూడ ఎన్‌కరేజ్ చేయాలి. తరువాత గంజాయికి ఎక్స్‌పోర్టు డిమాండు ఉన్నదా? అయితే దానిని పండించడానికి ఎన్‌కరేజిమెంటు రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందా?

మిస్టర్ స్పీకర్:– గంజాయికి క్వశ్చన్ వేయండి, ఎడ్మిట్ అయితే చూద్దాము.

## ఆర్.టి.సి. బస్సులలో ఛార్జీల పెంపు

182–

*7206– సర్వశ్రీ టి. పురుషోత్తమరావు (వరంగల్లు), పి. శంకరరావు, సి నర్సిరెడ్డి (ఖిల్లాల్), జి. నాగిరెడ్డి (ధర్మవరం):– రవాణా శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) బస్సు ఛార్జీలను పెంచుటకు సమీప గతంలో ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.ని ప్రభుత్వం అనుమతించినదా; అయినచో, అనుమతించిన రేట్లు ఏవి; రేట్లను సంస్థ ఎంతవరకు పెంచింది;

(ఆ) ఇంకనూ బస్సురేట్లను పెంచుటకు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.ని అనుమతించాలని ప్రభుత్వం యోచిస్తున్నదా; అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవి; ఎంత అదనపు ఆదాయం వచ్చునని ఆశించుచున్నారు?

రవాణా శాఖామంత్రి (శ్రీ పి. సాంబశివరాజు):– (అ) లేదండీ.

(ఆ) ప్రస్తుతానికి అట్టి ప్రతిపాదనలేవి లేవు. అయితే 16–9–1992 నుంచి కేంద్ర ప్రభుత్వం డీసెల్ ఆయిల్ రేటు పెంచిన కారణంగా బస్సు చార్జీలు పెంచడం తప్పనిసరి కావచ్చు. డీసెల్ ఆయిల్ ధర పెంపు వల్ల ఏ.పి.ఎస్.ఆర్.టి.సి.కి దాదాపు 53 కోట్ల రూపాయలు అదనపు భారము పడుతుంది.

శ్రీ టి. పురుషోత్తమరావు:– అధ్యక్షా, బస్సు రేట్లు ఈ మధ్య పెంచాలని ప్రభుత్వము ఏమీ చెప్పలేదని అన్నారు. ఇంతకు పూర్వం బస్సు రేట్లు పెంచడానికి ఆర్.టి.సి.ని ఎప్పుడు అనుమతించారు? ఆ తేదీ ఏమిటి? ఆ అనుమతించినప్పుడు మీరు ఏ రేట్లు ఇచ్చినారు? ఆర్.టి.సి. ఎంత రేట్లు పెంచినది? రెండవది, తక్షణం పెంచే ఆలోచన లేదు అన్నారు. మళ్లీ మీరు సమాధానంలో చెప్పినారు. పెంచితే ఎంత పెంచాలి అనుకుంటున్నారు? ఎప్పటికి పెంచాలి అనుకుంటున్నారు?

శ్రీ పి. సాంబశివరాజు:– అధ్యక్షా, క్రితముసారి 25–5–1990న పెంచడం జరిగింది. తరువాత గల్ఫ్ చార్జీ వచ్చిన తరువాత 31–10–90ని పెంచడం జరిగింది. ఎంత పెంచారు అనేది వారు అడిగారు. ఆర్డినరీకి 12.5 పైసలు, ఎక్స్‌ప్రెస్‌కి 15 పైసలు, సెమి లగ్జరీకి 16.5 పైసలు, సూపర్ డీలక్సుకి 20 పైసలు చొప్పున విధించడం జరిగిందని మాత్రం నేను మనవిచేస్తున్నాను.

Sri P. Sankar Rao:- What are the rates prevailing in the neighbouring States like Maharashtra, Karnataka and Tamilnadu? Were they ordinary buses, express buses, semi-luxury or delux buses? Whether the R.T.C. is incurring losses or running in profit? Whether the Government is aware that old buses are running in the city? పాత బస్సులు నడుస్తూ ఉన్నాయి అధ్యక్షా, వాటి వల్ల ప్రయాణీకులకు కూడ ఇబ్బంది అవుతూ వున్నది, ఆర్.టి.సి.కి నష్టము వస్తూ ఉన్నది. దీనిని తక్షణం రీప్లేసుమెంటు చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది ఈమధ్య లాస్టు వీక్ పెట్రోలు మరియు డీసెల్ ధరలు పెరిగినవి కదా, దానిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రేట్లు పెంచడానికి ఏమైనా ఆలోచిస్తున్నదా, ఆలోచించకుంటే ఎప్పటివరకు ఇది చేస్తారు అనే విషయం మంత్రిగారు ఈ హౌస్‌కి ఏమైనా ఎస్యూరెన్స్ ఇస్తారా?

శ్రీ పి. సాంబశివరాజు:– వారు చాల ప్రశ్నలు వేశారండి. మొదటి ప్రశ్నకి మిగతా రాష్ట్రాలతో సరిపోలిస్తే ఎలా ఉన్నాయి అని అడిగినప్పుడు ఆర్డినరీ బస్సుకి.మన ఆంధ్ర ప్రదేశ్‌లో 12.5 పైసలు, కేరళలో 13 పైసలు, తమిళనాడు 12.5 పైసలు, మళ్ళీ

కె.ఎస్.ఆర్.టి.సి.లో 14.22 పైసలు, ఎం.ఎస్.ఆర్.టి.సి.లో 16.66 పైసలు, ఓ.ఎస్.ఆర్.టి.సి.లో 13 పైసలు మాత్రమున్నది. ఇలాగే ఈ స్టేట్సు అన్ని కూడ చూస్తే అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే తక్కువ ఉన్నాయని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, ఆర్.టి.సి. సంస్థ అంటే ప్రజానీకానికి సేవలు అందించేటటువంటి సంస్థే అధ్యక్షా. సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షా. ఇది లాభ నష్టాలపైన ఆధారపడి నడిపించేటటువంటి సంస్థ కాదు. ప్రజానీకానికి సౌకర్యం సమకూర్చడమే దీని యొక్క ఉద్దేశం. పోతే లాభ నష్టాలు లేకుండా నడిపితే చాల బాగుంటుందనుకోండి. అయితే ఈ సంస్థలో బస్సు అండ్ మెన్ రేషియా చూసినట్లయితే అన్ని రాష్ట్రాలలో ఉండే దానికంటే మన దగ్గర సిబ్బంది ఎక్కువ ఉంది. అందువల్ల దీనికి నష్టము వస్తూ ఉంది ఒకటి, అది నిజమా కాదా, దానిని ఏమైనా సరిదిద్దే ఆలోచన చేస్తారా? రెండవది తమరు ఏమి చెబుతున్నారంటే there is no such proposal for the time being అన్నారు, అంటే ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు అన్నారు. ఈ ప్రస్తుతం ఎంత కాలం ఉంటుంది? ఈ ప్రస్తుతం అనేది ఎప్పుడు ముగుస్తుంది? మళ్లీ మీరు ఏ తారీఖు నుంచి పెంచబోతున్నారు, అది ఏమైనా చెబుతారా?

శ్రీ పి. సాంబశివరాజు:– మొట్టమొదట ఆర్.టి.సి. వారు బస్సులు నేషనలైజు చేసినప్పుడు బస్సుకి పది మంది కార్మికులను మొట్టమొదటలో తీసుకోవడం జరిగింది 74లో. రాను రాను గత మూడు సంవత్సరాల క్రితము తీసుకున్నప్పుడు బస్సుకి 8 మందిని తీసుకోవడం జరిగింది. మరి ఇప్పుడు కూడ రాను రాను తగ్గించి దాన్ని బహుశ: 6వరకు తగ్గించడం కూడ జరిగింది. వీలైనంతవరకు తగ్గించి సామర్థ్యాన్ని పెంచడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. రెండవది నేను జవాబు ఇచ్చేప్పుడే చెప్పాను. నిన్నటి వరకు మాకు పెంచే ప్రతిపాదన ఏమీ లేదని అయితే మొన్నటి రోజున అకస్మాత్తుగా కేంద్ర ప్రభుత్వం ఈ ఆయిల్ ధరని పెంచడంవల్ల పెంచే పరిస్థితి రావచ్చు అని నేను సమాధానం చెప్పడం జరిగింది. కాని ఎప్పుడు పెంచుతారు, ఎట్లా పెంచుతారు, ఎంత పెంచుతారు అనే దానికి డిటేల్సుని ఇంకా వర్కవుట్ చేయలేదు.

శ్రీ జి. నాగిరెడ్డి:– దేశములో అన్ని ధరలు ఎరువుల ధరలు, విద్యుత్ ధరలు, ఇంకా ఇంకా అనేక వస్తువుల ధరలు పూర్తిగా పెరిగిపోయాయి అధ్యక్షా. ప్రభుత్వ కార్యాలయాలలో ఫైలు కదలాలి అన్న ప్రభుత్వ ఉత్తరువుల కావాలి. అన్ని ధరలు పెరిగిపోయాయి. మరి అన్ని ధరలూ పెరిగిన ఈ నేపథ్యంలో, పెట్రోలియమ్ ప్రోడక్ట్సు పెరిగినాయి అనే ఉద్దేశంతో ధరలు పెంచకుండా ఈ ఆర్థిక సంవత్సరం అంతం వరకు ధరలు పెంచము అని కనీసం రవాణా శాఖామాత్యులు అయినా హామీ ఇచ్చి తమ స్వంత బాణీతో ప్రజలకు మేలు చేయాలని నేను కోరుతున్నాను. ఆర్.టి.సి. ప్రజాసేవే తమ కర్తవ్యం అని ఇంతకుముందు బోర్డులు వ్రాసుకునేది. ఇప్పుడు అవి చెరిపివేసినారు. చెరిపి వేసినా కూడ రాష్ట్రం రోడ్డు రవాణా సంస్థ ప్రజల కోసమే ఉంది కాబట్టి ఏ పరిస్థితి లోను ఈ ఆర్థిక సంవత్సరంలో మేము చార్జీలు పెంచము అని చెప్పి హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. సాంబశివరాజు:– అధ్యక్షా, 1991–92 సంవత్సరంలో 31 కోట్ల 51 లక్షల రూపాయలు నష్టము వచ్చినా కూడ మేము చార్జీలు పెంచలేదు. ఎఫిషియన్సీ చూపించి

దానిని ఎలాగో సర్దుబాటు చేద్దాము అని పెంచలేదు. అయితే రాను రాను తరచు ఆయిలు ధరలు పెరగడం వల్ల చాల ఇబ్బంది పడవలసిన పరిస్థితులు వస్తున్నాయి. మొన్నటి రోజు చాల విపరీతంగా 20, 21 పర్సంటు వరకు ఆయిలు ధరలు పెంచడం జరిగింది. మరి పెంచే పరిస్థితి వస్తుందేమో అని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి):– అధ్యక్షా, నర్సిరెడ్డిగారు చెప్పారు. ఆర్.టి.సి. నడపడం అంటే లాభ నష్టాలకు కాదు. అసలు ప్రభుత్వం అనేక పాసులు ఇచ్చి రవాణా సౌకర్యాలు సులభతరం చేసిన పద్ధతిలో ప్రభుత్వం ఆర్.టి.సి. సంస్థలకు చెల్లించవలసిననది చెల్లించడం లేదు. అందువల్ల కూడ నష్టాలు వస్తున్నాయి. నష్టాలు ఏ విధంగా వస్తున్నాయో వాటిని పూడ్చుకోవడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. పన్నులు వేయకుండా ప్రభుత్వం రవాణా సులభతరంగా రవాణా సౌకర్యం కలిగించేదానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీ పి. సాంబశివరాజు:– వారు చెప్పింది వాస్తవం. మరి పాసులు ఇవ్వడం 9.00
వాటివల్ల సుమారు రు. 40 కోట్లు ఆర్.టి.సి. భరిస్తోంది. అయినప్పటికి ప్రభుత్వం ఉ.
ఆదేశాల ఫలితముగా ఏ వర్గాలకు రాయితీలు ఇవ్వాలో ఆ రాయితీలు ఇవ్వడం కూడా జరిగింది. మరి అది మేము నష్టముగా తీసుకోవడం లేదు. అది ఒక బాధ్యతగా చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:– అది ప్రభుత్వము భరించాలి కదా!

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– వారు అన్నది – ఇల్లుకి క్రింద పునాది అయినా మీరు పెట్టుకోండి ఖర్చు కాకుండా, ఇల్లు కూలే ప్రయత్నం చేస్తారా అని.

శ్రీ పి. సాంబశివరాజు:– సాధ్యం కాదు.

మిస్టర్ స్పీకర్:– అన్నీ స్టేట్ భరించాలి అంటున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):– మంత్రిగారు స్పష్టముగా చెప్పారు. 89 కంటే మేము సామర్థ్యం పెంచాము, అప్పుడు ఏడు మంది, ఇప్పుడు ఆరు మందికి తగ్గించేస్తి ఆర్.టి.సి. సామర్థ్యం పెంచి నష్టాలు కూడా తగ్గించామని వారు చెప్పుకున్నారు. నేను మీ ద్వారా వారిని అడుగుతున్నాను. 1988–89లో ఆర్.టి.సి.లో ఎంత నష్టం, ఈ రోజు ఎంత నష్టములు వస్తున్నాయో చెప్పాలి. దీనికి కారణం ఏమిటి? ఇందులో వాస్తవముగా మీరు ఆలోచిస్తే ఈ రోజు ప్రైవేటు బస్సులన్నీ మీరు ఆపరేట్ చేస్తున్నారు. దాని వల్ల ఇల్లీగల్‌గా ఆపరేట్ చేస్తున్నారు. ఎన్నో సార్లు ఆర్.టి.సి. మేనేజ్‌మెంటు మీకు చెప్పినా, ఆదే విధంగా ఆర్.టి.సి. యూనియన్స్ కూడా మీ పైన ధ్వజం యెత్తినా, పేపర్స్‌లో క్రిటిస్మైజ్ చేసినా ప్రభుత్వం ఏమీ పట్టించుకోలేదు. దాని వల్ల భారీ యెత్తున నష్టాలు వస్తున్నాయి. ఇది వాస్తవం అవునా, కాదా? మంత్రిగారు ఈ రోజు రేట్లు పెంచుతాము, ఆలోచిస్తాము అంటున్నారు. రెండు మూడు రోజుల నుంచి

మీరు ఆలోచిస్తున్నారు. ఎప్పుడు పెంచుతున్నారు, ఎంత పెంచుతున్నారు, అది నిర్దుష్టముగా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. సాంబశివరాజు:- పెద్దలు చంద్రబాబునాయుడుగారు చెప్పినట్లు కొన్ని చోట్ల ప్రైవేటు బస్సులు తిరగడం మాత్రం వాస్తవం. దానికి క్రిందటిసారి సమావేశములో కూడా నేను చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం 1989లో పెట్టిన మోటార్ వెహికిల్స్ అక్టులో ఉన్న చిన్న దానిని అదనుగా తీసుకొని ప్రైవేటు ఆపరేటర్స్ వారు ఎక్కడికి కావలసి వస్తే అక్కడికి లైసెన్స్ ఇవ్వడానికి, పర్మిట్ ఇవ్వడానికి అందులో నిబంధనలు ఉండడం వల్ల కొన్ని ఇబ్బందులు రావడం వాస్తవమని మనవిచేస్తున్నాను. దానిని మేము కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది. ఉదాహరణకు చెపుతాను. ఇంతకు ముందు పాత అక్టు ఉన్నప్పుడు ఏదైనా రూట్‌లో బస్సు కావాలంటే ప్రైవేటు వారు, ఆర్ టి.సి. వారు సర్వే చేసి ప్రజలకు అవసరం అయితే ప్రపోజల్ పెట్టి ఆర్.టి.ఏ వారు అప్రూవ్ చేసే వారు, ఇప్పుడు అలా కాకుండా కేవలం ప్రైవేటు ఆపరేటర్ ఫలానా దగ్గర నుంచి ఫలానా దగ్గరకు బస్ కావాలంటే దానిని కన్సిడర్ చేయవలసిన బాధ్యత ఆర్.టి.ఏ.కి ఉంది కనుక కొన్ని ఇబ్బందులకు గురి అవడం జరుగుతోంది. అయినప్పటికి ఎప్పటికప్పుడు మా దృష్టికి వచ్చినప్పుడు కలక్టర్స్‌తో, సిబ్బందితో మాట్లాడి వీలైనంతవరకు అటువంటివి వాయిదా వేయడం కూడా జరుగుతోంది. వాయిదా వేయకుండా రెఫ్యూజ్ చేసినట్లయితే ఇక్కడ కోర్టుకి వచ్చి పర్మిట్ తీసుకుంటున్నారు. అందుకని ఆ విధంగా వాయిదాలు వేయించడం కూడా జరుగుతోందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 1989లో నష్టం ఎంత?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- అప్పుడు మీరు ఉండగా తక్కువ కావచ్చు, ఇప్పుడు ఎక్కువ కావచ్చు.

శ్రీ పి. సాంబశివరాజు:- 1988-89లో ప్లస్ వచ్చింది, రు. 2.15 కోట్లు లాభం వచ్చింది. 1989-90లో రు. 20 కోట్లు నష్టం వచ్చింది ఇప్పుడు రు. 31.5 కోట్లు నష్టం వచ్చింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నష్టాలలో సామర్థ్యం పెంచారు.

శ్రీ ఎమ్. రత్నబోస్ (గన్నవరం):- రాష్ట్రములో ఆర్.టి.సి.కి నష్టం రావడానికి ప్రధాన కారణం ఏమటంటే మాకు తెలిసినంతమటుకు ఆర్.టి.సి. సంబంధం లేకుండా ప్రైవేటు బస్సులు హైర్ విత్ ఆర్.టి.సి అని వ్రాసుకొని పర్మిట్స్ లేకుండా నడుస్తున్నాయి. దాని వల్ల ఆర్.టి.సి.కి నష్టం వస్తోందని భావిస్తున్నాను. అటువంటి బస్సులను మీరు ఏమైనా పట్టుకున్నారా? ఆర్.టి.సి. ప్రైవేటీకరణ చేయడానికి జిల్లాలవారీగా ఏమైనా ఆలోచన ఉందా?

శ్రీ పి. సాంబశివరాజు:- ఒక ప్రక్క ప్రైవేటు బస్సులు తిప్పుతున్నారని వారు మనవిచేస్తున్నారు. చెక్ చేయడం జరుగుతోంది. ఎప్పటికప్పుడు, సుమారు రు. 11 కోట్లు

సంవత్సరానికి ఇల్లీసిట్ ఆపరేషన్స్ వల్ల మేము ఫైన్స్ వసూలు చేయడం జరుగుతోంది. రెండవది, ప్రైవేటీకరణ చేస్తున్నారా అన్నారు. అటువంటి ఆలోచన ఏమీ లేదని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరు బి.ఎ.సి.కి దీనికి తేడా తేకండి.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- బహుశా కార్పోరేషన్‌కి మంత్రిగారికి సమన్వయం ఉన్నట్లు నాకు కనపడడం లేదు. మంత్రిగారు కారణం ఏమిటంటే రేట్లు పెంచాలనే, టారిఫ్ పెంచాలనే ఆలోచనతో మా అపోజిషన్ ఫ్లోర్ లీడర్స్‌ని అందరిని వారి కార్పొరేషన్ ఛైర్మన్‌గారు పిలిచి చక్కటి అతిథ్యం ఇచ్చి, ఫలహారాలు ఇచ్చి మీటింగు **పెట్టారు.** పెట్టి ఒక బేగ్ కూడా ఇచ్చారు. ఆ బేగ్‌లో ఆర్.టి.సి. యొక్క డిటెయిల్స్ కూడా మాకు సమర్పించారు. అందులో స్పష్టముగా చెప్పారు. 1990లో మేము పెంచిన టారిఫ్ కంటె ఆ రేట్లు ఏవయితే పెంచామో దటీజ్ 2.88 పెరసెంట్ అని చెప్పి వారు ఇచ్చారు అది 1991-92 వచ్చేటప్పటికి కాస్ట్ పర్ కిలోమీటర్ అంటే మీరు చెపుతున్నారు డీసిల్, డి ఎ., అనుబంధమైనటువంటి ఆపరేషనల్ కాస్ట్స్ వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకొని మీ మోటార్ వెహికిల్స్ పార్ట్సును దృష్టిలో పెట్టుకొని The cost per K.M. is Rs. 2.39 అని చెప్పి కూడా చెప్పారు. 2.88 టారిఫ్ ప్యాక్ 90-91ది 91-92 వచ్చేటప్పటికి 89 నుంచి 92కి 2.39 అంటే మీరు లాభాలలో ఉండాలి. ఎందుకంటే రేటు ఎక్కువ పెంచారు మీరు ప్రపోర్షన్ దాని కంటె. కాని ఇదెక్కడి గోల. రు. 51 కోట్లు నష్టం అని చెపుతున్నారు. కారణం నా బడ్జెట్ స్పీచ్‌లో చెప్పడం జరిగింది. మీ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రభుత్వం మీద స్టేట్‌మెంట్స్ ఇవ్వడం జరగుతున్నది. మీరు ప్రైవేటు బస్సులకు అవకాశం ఇవ్వడం మూలాన తెలంగాణా, కోస్టల్ ఆంధ్రాలో కొన్ని ప్రాంతాలలో ఇవ్వడం మూలాన నష్టం వస్తోంది. ఆర్.టి.సి. ఊబిలో చిక్కుకుపోతూ ఉంది అని చెప్పి చెప్పడం జరిగింది. ఇప్పుడు వారు చెప్పారు 88-89లో ప్రాఫిట్ వచ్చిందని. ఇదే మేనేజ్‌మెంటు ఉన్నప్పుడు, ఆ నలుగురు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్స్ ఆనాడు ఉన్నారు. ఈ మేనేజింగ్ డైరక్టర్ ఆనాడు ఉన్నారు. అటువంటి పరిస్థితులలో అప్పుడు ప్రాఫిట్స్ వచ్చి మరి ఈనాడు ఇంత నష్టాల ఊబిలోకి కూరుకుపోవడానికి కారకులు మీరు కారా అని అడుగుతున్నాను. కేవలం ప్రైవేటు బస్సులు, మిస్‌మేనేజ్‌మెంటు, పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్స్. ఈనాడు ప్రైవేటు బస్సులు ఎక్కువగా తిరుగుతున్నాయని ఆర్.టి.సి. ఛైర్మన్‌గారు మీకు కంప్లీయింట్ పంపిన మాట వాస్తవమా, కాదా? ఆక్యుపెన్సీ రేటు అంటే ఈ బస్సులలో ప్రయాణీకులు ఎక్కే పెర్సంటేజ్ తగ్గిపోయిన మాట వాస్తవమా, కాదా? తరువాత వెహికిల్ యూటిలైజేషన్ ప్రతి బస్సు రోజుకి 20 కిలోమీటర్స్ నడవడం తగ్గించిన మాట వాస్తవం కాదా? అదీ కాకుండా ప్రైవేటు బస్సులు సంఖ్య 10 రెట్లు పెరిగిన మాట వాస్తవం కాదా? మీ రాజకీయవాదులతో ఎన్ని బస్సులు తిరుగుతున్నాయి ఈనాడు మీకు అంచనా ఉందా?

శ్రీ పి. సాంబశివరాజు:- ఆర్.టి.సి. ఛైర్మన్‌గారు బేగ్ ఇవ్వడమూ కరక్టే, బేగ్ పుచ్చుకోవడం కూడా కరక్టే. అందుచేత....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. అశోకగజపతిరాజు:- ఆ బేగ్‌లో డబ్బు ఉందా?

9.10 ఉ. శ్రీ పి. సాంబశివరాజు:- ఆరోజు ఆర్.టి.సి. వారు సంప్రదించడం జరిగింది. అయితే మేము ఏమన్నామంటే నష్టం వస్తున్నది 31 కోట్ల రూపాయలే, దీనిని సామర్థ్యం పెంచి సర్దుకోవచ్చు. ఇప్పుడు రేట్లు పెంచవలసిన అవసరం లేదని చెప్పడం జరిగింది. ఇక అప్పుడూ ఇదే ఎం.డి. గారు, ఇతర అధికారులు ఉన్నారు, అప్పుడు లేని నష్టం ఇప్పుడు ఎట్లా వచ్చిందని అడిగారు. రెండు సంవత్సరాలుగా ఎన్ని యాజిటేషన్లలో ఎన్నో బస్సులు కాల్చి వేశారు XXX ఎన్నో బస్సులను కాల్చివేశారు. XXX వార యాజిటేషన్ చేసినా, XXX వారు యాజిటేషన్ చేసినా ముందు బస్సుల మీదనే పడుతున్నారు. అందువల్ల నష్టాలు పెరుగుతున్నాయి. ఆ నష్టాలను భరించడానికి రేట్లు పెంచడం లేదు...

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- తెలుగుదేశం హయాములో కాల్చిన బస్సులు ఎన్ని? 1988-89లో కాల్చిన బస్సులు ఎన్ని? ఆ తరువాత ఇప్పటివరకూ కాల్చిన బస్సులు ఎన్ని? చెప్పమనండి. వారు ఎలిగేషన్ చేశారు. ఇక కాస్ట్ పర్ కిలోమీటర్ 1991-92లో 2.39 పైస ఇంక్రీజ్ అయిందని స్టేట్‌మెంట్ ఇచ్చారు. 1990లో టారిఫ్ ప్యాక్ 2.99 పైసలు 1990 లో 2.88 టారిఫ్ ప్యాక్ వుంటే మీకు కోట్లకొద్ది లాభం రావాలి. మీకు 30 కోట్లు నష్టం ఎట్లా వచ్చింది?

శ్రీ పి. సాంబశివరాజు:- ఏ ఏ సంవత్సరాలలో ఎన్ని బస్సులు కాల్చారని అడిగారు. 1986-90లో 74 బస్సులు....

శ్రీ కె. విద్యాధరరావు:- 1988లో అడిగాం, అది చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- అసలు ప్రశ్నకూ, దీనికి సంబంధం ఏమిటి? పేరు తీయకూడదు కాని ఆయన అన్నది ఎవరు కాల్చినా, ఏద్నైనా యాజిటేషన్ వచ్చినప్పుడు కాలుస్తున్నా రన్నారు, యాజిటేషన్ చేసేది ఎవరు అనేది వారికి సంబంధంలేదు.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్):- రికార్డ్సులోంచి పేర్లు తొలగించండి.

మిస్టర్ స్పీకర్:- తొలిగిస్తాను కూర్చోండి; అన్నీ తొలగిస్తాను, మీరు మాట్లాడిన వన్నీ.....

శ్రీ పి. సాంబశివరాజు:- నేను దురుద్దేశంతో అన్న మాట కాదు. ఏ యాజిటేషన్ వచ్చినా బస్సుల మీద పడుతున్నారని అంటున్నాను తప్పు చెడు అభిప్రాయంతో అనలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- 1200 బస్సులను తగలబెట్టారు ఒక యాజిటేషన్‌లో.....

---

XXX Expunged as ordered by the Chair.

Mr. Speaker:- I have expunged the names.యాజిటేషన్‌వస్తే బస్సులు తగలబడిపోతున్నాయి, బస్సులను కాపాడుకోవాలి.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు ఎన్ని బస్సులను తగలబెట్టారో చెపుతాను, 500 బస్సులు తగలబెట్టారు.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- బస్సుల్ని ఎవరు తగలబెట్టారనే ప్రశ్న ప్రక్కకు పెట్టి తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు ఆర్.టి.సి. ఛార్జెస్ పెంచితే మొత్తం కాంగ్రెస్ నాయకులు ధర్నాచేశారు. ఆ తరువాత మళ్లీ ఛార్జీలు పెంచుతామనే వార్త పేపర్లో వస్తే మంత్రిగారు ఖండించారు, ఆర్.టి.సి. ఛైర్మన్‌గారు ఖండించారు. అయితే ఎం.డి.గారు ఛార్జెస్ పెంచుతామని ప్రకటించారు. ఇప్పుడు మంత్రిగారే ఆర్.టి.సి. ఛార్జెస్ పెరగవు, సామాన్య జనం మీద భారం పడదని హామీ ఇస్తారు?

మిస్టర్ స్పీకర్:- చెప్పారు కదా? ఇప్పుడైతే లేదు, ఎప్పుడు పెంచుతారో తెలియదు....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు చాలా రోజులు ఉంటారనే ఆశిస్తాం కదా? వారిని చెప్పమనండి.

శ్రీ పి. సాంబశివరాజు:- ఇందాకే నేను చెప్పడం జరిగింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, ఆర్.టి.సి. వారు ఫ్లోర్ లీడర్లందరితో మీటింగ్‌పెడితే నేను కూడా వెళ్ళాను. ఒక్క సంవత్సరంలోనే రెండు సార్లు ఛార్జీలు పెంచారు, మళ్లీ పెంచుతామంటే ఇది సర్కెంది కాదని మేము గట్టిగా వ్యతిరేకించాం. ఆదాయం రావడానికి వేరే మార్గం కూడా చెప్పాం. మేము చెప్పిందేమిటంటే మారుమూల గ్రామాల సంగతి వదలి అసలు మెయిన్ రూట్స్‌లో కాంట్రాక్ట్ బస్సులు అదేపనిగా నడుస్తున్నాయి, దీనిని అరికట్టమని చెప్పాం. మెయిన్ రూట్స్‌లో కాంట్రాక్ట్ బస్సులు నడవడంవల్లే ఆర్.టి.సి. ఆదాయం తగ్గడానికి కారణం కాదా? ఇదే విధంగా మరికొన్ని సూచనలు కూడా చేశాం....

మిస్టర్ స్పీకర్:- మీరు సూచనలు వ్రాసి ఇవ్వండి, చాలాసేపు మాట్లాడడానికి ఇది డిమాండ్ కాదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- కనీసం కాంట్రాక్టు బస్సులను ఆపుచేయాలి. ఇక ఇప్పుడు రేట్లు పెంచడం జరగదని మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ పి. సాంబశివరాజు:- కాంట్రాక్టు బస్సుల గురించి అడిగారు, దీనిని నేషనలైజ్ చేయడం జరిగింది. అయితే హైకోర్టులో మొత్తం 10 రిట్ పిటీషన్లు వేయడం జరిగింది, అందులో 9 డిస్మిస్ చేశారు, ఒకటి మాత్రం పెండింగులో ఉంది. దానిని కూడా కొద్ది రోజులలో వెకేట్ చేయించే ప్రయత్నం చేస్తాం.

శ్రీ కె. బొజ్జి (భద్రాచలం):- పట్టణాలలో ఎన్ని బస్సులను కాల్చారో, మారుమూల గ్రామాలలో ఎన్ని బస్సులను కాల్చారో మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ యం. రఘుమారెడ్డి:- 1986-88లో ఎన్ని ప్రైవేట్ బస్సులు ఉన్నాయి? 1988-89లో ఎన్ని ఉన్నాయి? 1990-91లో ఎన్ని ప్రైవేట్ బస్సులను ఆపరేట్ చేయడం జరిగింది? రాష్ట్రంలోని ఎన్ని జిల్లాలలో ప్రైవేటు బస్సులను ఆపరేట చేయడం జరుగుతోంది? అన్నింటికంటే ముఖ్యంగా మీరు మంత్రి అయిన తరువాత విజయనగరం జిల్లాలో ఎక్కువ నడుస్తున్న మాట వాస్తవమేనా? ఇక ఇప్పటి లాసెస్ 31 కోట్లు, ఎక్యుములేటెడ్ లాసెస్ 100 కోట్లు ఉందని సర్‌ఛార్జీని 12 నుంచి 18 పైసలకు పెంచి పేద జనం మీద భారం మోపే పరిస్థితి ఉంది. ఇక 1987-88, 1988-89, 1990-91లో ఎన్ని ప్రైవేట్ బస్సులు ఉన్నాయి? విజయనగరం జిల్లాలో ప్రైవేట్ బస్సుల సంఖ్య పెరిగిన మాట వాస్తవమేనా?

శ్రీ పి. సాంబశివరాజు:- ఆ డిటెయిల్స్ ఇవ్వడం జరుగుతుంది. ఇక ప్రైవేట్ బస్సులు పెరగడం వాస్తవం. 1989వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం యొక్క చట్టం వల్ల ఇలా పెరగడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఇక విజయనగరం జిల్లాలో ప్రైవేటు బస్సులు లేవు మహానుభావా?

1.2
గం.

శ్రీ ఎ. నరేంద్ర:- ఆర్.టి.సి.కి నష్టాలు రావడానికి గల కారణాలు ఏమిటి, ఇది వివరంగా చెప్పవలసిన అవసరం ఉంది. సిబ్బంది సంఖ్య ఎక్కువ వుండడంవల్ల, ఓవర్ హెడ్ ఛార్జెస్ ఎక్కువగా ఉన్నందువల్ల నష్టాలు వస్తున్నాయా లేక మంత్రిగారు చెప్పినట్లు
.20 యాజిటేషన్లు వచ్చినప్పుడు బస్సులను కాల్చడం వల్ల నష్టాలు వస్తున్నాయా? ప్రైవేటు బస్సులు ఎక్కువగా నడవడం వల్ల నష్టాలు వస్తున్నాయా? ఇక కన్సెషన్ పాసులు, ఫ్రీ-పాసులు ఇస్తున్నారు. అవి రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయన్నది కూడా స్పష్టంగా చెప్పాలి.

శ్రీ పి. సాంబశివరాజు:- అధ్యక్షా, పాసుల వల్ల రు. 40 కోట్లు ఆర్‌టిసి భరిస్తున్నది. అంతేకాకుండా, 2 సంవత్సరాల నుంచి రాష్ట్రంలో కొంచెం హెచ్చుగా బస్సులను కాల్చడం జరుగుతున్నది. అందువల్ల నష్టం వస్తున్నది. డి.ఎ. ప్రతి సంవత్సరం రెండుసార్లు యిస్తున్నాము. 45 కోట్లు డి.ఎ. యివ్వడం జరిగింది. యివన్నీ ఎక్యుమ్యులేటిష్‌గా చూస్తే లాసెస్‌లో వున్నది.

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం):- అధ్యక్షా, ఆర్‌టిసికి నష్టం వచ్చే మాట వాస్తవం. అయితే ఒకటి, యిది మా మధ్య ఎక్కడ అయితే మునిసిపాలిటీస్ వున్నాయో అక్కడ నుంచి 8 కి.మీ. వరకు ప్రభుత్వం ప్రైవేటు వారికి పర్మిట్లు ఇస్తున్నది. 8 కి.మీ. పర్మిట్ తీసుకున్నావారు 20 కి.మీ. వరకు నడుపుతున్నారు. వారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్లకు మామూళ్లు యివ్వడం వల్ల ఆర్‌టిసికి ఎక్కువ నష్టం వచ్చే అవకాశం వున్నది. ప్రభుత్వం దీన్ని పరిశీలిస్తుందా?

శ్రీ పి. సాంబశివరాజు:- వారు చెప్పింది కూడా పరిశీలనలో వున్నది. 8 కి.మీ. ఓవర్‌లాపింగ్ వున్నది. రెండు కి.మీ. తగ్గించడానికి నోటిఫికేషన్ త్వరలో జారీ చేస్తాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఆర్‌టిసి ఎం.డి. ఛైర్మన్ ఏమి చెప్పుతున్నారంటె, ప్రైవేటు బస్సులు నడవడం వల్ల నష్టం వస్తుందని అంటున్నారు. ట్రాన్సుపోర్టు మినిష్టర్లు అంతా మంత్రులు కాగానే వారి బంధువులకు, పార్టీ వారికి, చాలామందికి పర్మిట్లు యిచ్చారు. రాయలసీమ ప్రాంతంలో అనంతపూర్, చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాల్లో మరియు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో ఎంతమందికి పర్మిట్స్ యిచ్చారు? ఎంతమందికి పర్మిట్లు యిచ్చారు? ఎన్ని బస్సులు నడుస్తున్నాయి? ప్రైవేటు బస్సులను నడిపించి ఆర్‌టిసికి నష్టం వస్తుంది. యీ మంత్రి స్వార్థం కోసం ఉపయోగించు కుంటె చూస్తూ ఊరుకోమంటారా? ఆర్‌టిసిని నష్టపరుస్తున్నది ఎవరు? ప్రభుత్వమే. ప్రభుత్వం పర్మిట్లు యిస్తున్నది. మూడు సంవత్సరాలలో ఏ ఏ జిల్లాలో ఎన్ని పర్మిట్లు యిచ్చారు? విజయనగరం, విశాఖపట్నంలలో ఎన్ని యిచ్చారు? బంధువులకు ఎన్ని యిచ్చారు?

శ్రీ పి. సాంబశివరాజు:– గౌరవసభ్యులు సరైన ఇన్‌ఫర్మేషన్ లేకుండా అడుగు తున్నారు. నాకు ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటులోగాని, ట్రాన్సుపోర్టు ఆపరేటర్సులలోకానీ బంధువులు ఎవరూ లేరు. కావాలంటె, ప్రూవ్ చేస్తే, రాజీనామా చేస్తాను. లేనిపోని ఎలిగేషన్స్ చేయకూడదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మూడు సంవత్సరాలలో ఏ ఏ జిల్లాలలో ఎంత మందికి యిచ్చారో వివరాలు చెప్పమనండి? మాకు సమాధానం రావాలి.

(ఇంటరప్షన్)

శ్రీ పి. సాంబశివరాజు:– మాకు పర్మిట్లు యివ్వడానికి అధికారము వుండదు. ఆర్‌టిఏకు అప్లయి చేస్తారు. పోస్టు పోన్ చేయమని చెప్పుతున్నాం. రిజెక్టుచేసిన తరువాత ఎస్‌టిఏకు, కోర్టుకు పోయి ఆర్డర్ తెచ్చుకుంటున్నారు.

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మాకు సరైన సమాధానం రావాలి. మూడు సంవత్సరాలలో ఎన్ని యిచ్చారు. ఆర్‌టిఏ గాని, ఎస్‌టిఏ గాని.....

(ఇంటరప్షన్)

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఆర్‌టిసికి నష్టం రావడానికి ప్రైవేటు బస్సులను మెయిన్ రూట్లలో నడపడం కారణం. 1988 నుంచి 1992 వరకు ఏ ఏ జిల్లాలలో ఏ ఏ రూట్లలో పర్మిట్లు యిచ్చారు. వాట్ ఎవర్ యిట్ యీజ్.. నేను స్పష్టంగా ఒకటి అడుగుతున్నాను. 1988 నుంచి 1992 వరకు ప్రైవేటు బస్సు ఆపరేటర్సుకు ఎన్ని లైసెన్సులు యిచ్చారు? ఎట్లాగు అయినాసరె, డీజిల్ రేటు పెరిగిందని, శాసనసభకు చెప్పకుండా బస్సు రేట్లను పెంచే అవకాశం వున్నది. అసెంబ్లీ అయిన తరువాత పెంచుతారనే నమ్మకం వున్నది. మీరు పైసా పెంచితే చాలా బస్‌స్టాండులలో ధర్నా చేసారు. ఒక పైసా కంటే ఎక్కువ పెంచకుండా వుంటారని హామీ యివ్వండి? ఎక్స్‌ప్రెస్‌కుగానీ, ఆర్డినరీ బస్సులకు గాని ఒక పైసాకంటె ఎక్కువ పెంచమని హామీ యివ్వండి అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పి. సాంబశివరాజు:– అధ్యక్షా, గౌరవనీయులైన నాగేశ్వరరావుగారు 1988 నుంచి ఏ ఏ జిల్లాలలో ఎన్నిపర్మిట్లు యిచ్చారని అడిగారు. సెపరేట్ క్వశ్చన్ వేస్తే సమాధానం చెప్పుతాను. లేదా ఇన్ఫర్మేషన్ తెప్పించి ఎవరి ఎవరికి యిచ్చింది, ఏ ఏ జిల్లాలో ఎంతమందికి యిచ్చింది డీటేల్స్ టేబుల్ మీద పెడతాను. రేట్సు గురించి అడుగుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయిల్ ధర పెంచింది. రైల్వేవారు మూడుసార్లు పెంచడం జరిగింది. మేము పెంచలేదు; ఎంత పెంచాలనేది.....

శ్రీ పి. నాగేశ్వరరావు:– మన శాసనసభకు చెప్పి చేయమనండి?.... మేము కూడా సలహాలు యిస్తాము – ఎస్యూరెన్సు యివ్వండి?

శ్రీ పి. సాంబశివరాజు:– అది ఆలోచిస్తామండి.... ప్రొసీజర్ ఏమిటంటే, ఆర్టీసి వారు ఉత్తరం వ్రాయాలి. ఇంత పెంచుతామనేది అడగాలి. వారు వ్రాస్తే అప్పుడు పార్టీ లీడర్స్‌తో మాట్లాడి పెంచుతాము.

### బస్సులు క్రిక్కిరిసి యుండుట

184–

*6624–(బి)– శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):– రవాణాశాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో దాదాపు అన్ని బస్సులను వాటి సామర్థ్యాన్ని మించి లోడుచేసి నడుపుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ప్రయాణీకుల అవసరాలను తీర్చుటకు సంస్థ తగినన్ని బస్సులను ప్రవేశపెడుతుందా;

(ఇ) ప్రయాణీకులు నిలబడి ప్రయాణించు విధానమును రద్దు చేయుటకు ఏదేని ప్రతిపాదన కలదా; లేనిచో, అందుకుగల కారణములేవి?

శ్రీ పి. సాంబశివరాజు:– (అ) లేదండీ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలో 1,660 బస్సులను నడుపుతున్నది. ఆ బస్సుల సామర్థ్యంలో సగటున 72 శాతం ప్రయాణీకులుంటున్నారు. వివిధ తరగతుల ప్రయాణీకులు అంటే విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్ళేవారు మున్నగువంటి ప్రయాణీకులు ఒకే సమయంలో ప్రయాణిస్తున్న దృష్ట్యా, ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో రాకపోకలు బాగా ఎక్కువగా వుండడం వల్ల, ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా వుండే రూట్లలో కొన్ని బస్సులలో ప్రయాణీకులు చాలా ఎక్కువగా వుంటారు. అది అనివార్యం.

(ఆ) అవునండీ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, జంటనగరాలలో నిరంతరం పెరుగుతున్న రద్దీ అవసరాలను తీర్చడానికిగాను ప్రతి సంవత్సరం సుమారు 100 బస్సులను పెంచడం ద్వారా తమ వాహనాల సంఖ్యను పెంచుతున్నది. 1992–93 సంవత్సరంలో పెంచడానికి ప్రతిపాదించిన బస్సులలో ఇప్పటికే 12 రాజహంస సర్వీసులతో సహా 50 బస్సులను ముఖ్యమైన రద్దీ మార్గాలలో నడుపుతున్నది.

(ఇ) లేదండీ. జంట నగరాలలోను, సబర్బను ప్రాంతాలలోను ముఖ్యంగా రద్దీ వేళలలో ప్రయాణీకులు నిలబడి ప్రయాణం చేయడాన్ని అనుమతించకుండా బస్సు సర్వీసులను నడపడం సాధ్యం కాదు.

శ్రీ డి. శివరామరాజు:– అధ్యక్షా, విచిత్రంగా వుంది సమాధానం. నేను బస్సులను సామర్థ్యానికి మించి ప్రయాణీకులతో నడుపుతున్న మాట వాస్తవమా అంటే 'లేదు' అన్నారు. 1660 బస్సులను నడుపుతున్నామని చెబుతూ 72 శాతం ప్రయాణీకులు వుంటున్నారని, ఒక్క పీక్ 1 అవర్స్‌లోనే, స్టూడెంట్స్, ఎంప్లాయీస్ ప్రయాణం చేసే మార్నింగ్ అండ్ ఈవెనింగ్ అవర్స్‌లో మినహా మిగతా సమయంలో 72 శాతం ప్రయాణీకులు మాత్రమే వుంటున్నారన్నారు. అంటే 28 శాతం సీట్లు ఖాళీగా వుంటున్నాయన్న మాట మిగతా సమయాల్లో. రెండో ప్రశ్న ప్రయాణీకుల అవసరాలను తీర్చడానికి సంస్థ అవసరమైన బస్సులను ప్రవేశపెడుతుందా అంటే 'ఔనండీ' అంటున్నారు. మీరే చెప్పారు పీక్ అవర్స్‌లో తప్ప మిగతా సమయాల్లో 28 శాతం సీట్లు ఖాళీగా వుంటున్నాయని. రెండో ప్రశ్నకు 'ఔనండీ' అంటున్నారు. బస్సులను పెంచుతాము అంటున్నారు. ఇది వాస్తవ విరుద్ధంగా వుంది సంవత్సరానికి వంద బస్సులను పెంచుతామని, ఈ సంవత్సరం రాజహంస బస్సులతో కలిపి యిప్పటికి 50కి పెంచామని అంటున్నారు. అంటే అవసరం లేకుండానే సంవత్సరానికి వంద బస్సులను పెంచుతున్నారన్న మాట. ఈ సంవత్సరం 50 పెంచామన్నారు. నిలబడి ప్రయాణం చేయడాన్ని నివారించుతారా అంటే అది అసాధ్యం అని అన్నారు. జంటనగరాల ప్రయాణీకులు ఖచ్చితంగా నిలబడే ప్రయాణం చేయాలి. వాళ్ళ ఖర్మ కాలింది అంతే. దానికి ఆర్‌టిసి ఉపశమనం కలుగజేయదా? ఇది స్పెసిఫిక్‌గా తప్పుడు సమాచారం. మొదటి సమాధానం లేదంటున్నారు. రెండో సమాధానం సంవత్సరానికి వంద బస్సులను పెంచుతామంటున్నారు. మూడో సమాధానం నిలబడి ప్రయాణం చేయవలసిందే అంటున్నారు. అయ్యా, మహానుభావా, ఏది కరెక్టు?

శ్రీ పి. సాంబశివరాజు:– అధ్యక్షా, మూడు కరెక్టే. పీక్ అవర్స్‌లో రష్ వుంటుంది. మిగతా సమయాల్లో రష్ వుండదు. సైంటిఫిక్ మెథడ్‌లో హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలకు ఎన్ని బస్సులు కావాలనేది సర్వే చేయడం జరిగింది. జంట నగరాల బస్సుల విషయంలో రాఘవాచారి కమిటీ. రెండు వేల సంవత్సరం నాటికి 2,000 బసుసలు వుండాలని నిబంధన పెట్టడం జరిగింది. దాని ప్రకారం 1992 సంవత్సరం నాటికి 600 బస్సులు వేశాము. మిగతా బస్సులను వచ్చే మూడు, నాలుగు సంవత్సరాల్లో వేయడం జరుగుతుంది. ఈ మధ్య పేపర్‌లో చదివే వుంటారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధనరెడ్డిగారి చొరవ వల్ల, ప్రధానమంత్రిగారి అంగీకారంతో క్యాబినెట్ మీటింగ్‌లో పెట్టి ట్రాన్స్‌పోర్టు విషయంలో రూ. 400 కోట్లు మంజూరు చేయాలని డిసిషన్ తీసుకోవడం జరిగింది. ఈ చర్యలన్నింటివల్ల రద్దీ తగ్గుతుందని మనవిచేస్తున్నాను. ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, ఫుట్‌బోర్డ్ ట్రావెల్‌ను నిరోధించడానికి చెక్ చేయించి ఫైన్ వేయడం కూడా జరుగుతోంది. సాధారణంగా తక్కువ డిస్టెన్స్‌లో దిగిపోయేవారు. ఫుట్ బోర్డు ట్రావేల్ చేస్తూ వుంటారు. క్రిందటి సంవత్సరం ఫుట్‌బోర్డు ట్రావెల్ చేసే ప్రయాణికుల విషయంలో 5,400 కేసెస్ బుక్ చేశాము. అన్ని చర్యలను తీసుకుంటున్నాము. అంతే కాకుండా ట్రాన్స్‌పోర్టును మెరుగుపరచడానికి హైదరాబాదు సికిందరాబాదు జంటనగరాల

విషయంలో రూ. 150 కోట్లు, వైజాగ్ విషయంలో రూ. 100 కోట్లుతో ఒక ప్రపోజల్‌ను వరల్డ్ బ్యాంక్‌కు పంపడం జరిగింది. వీటన్నింటిని అమలుపరుస్తే ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. ప్రయాణికులకు సౌకర్యంగా వుంటుంది.

శ్రీ డి. శివరామరాజు:– అధ్యక్షా, నేను సప్లిమెంటరీ వేయడానికి అనుమతించరా? అందరినీ అనుమతించడం లేదా?

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు కోఆపరేషన్ మినిష్టర్‌గారి ప్రశ్న.

శ్రీ డి. శివరామరాజు:– అధ్యక్షా, ఇది అన్యాయం.

మిస్టర్ స్పీకర్:– 9.30 తరువాత సప్లిమెంటరీస్ లేవు. కావాలంటే ఫ్లోర్ లీడర్స్‌ను అడగండి. క్వశ్చన్ నెం. 185 (7431) పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

## LAUNCHING OF PROSECUTION BY ANNAPURNA FERTILISERS

186-

*5449-(F)-Q- Sri Ch. Vidyasagar Rao:- Will the Chief Minister be pleased to state:

(a) whether "Annapurna Fertilizers" presently renamed as Agro Agencies at Nandigama of Krishna District has carried out money lending business to the farmers;

(b) whether it is also a fact that they are filing false cases against the poor farmers in the Courts at distant places like Gajuwaka and Visakhapatnam for the recovery of money from the farmers;

(c) whether any representation was made by the said farmers against the illegal activities of the said company; and

(d) if so, the action taken agains the said firm?

Sri V. Rambhupal Chawdary:- (a) No, Sir.

(b) The said firm has filed 375 cases for realisation of credit amount only in the court of Law at Nandigama and Vijayawada but not at Gajuwaka and Visakhapatam.

(c) No, Sir.

(d) Does not arise. అన్నపూర్ణ ఫెర్టిలైజర్స్ అనే సర్మ్ మనీ లెండింగ్ చేయలేదు. క్రెడిట్ చేశారని రిపోర్టు యివ్వడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ అన్నపూర్ణ ఫెర్టిలైజర్స్ విషయంలో విజిలెన్స్ ఆఫీసర్ ఎంక్వయిరీ చేసి అన్నపూర్ణ ఫెర్టిలైజర్స్ వారు లెండింగ్ బిజినెస్ చేయడం లేదని చెప్పినట్లుగా తెలిపారు. ఆ సమాధానం మా దగ్గర లేదు. రిపోర్టు అందించాలి. లేదా చదివి వినిపించాలి. సమాధానంలో యివ్వకుండా రిపోర్టును గురించి చెప్పారు.

మిస్టర్ స్పీకర్:– మీకు అందులో సమాధానం లేదా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఈ ప్రశ్నకు తావులేదు అన్న తరువాత విజిలెన్స్ ఆఫీసర్ ఎంక్వయిరీ గురించి చెప్పారు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– అధ్యక్షా, నన్ను ఆన్సర్ చెప్పడానికి అనుమతించండి. ఒకే సప్లిమెంటరీ అనే వుద్దేశంతో టెక్నికల్ ఆన్సర్ యివ్వకుండా ఆల్టర్ చేసి చెప్పాను. అప్రిషియేట్ చేసేది పోయి మరలా క్వశ్చన్ వేస్తున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఇది వందలాదిమంది రైతులకు సంబంధించిన సమస్య. అన్నపూర్ణ ఫెర్టిలైజర్స్‌వారు గతంలో వేలాదిమంది రైతులకు నందిగామ. పరిసర గ్రామాల్లో అప్పు యివ్వడం జరిగింది. నాసిరకం ఫెర్టిలైజర్స్. విత్తనాలు రైతులకు యిచ్చారు. తరువాత ఆగ్రో ఏజన్సీస్ వచ్చాయి. 375 కేసులు పెట్టినట్లుగా మంత్రిగారు ఒప్పుకున్నారు. 375 మంది మీద కేసులలో ప్రోనోట్ మీద పెట్టిన కేసులు వున్నాయి. ప్రోమీసరీ నోట్లు రైతులు ఎగ్జిక్యూట్ చేసినట్లు ఉంది. అన్నపూర్ణ ఫెర్టిలైజర్స్ ఆగ్రో ఏజెన్సీ పేరుతో రైతులకు డబ్బు ఇచ్చారు. క్యాష్ తీసుకుని రైతులు ప్రోనోట్ ఇచ్చినట్లు, దీని పైన విజయవాడ, విశాఖపట్నంలలో కేసులు నమోదుయినాయి. ఆగ్రో ఏజెన్సీకి మనీ లెండింగ్ లైసెన్సు ఉందా లేదా? లేకపోతే ఏవిధంగా చర్య తీసుకుంటారు? రైతులు చని పోవడమే కాదు వడ్డీకి వడ్డీ కట్టి, కోట్లాది రూపాయలు రైతులనుంచి తీసుకుని వంచిస్తున్నారు. కనుక, సి.బి.సి ఐ.డి ఎంక్వయిరీ వెయ్యాలి టెక్నికల్ ఆన్సర్ ఇచ్చారు. అది కాదు. 375 కేసులన్నారు. 375 ప్రోనోటు కేసులే మనీ లెండింగ్ లైసెన్సు లేకుండా ఇచ్చారు. లక్షలాదిమంది రైతులను రక్షించడానికి పూనుకుంటారా? సి బి.సి.ఐ డి. ఎంక్వయిరీ వేస్తారా? ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– బిల్స్ కూడా నేను వెరిఫై చేశాను. ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ క్యాష్ ఇచ్చినట్లయితే సమస్య లేదు. క్రెడిట్‌కు తీసుకున్న ఫార్మర్స్‌కు రెండు రూపాయల ఇంటెరెస్టుతో ఇచ్చారు. రైతులు అగ్రిమెంటులోత ఒప్పుకున్న తరువాత క్రెడిట్ తీసుకున్న తరువాత జరిగింది కానీ మనీ లెండింగ్ విషయం కాదు. అన్నపూర్ణ ఆగ్రో ఏజెన్సీ 1977 నుంచి 89 వరకూ బిజినెస్ చేశారు, 13 సంవత్సరాలు బిజినెస్ చేసి, క్రెడిట్ ఇవ్వడం వల్ల రు. 47 లక్షల 937 వేలు రైతుల నుంచి రలేజెస్ ఉంటే, కోర్టులతో వివిధ దశలలో కేసులు ఫైలు చూశారు. డిస్ట్రిక్ట్ మునిసిఫ్ కోర్టు నందిగామలో 70 కేసులలో రు. 4, 53, 670, సబ్ కోర్టు విజయవాడలో 22 కేసులలో 14, 23, 992 రూపాయలు, వివిధ కోర్టులలో 108 కేసులలో రు. 2 లక్షల 36 వేల 730 రావడం జరిగింది. ఇన్‌సాల్వెన్సీ పిటిషన్ వేశారు. మొత్తం రు. 2,45,106, డిక్రీ అయిన మొత్తం 47 కేసులలో రు. 4,73,402, కోర్టు ముందు పెండింగ్ ఉన్న మొత్తం 1983 కేసులలో రు. 18,76,313, ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని అడిషనల్ ఎస్.పి. విజిలెన్స్ సెల్, సివిల్ సప్లయిస్, విజయవాడ పంపిన రిపోర్టు ప్రకారం 8.3.92న నందిగామలో వెరిఫై చేసిన తరువాత ఆల్‌రెడీ 1989 సంవత్సరంలో ఆగ్రో క్లోజ్ చేశారు – వారు ఇచ్చిన రిపోర్టు ప్రకారం క్రెడిట్ సిస్టం.

శ్రీ సిహెచ్. విద్యాసారరావు:– నావద్ద రికార్డు ఉంది. ప్రొసీడింగ్స్ ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్:– మీరు వ్రాసి పంపితే వారు చూస్తారు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– దీనిలో ఏమీ లేదు.

మిస్టర్ స్పీకర్:– మీరు పంపండి మంత్రిగారికి, నెక్స్టు క్వశ్చన్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఇదివరకే వ్రాసి పంపినవి ఉన్నాయి. న్యాయం చెయ్యండి. మూడోవంతు టైం అయినా దీనికి ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:– మీరు ఏమి అడిగినా ఎలవ్ చేయ్యను. ఇది మంచిది కాదు వన్ సప్లిమెంటరీనే.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మనీ లెండింగ్ లైసెన్సు ఉందా అని అడిగాను. చెప్పమనండి. మొదటి సప్లిమెంటరీలోనే అడిగాను. రెండవది అడగడం లేదు.

మిస్టర్ స్పీకర్:– ఎక్కువ నన్ను అన్యాయం చెయ్యవద్దు. నాకు పంపండి. తెప్పిస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– రెండో సప్లిమెంటరీ అడగడం లేదు. మొదట అడిగిన దానికే సమాధానంరాలేదు. మైకు లేదు. గొంతులు పోతున్నాయి. మీరు మాట్లాడేది విని స్పందించాలంటే మైకు లేకపోతే ఎట్లా? మైకు లేకున్నా మీకు ఆ శక్తిని భగవంతుడు ప్రసాదించాడు. మాకు ప్రసాదించలేదు. మనీ లెండింగ్ లైసెన్సు ఉందా? లేదా? జవాబు రాలేదు. ఇవన్నీ ప్రొనోటు కేసులే.

మిస్టర్ స్పీకర్:– సమాధానం మీకు పంపాలి. గం. 9.30 తరువాత ఇంక లేదు.

## ఏక గవాక్ష సంఘాలకు ఋణము

187–

*7167– సర్వశ్రీ యన్. చంద్రబాబునాయుడు, జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం), కె. రామచంద్రరాజు (దిండి), పి. సుబ్బయ్య ( పలమనేరు):– సహకార శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వ్యవసాయ అభివృద్ధి కొరకు ఏక గవాక్ష రంగమునకు ప్రభుత్వము 1,000 కోట్ల ఋణమును ఇమ్మచున్న విషయము వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– టెక్నికల్ ఆన్సర్ ఇస్తే అసంతృప్తి పడుతున్నారు. కనుక ఆ ఆన్సర్‌తో పాటు....

(ఎ) రు. 100 కోట్లు ప్రభుత్వపరంగా సింగిల్ విండో ద్వారా ఇస్తున్నారా అంటే కాదు అన్నాను. సహకార సంఘాల ద్వారా రైతులకు ఇస్తున్నారు. నాబార్డ్ ద్వారా రీఫైనాన్స్ ఫెసిలిటీని పొంది ఇస్తున్నారు. ప్రభుత్వం రు. 1000 కోట్లకు గ్యారంటీ ఇచ్చింది. అది రియల్ ఆన్సర్. టెక్నికల్ ఆన్సర్ అయితే లేదు, ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎ. అప్పల సూర్యనారాయణ:– సింగిల్ విండో సిస్టం బాగున్నా, ల్యాక్ ఆఫ్ రికవరీస్, పూర్ రికవరీస్ వల్ల చాలా కోఆపరేటివ్ సొసైటీలు అగ్రికల్చర్ ఫైనాన్స్ ఇవ్వ లేకపోతున్నాయి. ఆ ఉద్దేశంతో రు.1000 కోట్లు బ్యాంకు గ్యారంటీ ఇస్తే నాబార్డ్ క్రింద ఇస్తారనే ఉద్దేశంతో ప్రశ్న వేశాము. ల్యాక్ ఆఫ్ రికవరీస్, పూర్ రికవరీస్ వల్ల సొసైటీల ద్వారా ఈ రు. 1000 కోట్లు ప్రస్తుత సంవత్సరంలో ఇస్తారా? అయిదున్నర శాతం రిబేటు ఉందని చెప్పారు. ఏజెన్సీ కోసం చూస్తాము అన్నారు. చూసి, అయిదున్నర శాతం రిబేటు ఇస్తారా? అట్లాగే అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రివాల్వింగ్ ఫండ్ క్రియేట్ చేసి, ఎక్కడయినా సొసైటీలు లోన్స్ ఇవ్వలేని పరిస్థితి ఉంటే, వాటి ద్వారా ఇస్తారా? విజయనగరం ఏజెన్సీ ప్రాంతాలలో ఎక్కడా ఎక్కువగా లోన్స్ ఇవ్వడం లేదు. 8 సొసైటీలలో ఒక్క ట్రయిబల్‌కు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. ట్రయిబల్స్‌కు సంబంధించి శ్రీకాకుళం మిగతా జిల్లాలలో ఇవ్వడం లేదు. ట్రయిబల్స్‌కు ప్రత్యేకంగా సొసైటీలలో లోన్స్ ఇచ్చే ప్రయత్నం చేస్తారా? వ్యవసాయాభివృద్ధికి తద్వారా పాటుపడతారా?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– మెంబర్ డీవియేట్ అవుతున్నారు. అయినా చెబుతాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం గత 3 సంవత్సరాలలో 1988–89లో షార్ట్ టర్మ్ లోన్స్ క్రింద రు. 33.62 కోట్లు, లాంగ్ టర్మ్ క్రింద రు. 104.7 కోట్లు సింగిల్ విండో ద్వారా రైతులకు ఇవ్వడం జరిగింది. 1989–90లో రు. 359.33 కోట్లు, షార్ట్ టర్మ్ ద్వారా, రు.102.21 కోట్లు లాంగ్ టర్మ్ ద్వారా ఇచ్చాము. 1990–91లో రు. 154 కోట్ల 64 లక్షలు షార్ట్ టర్మ్ ద్వారా, రు. 103.29 కోట్లు లాంగ్ టర్మ్‌లో ఇచ్చాము. డెట్ రిలీఫ్ స్కీము వల్ల రికవరీస్ లేక 1990–91లో లోనింగ్ తక్కువగా ఉంది. 1991–92లో రు. 307.39 కోట్లు షార్ట్ టర్మ్ ద్వారా, రు. 142.89 కోట్లు లాంగ్ టర్మ్ ద్వారా ఇచ్చాము. టోటల్ రు. 610 కోట్లు. ఈ మొత్తం సింగిల్ విండో ద్వారా ఇవ్వాలని నిర్ణయించాము. రు. 610 కోట్లలో రు. 450 కోట్లు షార్ట్ టర్మ్‌లో, రు. 350 కోట్లు ఖరీఫ్‌లో, రు. 100 కోట్లు రబీలో, రు. 160 కోట్లు ఈ సంవత్సరం రైతులకు సింగిల్ విండో ద్వారా ఇవ్వాలని నిర్ణయించాము. దాదాపు రు. 350 కోట్లు ఇప్పటికే షార్ట్ టర్మ్‌లో ఇచ్చాము. రు. 27.5 కోట్లు లాంగ్ టర్మ్‌లో ఇచ్చాము. ఇంకా ఇచ్చే ప్రాసెస్ ఉంది. టార్గెట్ రు. 610 కోట్లు పెట్టాము. రాష్ట్ర ప్రభుత్వం రు. 1000 కోట్లు

నాబార్డ్ క్రింద ఇచ్చింది. అంతే కాకుండా ఈ సంవత్సరం ఎన్.సి డి.సి 4 ప్రాజెక్టుల కోసం రు. 450 కోట్లకు ప్రభుత్వం అంగీకరించింది. Rs. 18 crores was sanctioned for N.C.D.C. for implementation of Integrated Co-operative Development in Nizamabad, East Godavari and Chittoor districts. ఈ విధంగా సింగిల్ విండో సిస్టం ద్వారా ముఖ్యంగా సహకార సంస్థల ద్వారా ఈ రాష్ట్ర రైతాంగం కోసం దాదాపు రు. 1000 కోట్లు రుణ సహాయం కల్పిస్తున్నాము.

Mr. Speaker:- Question No. 188(5650) is postponed.

**కొబ్బరికాయల అభివృద్ధికై 'బహుళ-రాష్ట్ర' ప్రాజెక్టు**

189-

*6931- సర్వశ్రీ పి. అశోక గజపతిరాజు, వై. రామకృష్ణుడు (తుని), ఎ. మాధవరెడ్డి:- ఉద్యానవనములశాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) కొబ్బరికాయలను ప్రధానంగా పండించే రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళలలో కొబ్బరికాయల అభివృద్ధికై, 'రూట్ విల్ట్' తెగులు నివారణ ముఖ్యాంశంగా, 'ఐరోపా ఆర్థిక సమాజం' (యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటీ) బహుళ-రాష్ట్ర ప్రాజెక్టును సూచించిన విషయం వాస్తవమేనా,

(ఆ) అయినచో, ఆ ప్రాజెక్టు వివరములెవ్వి?

ఉద్యానవనముల శాఖామంత్రి (శ్రీ ఎం. బాలరాజు):- (అ) అవునండీ

(ఆ) కొబ్బరి వేసే ప్రాంత విస్తరణ, ఉత్పత్తి పెంపుదల, హైబ్రిడ్ కొబ్బరి మొక్కల పంపిణీ, కొబ్బరి పారిశ్రామిక సముదాయాలను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయడానికి ఉద్దేశించి, కొబ్బరి అభివృద్ధి ప్రాజెక్టు నివేదికను 25-11-91న కేంద్ర ప్రభుత్వానికి అందచేయటం జరిగింది.

భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, ఐరోపా ఆర్థిక సమాజానికి చెందిన నిపుణుల బృందం కేరళ, కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కొబ్బరి పెంచుతున్న ప్రాంతాలను సందర్శించింది. రూ. 74.27 కోట్ల ఖర్చుతో దక్షిణ భారత దేశంలోని నాలుగు రాష్ట్రాలలో 10 సంవత్సరాలపాటు అమలుచేయటానికి కొబ్బరి పునరావాస-ప్రెపులైను ప్రాజెక్టును తయారు చేసింది. ఆ ప్రతిపాదనలో ఈ క్రింది విషయాలు వున్నాయి:-

(1) కొబ్బరి మొక్కల తోటలను అభివృద్ధి పరచి కొబ్బరి క్షేత్రాలను అభివృద్ధి చేయటం, ప్రదర్శనలు నిర్వహించటం, ప్రస్తుతంవున్న తోటలను, రూట్ విల్టు తెగులు వున్న తోటలను పునరుద్ధరించటం.

(ii) ప్రధాన, ఉప-ఉత్పత్తుల రెంటిని విలువ పెంచే వస్తువులుగా ప్రాసెసింగు చేయటం.

(iii) సంస్థాగతంగా పటిష్ట పరచటం.

ఈ మొత్తం ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ వై. రామకృష్ణుడు:- సమాధానం చాలా విపులంగానే చెప్పడం జరిగింది. 9.50 అయితే ఇంత మంచి ప్రాజెక్టు ప్రపోజల్ పంపించి వనియర్ అవుతోంది. అందుచేత మళ్ళీ ఉ. రాష్ట్ర ప్రభుత్వం రిమైండర్ ఇచ్చారా? ఇస్తే ఎప్పటిలోగా మొదలు పెడతారా? మన స్టేట్‌లో కూడా పెడుతున్నారా? లేక కర్నాటక, తమిళనాడులో పెడుతున్నారా? ప్రపోజల్ ఏ విధంగా పెండింగ్‌లో ఉంది.

శ్రీ ఎం. బాలరాజు:- మనకు ఈ యూరోపియన్ నిపుణుల కమిటీ వచ్చి పరిశీలన చేసారు. సర్వే చేయడం జరిగింది. మన అదృష్టం ఈ కొబ్బరి గురించి సెంట్రల్ బ్యాంక్ కమిటీ అన్ని రాష్ట్రాల నుంచి ఒక్కొక్క సంవత్సరంలో ఒక్కక్క డైరెక్టర్‌ను కమిటీ మెంబరుగా వేస్తారు. ఈ సంవత్సరం మన రాష్ట్రం నుంచి హార్టికల్చర్ డైరెక్టర్‌ను కమిటీ మెంబరుగా ఎంపిక చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు త్వరితగతిని పూర్తి చేయడం జరుగుతుంది.

Mr. Speaker:- Q.No. 190 (*7137-Q) is postponed.

## స్వల్పవ్యవధి ప్రశ్న

### అనంతపురం సెషన్సు కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటరు నియామకము.

190-ఎ.

*7458-(ఎన్) సర్వశ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి) జి. నాగిరెడ్డి:- గౌరవనీయులైన న్యాయశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) అడిషనల్ సెషన్సు కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటరును, 22-7-1992 తేదీన అనంతపురం సెషన్సు కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటరు పదవీకాలం ముగిసిన తరువాత ఆ కోర్టు ఇన్‌చార్జి పబ్లిక్ ప్రాసిక్యూటరుగా నియమించారన్నమాట నిజమేనా?

(ఆ) సదరు పదవిలో పదవీ విరమణ చేసిన వ్యక్తిని కొనసాగించడానికి 13-8-1992 తేదీన కలెక్టరు ఉత్తరువులు జారీ చేశారన్నమాట కూడ నిజమేనా?

(ఇ) అయితే, అందుకుగల కారణాలేమిటి?

న్యాయశాఖామంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):- (అ) అనంతపురం, అడిషనల్ సెషన్స్ కోర్టులో ఒక అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరయిన శ్రీ బి. రవీంద్రనాథ్‌ను 4-8-1992 తేది నుండి అనంతపురం జిల్లా, సెషన్సు జడ్జి కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటరు పదిలో ఇన్‌ఛార్జిగా వుంచడం జరిగింది 22-7-1992 తేదీ నుండి కాదు.

ఈ ఉత్తరువులు 4-8-1992 తేదీగల అనంతపురం జిల్లా కలెక్టరుగారి ప్రొసీడింగులు నెం.ఎం-సి 1/508/92 లో జారీ అయ్యాయి.

(ఆ) పబ్లిక్ ప్రాసిక్యూటరుగా శ్రీ డి. సుబ్రమణ్యంగారి నియామకం నిర్ణీతమైన కాలపరిమితిగల నియామకం. అయితే, ఆయన పదవీ విరమణ చేసిన వ్యక్తికాదు.

16-3-1990 తేదీ గల న్యాయశాఖ ఎం.ఎస్.నెం. 57 జి.ఓ.లో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం, ప్రభుత్వం క్రమబద్ధ నియామకం చేసేంతవరకు మరికొంత కాలంపాటు అదే వ్యక్తిని కొనసాగించడానికి జిల్లా కలెక్టరుగాని, ప్రభుత్వానికి గాని ఎట్టి అవరోధము లేదు.

(ఇ) పై సమాధానాలు దృష్ట్యా ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో జి.ఓ. ఎం.ఎస్.నెం. 57, లా. తేదీ 16.3.90 ప్రకారం ఎవరయితే టెన్యూర్ అయిన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ని మళ్ళీ పొడిగించేదానికి అధికారం ఉందన్నారు. ఈ సుబ్రమణ్యం రిటైర్ అంటారో, టెన్యూర్ అంటారో, టెక్నికల్ పాయింట్ అయిన తరువాత ఆయనకు ఎందుకు ఎక్స్‌టెన్షన్ ఇవ్వలేదు? మొదట ఆయన పైన ఆరోపణలున్నాయని ఎక్స్‌టెన్షన్ ఇవ్వకుండా శ్రీ టి. రవీంద్రనాథ్‌కు ఇవ్వడానికి కలెక్టరుగారు ఏ కారణాలు సూచించారు? ఏదయినా ఇంటిరిమ్ ఆర్డర్స్ గవర్నమెంటు నుంచి మళ్ళీ పర్మనెంట్ అపాయింట్‌మెంట్ చేసే వరకు ఇస్తారు. కలెక్టరు ఆయనపైన ఆరోపణలున్నాయని ఆయనను మార్చిన తరువాత రెండు వారాలకే మళ్ళీ పాత వారిని కంటిన్యూ చేసినట్లు ఉత్తరువులు ఇవ్వడానికి కారణాలు ఏమిటి? దీని ఆంతర్యం ఏమిటి? పొలిటికల్ ఇన్‌ఫ్లుయన్స్‌కు, ప్రలోభానికి లోనయ్యి 2, 3 సార్లు మార్చుకునే విధానం లేదు. యాక్ట్‌లో జి.ఓ.లో కూడా లేదు. As per the G.O. Ms.No. 57 dated 16-3-1990, the District Collectors may take interim arrangement pending Government orders in case of necessity and urgency, అని అన్నారు. ఆయన టెన్యూర్ అయిపోయిన తరువాత అర్జెన్సీ అని చెప్పి, ఆయనపైన ఆరోపణలున్నాయని చెప్పి మీరు రవీంద్రనాథ్‌కు ఇచ్చారు. మళ్ళీ రెండు సార్లు అతనికి ఎందుకు ఇచ్చారో సభకు స్పష్టంగా తెలియజేయవలసిన అవసరం ఉంది.

Sri D.K. Samarasimha Reddy:- This is a very simple question, Sir. In District Courts, Public Prosecutor post is a tenure post. ఈ సుబ్రమణ్యం అన్నతనిని అప్పటి ప్రభుత్వ హయాములో 3 సంవత్సరాల కాలం పాటు నియమించిన పోస్ట్ అది. We continued him. We have not removed him. టర్మ్ అయిపోయిన తరువాత - ఆయన టెన్యూర్ పోస్ట్ అనుకున్నా ఏమనుకున్నా - మొదటనే మనవిచేశాను. జిల్లా కలెక్టరు రూల్సు క్రింద in his own wisdom, he can make alternative arrangements..

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ఇన్ హిజ్ ఓన్ విజడమ్ ఆయన ఏమి చేసారంటే అడిషినల్ కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉన్నటువంటి రవీంద్రనాథ్‌ను ఇన్‌ఛార్జ్‌గా పెట్టారు. ఇన్‌ఛార్జ్‌గా పెట్టిన తరువాత జిల్లా జడ్జి నుంచి జిల్లా కలెక్టరుగారికి లెటరు వచ్చింది. అయ్యా కోర్టులో వర్క్ చాలా ఉంది. అడిషనల్ కోర్టులో ఉంది. ఆయన అక్కడా, ఇక్కడా రెండు చోట్ల ఇన్‌ఛార్జ్‌గా పెట్టడం వల్ల వర్క్ సఫరవుతోంది కాబట్టి ఆయనను కంటిన్యూ చేయండి అన్నారు. మళ్లీ జిల్లా కలెక్టరు on the basis of the District Judge's letter, he continued Sri Subrahmanyam. It is well within his powers. He continued Sri Subrahmanyam. What is wrong in it, I am not able to understand. After all, we have respected the appointment made by the earlier Government. By virtue of this order, we are continuing him. There is no illegality that has been committed either by the Collector or by anybody. అని గౌరవ సభ్యులతో మనవిచేస్తున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి:- ఏ ప్రభుత్వం అపాయింట్ చేసినా కూడా జి.ఓ.ఎంఎస్.నెం.57 ప్రకారం District Collector may make interim arrangement pending Government orders in case of necessity and urgency. ఒకసారి ఇంటిరిమ్ అరేంజ్‌మెంట్స్ చేసారు. ఒకసారి ఇంటిరిమ్ అరేంజ్‌మెంట్స్ చేసిన తరువాత 9 రోజులలో మళ్లీ ఇంటిరిమ్ అరేంజ్‌మెంట్స్ చేయడానికి కలెక్టరుకు అధికారం ఉందా? కలెక్టరు తనకు లేని అధికారాన్ని తెచ్చుకుని ఎందుకు చేయవలసి వచ్చింది? ప్రభుత్వం నుంచి వ్రాసి ప్రభుత్వం ఆర్డర్ ఇవ్వవచ్చు కానీ కలక్టరు ఎందుకు చేయవలసి వచ్చింది? లోడ్ ఎక్కువయిందని జడ్జిగారు లెటరు వ్రాసారంటున్నారు. లోడు ఎక్కువ అవుతుంది. సర్వ సాధారణం. అయినా కూడా ఇటీజ్ ది డ్యూటీ ఆఫ్ ది గవర్నమెంట్. గవర్నమెంట్ అపాయింట్ చేయాలి కానీ కలక్టరు అపాయింట్ చేయడానికి సెకండ్ టైం ఇంటిరిమ్ ఆర్డర్ మీద ఇంటిరిమ్ ఆర్డర్ ఇవ్వడానికి వీలులేదు. లా మినిష్టరుగారు లా లో మాకంటే ఎక్కువ చదువుకుని ఉండవచ్చు. ఖచ్చితంగా దీని విషయంలో ఎలా చేసారో చెప్పాలి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇప్పుడు అపాయింట్‌మెంట్ అంటూ జరగలేదు. It is only just an interim order that has been made. Even this is also an interim order, అని గౌరవ సభ్యులతో మనవిచేస్తున్నాను. అంతేగాక. To fill it up on a regular basis, as the Hon'ble Member puts it, it is the job of the Government. Government has already ceased of the matter. We are already discussing about it. We will definitely make the permanent arrangement.

శ్రీ జి. నాగిరెడ్డి:- నాకు క్లారిఫికేషన్ ఇవ్వమనండి. ఇంటిరిమ్ అరేంజ్‌మెంట్స్ మీద మళ్లీ ఇంటిరిమ్ అరేంజ్‌మెంట్స్ చేయవచ్చా?

Sri D.K. Samarasimha Reddy:- I have followed his question. I made it very clear in the beginning. It is a tenure post.

Three years term is over. Some interim arrangement has to be made. The Collector made an interim arrangement. He could have either continued him or he could have kept somebody else in-charge. He kept the Additional P.P. of the other court as in-charge of that court. That is all. It was also an interim arrangement. Later, he received a letter from the District Judge saying that the work is getting affected and that one person cannot manage both the courts. Then, automatically the Collector took the view to continue the same man who has completed his tenure, till a person comes back from the Govern-
0·00 ment. What is wrong in it? Filling it again on tenure basis. They were seized of the matter. We have received the panel.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కలెక్టర్ ఒకసారి ఇంటీరిం అరేంజ్‌మెంట్స్ చేయవచ్చు కానీ ఫర్దర్‌గా ఇంటీరిం అరేంజ్‌మెంట్స్.....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- చేయవచ్చు. దీనిలో తప్పు లేదు.

శ్రీ జి. నాగిరెడ్డి:- మంత్రిగారు ఏ అథారిటీతో చేయవచ్చని చెబుతున్నారో తెలియదు కానీ జి.ఓ. ప్రకారం ఆ విధంగా ఇంటీరిం అరంజ్‌మెంట్స్ చేయడానికి వీలు లేదు.

Sri D.K. Samarasimha Reddy:- Under Rule 7 the district Collector can make interim arrangement pending the Government order in case of necessity an urgency. This rule makes it abundantly clear that the district Collector is well within his powers. There is no specific embargo on the district Collector to prevent him from making any other interim arrangement.

శ్రీ జి. నాగిరెడ్డి:- అది కాదు సార్. ఒకసారి ఇంటీరిం అరేంజ్‌మెంట్స్ చేశారు. మరల రెండవసారి.....

Mr. Deputy Speaker:- There is no prohibition restricting the Collector.

శ్రీ జి. నాగిరెడ్డి:- ఒకఫారే కాదు. మరల రెండవసారి ఎలా చేసారు? అనేకసార్లు ఇంటీరిం అరేంజ్‌మెంట్స్ చేయడానికి వీలులేదు. ఒకసారి ఎమర్జెన్సీలో చేయవచ్చని వున్నది.

Sri D.K. Samarasimha Reddy:- The Collector is well within his right to make interim arrangement to conduct the prosecutions. There is nothing wrong in it.

శ్రీ జి· నాగిరెడ్డి:– జి·ఒ·లో ఆ విధంగా లేదు· కేవలం మంత్రిగారు ఫోన్ ద్వారా కలెక్టర్‌గారికి చెబితే కలెక్టర్ ఆ విధంగా ఆర్డర్స్ వేయడం జరిగింది· కలెక్టర్‌గారికి ఫోన్ చేసే బదులు ఆయనకు ఆర్డర్స్ వేసే అధికారం వున్నది కాబట్టి ఆ విధంగా చేసి వుండవచ్చు గదా?

శ్రీ ఎ· వీరప్ప (నల్లమడ):– అధ్యక్షా, ఒకసారి అతని పదవీకాలం అయిపోయింది అని ఇంటీరిం అరేంజ్‌మెంట్స్ చేశారు·· చేసిన తరువాత ఈ అప్పాయింట్‌మెంట్స్ – He ceased to be a public prosecutor. ఎప్పుడో అయిపోయిన తరువాత మరల ఇంటీరిం అరేంజ్‌మెంట్స్ చేయడం – It is not according to the rule. His term is over. He has to make arrangement again. It should come to the original position. There is something fishy in it.

Sri D.K. Samarasimha Reddy:- I have answered sufficiently There is nothing in it.

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):– పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆయన పదవీ కాలాన్ని పూర్తి చేసి ఇంకొకరిని ఇన్‌ఛార్జిగా వేసిన తరువాత He is no more a public prosecutor. మంత్రిగారు చెప్పిన టెంపరరీ అరేంజ్‌మెంట్స్ కూడా విరుద్ధం· Already he ceased to be public prosecutor. మరల గవర్నమెంట్ అప్పాయింట్ చేస్తే తప్ప అతన్ని తీసుకుని అదే పోస్టులో పెట్టడానికి వీలుపడదు· మంత్రిగారు చెప్పిన యాక్ట్ ప్రకారం విరుద్ధం· మంత్రిగారు క్లారిఫై చేయాలి· అన్నిటికీ బుల్‌డోజ్ చేయడం ఏమిటి?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– నేను బుల్‌డోజ్ చేయను ముద్దు కృష్ణమ నాయుడుగారు· నా అభిప్రాయం అది కాదు· వారికి ఎలాంటి గ్రీవెన్స్ వుండవలసిన అగత్యం లేదు· ఈ ఇన్‌ఛార్జిగా పెట్టిన సుబ్రహ్మణ్యం వారి ప్రభుత్వ కాలంలో వారు అప్పాయింట్ చేసిన వారే అయ్యా· We have honoured it. We continued till his term is over. After his term some interim arrangement has to be made. వర్క్ సఫర్ అవుతూ వున్నదంటే Collector is well within his right to make interim arrangement. They have not removed. The same person is kept incharge. He has been kept in charge. His in not appointed. The Hon'ble Members may try to appreciate.

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– ఇన్‌చార్జి కూడా ఒకసారి ఆయన సీజ్ అయిన తరువాత మరల ఎలా పెడతారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నాయుడుగారు జుడీషియల్ ఎంక్వయిరీ సమయంలో రిటైర్డ్ జడ్జిని వేయలేదా? అలాగే టెంపరరీగా ప్రిఫర్ చేస్తారు·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– తెలుగుదేశ ప్రభుత్వంలో పెట్టిన వాళ్ళే వున్నారని గౌరవ మంత్రిగారు చెప్పారు· సరే మేము పెట్టిన వాళ్ళనే అలాగే కంటిన్యూ చేయమనండి· I have been fair in it.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- తెలుగుదేశ ప్రభుత్వంలో పెట్టినవాళ్లే మేము నియమించాము అన్నారు. 1989వ సంవత్సరంలో తెలుగుదేశ ప్రభుత్వం ఓడిపోయినప్పుడు ఇదే మంత్రిగారు ఒక జి.ఒ. ద్వారా వున్న వాళ్లను అందరిని తొలగించి రిజైన చేయించి హైకోర్టులో కానీ....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- అది వేరే సమస్య.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- వినండి సర్. తెలుగుదేశ ప్రభుత్వంలో పెట్టిన వాళ్లను కంటిన్యూ చేయించాము అన్నారు. ఆయన కోట్ చేశారు కాబట్టి చెబుతున్నాం. తెలుగుదేశ ప్రభుత్వంలో అప్పాయింట్ చేసిన ఎంత మంది లాయర్స్ వాళ్ల కాలపరిమిత పూర్తి కాకముందే న్యాయశాఖ మంత్రిగారు వాళ్ల దగ్గర నుంచి రిజిగ్నేషన్ లెటర్ తీసుకుని, తొలగించి, వేరే వాళ్లను అప్పాయింట్ చేసిన ఆనవాయితీలు చాలా వున్నాయి. ఈ రోజు వి.పి.లకు, జి.పి.లకు రిజర్వేషన్ కోటా వున్నా కూడా ఆ రిజర్వేషన్ జి.ఒ.ను తీసి వేసి ఒ.సి.లకు కావలసిన వాళ్లకు ఇచ్చుకుంటున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇది జనరల్ కాబట్టి సమాధానం రాదు. ప్రశ్నకు సంబంధించిన విషయాలు అడిగితే మంత్రిగారు సమాధానం చెప్పగలరు. కాబట్టి పర్టిక్యూలర్‌గా కాకపోయినా మెంబర్ అభిప్రాయం.....

Sri D.K. Samarasimaha Reddy:- It is a fact that there were certain rules that were in existence, before we took charge of the Government. It is a fact that we did abrogate the rule in existence. We formulated different rules. Under the existing rules we have made that arrangement. We have been strictly adhering to it.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మిష్టర్ నాయుడుగారు ఒక్క అనంతపురం జిల్లాకు సంబంధించి అడిగితే....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అంతకు ముందు రూల్స్ మార్చామని అంటున్నారు. టర్మ్ పూర్తి కాకముందే ఆ రూల్స్ ద్వారా ఎంత మందిని తొలగించారు?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- వారు దానికి ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే జవాబు ఇస్తాను. కావాలంటే వ్రాసి పంపిస్తాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- తెలుగుదేశ ప్రభుత్వంలో అప్పాయింట్ చేసిన వాళ్లను ఈ ప్రభుత్వం మూడు సంవత్సరాలు కంటిన్యూ చేస్తున్నది. వాళ్లకు ఎక్స్‌టెండ్ ఇస్తున్నది అని ఏదో పెద్ద గొప్పగా చెప్పుకొంటున్నారు. తెలుగుదేశ ప్రభుత్వంలో అప్పాయింట్ చేసిన వాళ్లను వాళ్ళ మూడు సంవత్సరాల టర్మ్ పూర్తి కాకముందే ఈ ప్రభుత్వం జి.ఒ.లు మార్చుకుని అందరిని ఇళ్లకు పంపించిన ఆనవాయితీ వున్నది. వాళ్ళ

ఏమీ తప్పు చేయనప్పటికీ కూడా ఆ విధంగా చేసి వారికి కావలసిన ఈ వ్యక్తికి మాత్రం టర్మ్ అయిపోయిన తరువాత కూడా కంటిన్యూ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఈ రోజు ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు 20 శాతం రిజర్వేషన్ కోటా వున్న దానిని మొత్తం తీసివేశారు. తెలుగుదేశ ప్రభుత్వం పెట్టిన రిజర్వేషన్‌ను తీసి వేశారు.

Sri D.K. Samarasimaha Reddy:- There cannot be casuality in reservation. ఈ రోజు రిజర్వేషన్ పాటిస్తారా, లేదా? ఎస్.సి., ఎస్.టి.లకు న్యాయం చేస్తారా. చేయ్యరా?

శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస):- పి.పి.ల అప్పాయింట్‌మెంట్స్‌కు సంబంధించి రిజర్వేషన్ వుంటుందా, వుండదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లా డిమాండ్ చర్చకు వచ్చినప్పుడు అడగండి. లేకపోతే వేరే ప్రశ్న వేయండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- తెలుగుదేశ ప్రభుత్వంలో అప్పాయింట్ చేసిన వారిని మంత్రిగారు తీసివేశారు. సంతోషమే. వాళ్ళ ప్రభుత్వం వచ్చింది కాబట్టి ఎవరినో ఒకరిని తీసుకున్నారు. ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రిజర్వేషన్ పెట్టారు. ఆ జి.ఒ.ను రద్దు చేశారు. దానిని అమలు చేస్తారా?

(Interruptions)

Mr. Deputy Speaker:- I cannot compel him.

Sri G. Muddu Krishnama Naidu:- I asked about the P.Ps. It is the policy of the Government.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లా డిమాండ్ చర్చకు వచ్చినప్పుడు చెప్పండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- పి.పి.ల అప్పాయింట్‌మెంట్‌కు సంబంధించినది ఔట్ ఆఫ్ ది వే అడగడం లేదు. రిజర్వేషన్ పాలసీని చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రశ్న మాత్రం ఒక అనంతపురం జిల్లాలోని పి.పి.లకు సంబంధించి వున్నది. జనరల్‌గా పబ్లిక్ ప్రాసిక్యూటర్.....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- తమరితో నేను ఏకీభవిస్తున్నాను. P.Ps appointment is pertaining to this question. Whether you are following the rule of reservation in respect of P.Ps and G.Ps?

Mr. Deputy Speaker:- In such circumstances, if the Hon'ble Minister volunteers, it is different, but I cannot compel him. 10.ఉ.

Sri D.K. Samarasimha Reddy:- This question pertains to the appointment of P.P.s and Addl. P.P. of Ananthapur district. If they want information pertaining to the entire State, let them come forward with a different question. I am prepared to answer.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, సంబంధం ఉన్నా, లేకపోయినా మంత్రిగారు సభలో అష్టావధానం చేస్తారు. ఆ మంత్రి దగ్గరకు పోవడం ఆయనకు సలహా ఇవ్వడం, ఈ మంత్రి దగ్గరకు వెళ్ళడం, ఈయనకు సలహా ఇవ్వడం. ఆయనకు సంబంధం లేని వాటికి సమాధానం చెప్పడం. ఆయన అష్టావధానం ప్రావీణ్యం ఇక్కడ చూపించవచ్చు కదండీ. ఆయన పోర్టుఫోలియోలో చూపించవచ్చు కదండీ. ఆయనకు ఇబ్బంది చిన్న పోర్టుఫోలియో. ఆ పోర్టుఫోలియోకి సంబంధించి చెప్పకుండా, "అది ప్రశ్న కాదు, ఇంకొక ప్రశ్న వేస్తే చెప్పుతా" అని చెబితే ఎలా? అందరు మంత్రుల ప్రక్కన ఉండి, సలహాలు ఇచ్చే ఈ మంత్రిగారు ఈ లా ఆఫీసర్స్‌లో రిజర్వేషన్ల రూల్స్ గురించి చెప్పలేకపోతే ఎల్లా? ఇది మంచిది కాదు. సమాధానం చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది రెలవెంట్ కాదండీ.

Sri K. Vidyadhara Rao:- It is regarding the appointment of Public Prosecutor on the expiry of the term wherein the District Collector has used his extraordinary powers to re-appoint him. Once the question of appointment of Public Prosecutor is raised, whether it is pertaining to one district or the other, we have a right to put the supplementary and ask about the general policy also.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఒక్క పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేసులో మొత్తం లా ఆఫీసర్స్‌కి సంబంధించి అడుగుతారా? లా పోర్టుఫోలియో యావత్తు అడగవచ్చాండీ?

శ్రీ కె. విద్యాధరరావు:- దయచేసి వినండి. We are not asking who has been appointed where. మేము ఎవరిని ఎక్కడ అపాయింట్ చేశారు అని మొత్తం లిస్టు అడిగితే అసభ్యం. కాని మేము కేవలం అనంతపూర్ గురించి మాట్లాడుతున్నాం. The supplementary is regarding the policy matter. The question here is about the appointmnet of Public Prosecutor in Ananthapur.....

Mr. Deputy Speaker:- Not appointment - it is an interim arrangement.

Sri K. Vidyadhara Rao:- Yes, agreed.

Mr. Deputy Speaker:- Made by the District Collector, not by the Government.

Sri K. Vidyadhara Rao:- That is a second question. The District Collector is also part of the Government. Subsequent to that, we have a right to ask the supplementary about the policy in the appointment of Public Prosecutors. Are you going to adhere to the reservation policy in the appoinment of Public Prosecutors. It is a question very much pertinent to the main question.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది పర్టినెంట్ కాదండీ. అంత దూరం ఎక్స్‌టెండ్ చేసుకొంటూ పోతే ఎట్లా?

శ్రీ కె. విద్యాధరరావు:- సార్, ఏ జిల్లాలో ఎవరెవరిని అపాయింట్ చేశారు? అని అడిగితే, "మీరు అడిగిందే సమాచారం ఎక్కడ నుండి వస్తుంది" అని తమరు చెప్పవచ్చు. We are not asking that. న్యాయశాఖామాత్యులు మ్యూజికల్ ఛైర్స్‌లో రింగ్ లేదరుగా అష్టావధానం చేస్తూ ఉంటారు. That is why, I am asking a question to his portfolio only. ఆయన శాఖకు సంబంధించినదే అడుగుతున్నాం. ఇతరులకు సంబంధించినది కాదు. Is the Government going to implement the rule of reservation in appointment of Public Prosecutors and Asst. Public Prosecutors? అది చెప్పమనండి సార్. ఇట్ ఈజ్ వెరీమచ్ పర్టీనింగ్ టు ది సబ్జెక్ట్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు అన్నట్టుగా, ఆయన అష్టావధానం చేస్తాడో, చేయలేడో చెపితే నాకు అభ్యంతరం లేదు కాని, అది మాత్రం పర్టినెంట్ కాదండీ.

శ్రీ కె. విద్యాధరరావు:- తమరు మా రెస్క్యూకి రావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆయన చెప్పితే మంచిదే కాని ... ఐ కాంట్ హెల్ప్ -

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- సార్, చాల మంది, మంత్రిగారు అష్టావధానం చేస్తారని కాంప్లిమెంట్స్ చేస్తున్నారు. కాని వారు రెస్పాండ్ కావడం లేదు. వారిని తిరుపతి దేవస్థానానికైనా పంపితే బాగుంటుంది, ఇక్కడ చెప్పలేని పరిస్థితి ఉంటే కనీసం అక్కడైనా చెప్పి ప్రజల్ని రంజింపచేసినట్లు అవుతుంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఇద్దరం కలిసి అక్కడికి పోయి వస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఈ దేవాలయంలో సమాధానం చెప్పమనండి. అక్కడ ఏమి కోరికలు కోరుతారో మాకు తెలియదు కాని, మేము ఇక్కడ కోరిన దానికి సమాధానం చెప్పమనండి. సమాధానం చెప్పలేనివాడు కోరిక కోరడానికి ఆయనకు హక్కు ఏమి ఉంటుందండీ? అదీ గాక, ఈ ప్రభుత్వం షెడ్యూల్ కులాల వారికి, షెడ్యూల్ తెగల వారికి, వెనుకబడిన కులాల వారికి లా ఆఫీసర్స్ నియామకాల్లో రిజర్వేషన్ ఇచ్చే ఉద్దేశం లేనట్లు ప్రభుత్వ మౌనం బట్టి స్పష్టంగా అర్థమవుతుంది. This Government is avoiding the answer interntionally because they are not intending to give them reservations in the appointments.

## గనులు, భూగర్భ శాఖామంత్రి ప్రకటన:
## విజయా బ్యాంకును మోసం చేసినట్లు వచ్చిన ఆరోపణలపైన

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జానకీరాంగారు, ప్లీజ్ మేక్ ఏ స్టేట్‌మెంట్.

శ్రీ ఎం. జానకీరాం:– అధ్యక్షా..... నేను నగరంలో.....

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, మీరు రూల్ 284 క్రింద మంత్రిగారు స్టేట్‌మెంట్ చేయడానికి అవకాశం ఇస్తే మాకేమి అభ్యంతరం లేదు, కాని మేము రూల్ 304 క్రింద ఇస్తే, ఈ రోజు పోస్టు చేస్తాము అన్నారు. మీరు 304 ఇవ్వకుండా, 284 రూల్ క్రింద మంత్రిగారు స్టేట్‌మెంట్ చేయడానికి అనుమతిస్తే మాకు అభ్యంతరం లేదు. కాని, స్టేట్‌మెంట్ చేశాక, చర్చించే అవకాశం రూల్స్‌లో లేదని చెప్పి మాకు అవకాశం లేకుండా చేయవద్దు. Let the Hon'ble Chair allow the Hon'ble Member to take advantage of it.

Sri M. Janakiram:- I don't want to avoid anything.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– రూల్ 304 క్రింద ఈ రోజు వస్తుందని ఆనాడు స్పీకర్‌గారు అనౌన్స్ చేశారు. అనౌన్స్ చేసిన తరువాత లేకపోవడం ఏమిటి? మరి స్పీకర్ కార్యాలయమే తప్పు ప్రకటన చేసి, తప్పుడు సమాచారం ఇస్తే మేము ఎక్కడికి పోవాలి అధ్యక్షా?

Mr. Deputy Speaker:- If necessary, you will have that also.

Sri Ch. Vidyasagar Rao:- Sir, he went on record that it will be posted today, but it is no posted today. ఇంత ప్రధానమైన సమస్యను మీరు సీరియస్‌గా తీసుకోకపోతే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ విషయం నాకు తెలియదు. స్పీకర్‌గార్ని సంప్రదించి చెబుతాను. లేకపోతే మీరు చెప్పగానే ఛాంబర్స్‌లో కలిసికొని మాట్లాడుతాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఇట్ ఈజ్ ఏ ప్రివిలేజ్ క్వశ్చన్. స్పీకర్ కార్యాలయం వారే ఈ విధంగా చేస్తే, మేము ఏ ప్రివిలేజ్ పెట్టుకోవాలి? ఎక్కడికి పోవాలి? మాకు అర్థం కావడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కార్యాలయం వారు చేశారా లేక స్పీకర్‌గారు చేశారా...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– కార్యాలయం కాదు సార్, స్పీకర్‌గారే అనౌన్స్ చేశారు. స్పీకర్‌గారికి మేము ఆపాదించదలుచుకోలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బిజినెస్ అడ్జెస్ట్‌మెంట్ కోసం స్పీకరుగారు ఈ డైరక్షన్ ఇచ్చి ఉంటారు. స్పీకర్‌గారు మీకు క్లారిఫై చేస్తారు. లేకపోతే నేను వారిని కనుక్కొని చెప్పుతాను.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూరు):– అధ్యక్షా, 18వ తేదీన చర్చకు వచ్చేటట్లు వారు పోస్టు చేశారు. మీరు దానిని అవాయిడ్ చేయకండి సార్. దయచేసి మీరు ఆలోచించండి. ప్లీజ్ క్యారి ఆన్ ది స్పీకర్స్ ప్రామిస్ టు అజ్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఐ విల్ ఫైన్డ్ అవుట్ ఫ్రమ్ ది స్పీకర్.

శ్రీ ఎన్.టి. రామారావు:– ఇప్పుడు మాకు అవకాశం కావాలండీ. మేము చర్చించ డానికి వీలు లేదు, ఒక్క స్టేట్‌మెంట్ చదివనిస్తాం అంటే ఎట్లా ఒప్పుకొంటాం సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– యూ విల్ హేవ్ యూన్ అపర్చునిటీ.

శ్రీ ఎన్.టి. రామారావు:– స్టేట్‌మెంట్ చదువవచ్చు. కాని దాని మీద చర్చించే అవకాశం మాకు కల్పించాలి అని మీకు చెబుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– స్టేట్‌మెంట్ ఇచ్చినంత మాత్రాన మీ 304 రద్దు చేసినట్లు కాదండీ. అది రద్దు కాదు.

శ్రీ ఎం. జానకీరాం:– అధ్యక్షా, నేను నగరంలో లేని సమయంలో అనేక ఆరోపణలు పత్రికలలో రావడం, ఆ పత్రికలలో వచ్చిన దానిని ఆధారంగా చేసుకొని, గౌరవ ప్రతిపక్షనాయకులు అందరూ అసెంబ్లీలో ప్రతి రోజూ లేవనెత్తడం జరిగింది. నేను స్పీకరుగారి అనుమతి తీసుకొనే బయటకు వెళ్లి ఉన్నాను కాని, అబ్‌స్కాండ్ అవుతున్నట్లు తప్పించుకొని తిరుగుతున్నట్లుగా అనేకమైన స్టేట్‌మెంట్లు పత్రికలలో రావడంకూడ జరిగింది. 10.20
కాబట్టి ఆ విధంగా ఒక రాజకీయనాయకుడికి ఏ రకమైన పబ్లిసిటీ, అది పాజిటివ్ కావచ్చు, ఉ. నెగటివ్‌కావచ్చు, అయినా ఫరవాలేదు. This negative publicity was more intensified. This helps a politician to grow. I am a small Minister in the Government holding the portfolio of Mines and Geology. If I can catch the headlines of newspapers every day for a week, I should be happy for it. This negative publicity can also be turned into a positive publicity. I am very grateful to those people who have given me this publicity. I must also thank my friends who came to my rescue when I was not in the House. I profusely thank the opposition leaders for giving me this kind of status for which I am grateful. It has generated lot of heat. I would like to make a statement clarifying things to the Members of Legislature here, to the outside world and to every one. That is why, I would like to make this statement. అయితే వాస్తవాలు చెప్పె ముందు, నేను ఒక విషయం చెబుతాను అధ్యక్షా, ఈ వ్యవహారము ఆరు సంవత్సరాల క్రిందట జరిగింది. ఆ కంపెనీని

నేను అమ్మేసి 2 1/2 సంవత్సరాలు అయింది. యిది ఎలా వుందంటే - I want to tell you one thing. It is like asking me that you have not treated well the divorced wife. విడాకులు ఇచ్చిన భార్యను "నీవు సరిగా చేయలేదు, గిల్లావు, కొట్టావు" అన్నట్లుగా ఉంది. నేను ఆ కంపెనీను రన్ చేయలేక, ఆ కంపెనీ ప్రాబ్లెమ్స్‌లో పడినపుడు ఒక ఎన్.ఐ.ఆర్.కు రెండు కోట్ల రూ.లకు రెండున్నర సంవత్సరాల క్రితం కొన్నటువంటి సందర్భంలో, ఇప్పుడు - మరి ఏ రాజకీయ మోటివ్స్ ఏమో నా అర్థం కాదు గాని - ఈ విధంగా చర్చకు తీసుకొని వచ్చి, నన్ను అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు అని నా అభిప్రాయం అధ్యక్షా.

The Company was started in the year 1970. I have not started it. It was started by an outsider and it became sick in the year, 1985. For one year, I was keeping quiet because Congress was not in active politics and the Hon'ble Opposition Leader was the Chief Minister. In 1983, a friend came to me and said that it is very good unit and with your contacts let us revive this unit. I said నాకు వ్యాపార అనుభవం లేదు. 1972లో జై ఆంధ్ర ఉద్యమం నుంచి 1986 వరకు వ్యాపార అనుభవం లేని నేను ఆ కంపెనీలో చేరి దానిని పైకి తీసుకురావడానికి ప్రయత్నం చేశాను. 1986లో నేను డైరెక్టరుగా చేరి 2 సంవత్సరాలలో 2 కోట్ల టర్నోవరు నుంచి 16 కోట్ల టర్నోవరు వరకు తీసుకువచ్చాను. We have exported material worth Rs. 10 crores in one year and we got the best exporter of South India award also. అయితే ఈ దేశంలో వున్నటువంటి అందరు పారిశ్రామికవేత్తలకు, వ్యాపారస్థులకు వచ్చిన సమస్యలే దీనికి వచ్చాయి అధ్యక్షా. సంవత్సరం రోజులు మూతబడి వున్న ఒక ఫ్యాక్టరీని తెరిచి, 5-6 నెలలు కూడ కాకముందే ఇన్‌కం టాక్సు దాడులు జరిగాయి. సిక్ కంపనీ మీద దాడులు ఏమిటయ్యా అంటే ఇవి రొటీన్‌గా జరిగే దాడులు అన్నారు. ఒక సంవత్సరం తర్వాత మద్రాసులో ఫంక్షను పెట్టి బెస్ట్ ఎక్స్‌పోర్టర్ ఆఫ్ సౌత్ ఇండియా అవార్డు యిచ్చిన కొద్ది రోజుల తరువాత డి.ఆర్.ఐ. రైడ్సు జరిగాయి. It was a big harassment, a mental harassment, which even my enemies should not go through. I am sure, all the businessmen in the country are going through such conditions. I will just quote you one example as to how this harassment is there for a businessman, who is a taxpayer. I was in the factory. One day, one small Factories Inspector came and said that the factory is not constructed as per the Rules and I want to arrest the Managing Director, whereas the factory was constructed in the year 1972. Every Rule in this country aims at the Chairman and the Managing Director, whether he is involved or not. I said that the factory was constructed 20 years back and what

were you doing all these years. He said that people were seeing us then and now you are not seeing us. This is the condition in the country as a whole. A small Sales Tax Inspector comes and says I will arrest you, an Excise Inspector comes and says I will arrest you. Even if the P.F. is not paid within seven days, you will be arrested. That is the condition. These are the Rules that are being implemented in this country. That is the reason why only 18 per cent of industries are running well in this country and 72 per cent are either sick or running in losses. This is the Governmental policy. This is the kind of situation I was going through, but I have done with all enthusiasm. Of course, I do not know the rules and regulations and, therefore, we have engaged the professionals. Let me also tell you that when I used to go abroad, I used to sign the cheques and all the papers for them. This is a limited company and it is scrutinised by professionals, bankers and the officials. Of course, I have the vicarious responsibility to all the things that have happened but I don't have any personal responsibility as to what happened there. There are people who do not even see the company. In such circumstances, I was disgusted. By that time, the bank, which was financing us, got into problems like we get into trouble in politics. They delayed all our advances. 6,000 tonnes of material was exported, but till today no export incentive was received, which amounts to Rs. 9 crores. I have supplied material to the Electricity Boards of Andhra Pradesh, Maharashtra, Karnataka, Kerala and Orissa. The Andhra Pradesh Board alone has to pay an amount of Rs. 2 crores to this Company even today. I would like to ask the Hon'ble Members, whether they will make them pay this money to this Company. An amount of Rs. 15 crores has to come from the market from the people. There is no interest paid for the amount due from the Government.

Sri P. Nageshswar Rao:- They are running the Government. How can we make them pay?

Sri M. Janakiram:- I am telling as an industrialist. An amount of Rs. 15 crores are due from the Departments of Government to whom the material has been supplied. They do not pay the interest. These Government Departments take six months, even four years to pay the amounts. We have supplied the material in 1981 to Orissa and as on today, they did not pay. That is the situation we are facing. But, the bank goes on adding the interest every three years. So, the liability has gone up. The politics in the bank did not allow me to work. By February, 1989, I got disgusted and resigned and took up my profession. I have even resigned as the Director before contesting as MLA. After becoming the legislator, the banker suggested a NRI, who would bring the new capital and new technique and revive the unit. On 20th of April, all the assets and liabilities were transferred to that person. This is the memorandum of understanding. I do not have even a rupee shares in the Company. In April, I have transferred this Company.

Sri P. Nageshwar Rao:- In which year?

Sri M. Janakiram:- On 20th April, 1990, I have transferred all the shares to that NRI. who has brought in Rs. 2 crores on the same day. I would like the Hon'ble Members to appreciate, if the company has no potential, why he will invest Rs. 2 crores on the same day of my transferring. The same politics went on in the bank and the bank made the company sick, virtually sick. For a man who brought Rs. 2 crores, they did not give any limits. They did not allow him to function. He has closed down the company and went back disgusted. Afterwards, as a politician, I contested to the Assembly in the year 1978. There were some rivals in those days. These people, some of my enemies, and the Chairman, Vijaya Bank, wanted to foist cases. I have also the proof to say. It is a political vendetta and the politics in the Vijaya Bank, that has brought this Company to this stage. The Executive Director has written a letter to one of the Hon'ble Members of Parliament wishing that the investigation in these cases be pursued. I have got all the documents. I will give the same. This is Chetty verses Chetty. I have got the proof. The company was made a scapegoat. The people who were against me made this. After I handed over the Company, they have asked the investigation to be taken up by the CBI and got it published in the newspapers. Now I have got the FIRs with me. They say in the FIRs that I have defrauded the bank over, Rs. 4 crores, It is utter falsehood. Actually, I have to get Rs. 15 croces in the market for which I have supplied the material. On what basis they could say it is bogus bill discounting? The Vijaya Bank has filed civil suits in Hyderabad for recovery. I have got personal guarantees also. There is first liability and the second liability. Then only my liability would come. Nowhere in the civil suit they have said that we have defrauded the bank. They have stated that they are completely convinced of having securities for the liabilities and we have never denied the liability. These people have alleged that bills worth Rs. two crores were discounted for the material that has not been sent. How can they say this?

(Mr. Speaker in the Chair).

0·30 Because he has not paid. There are other Electricity Boards which have not paid. Why do not you say about them? Have the parties told you that they have not received the material? Just bacause they did not pay the money to the bank in time how do you say that this bill discounting is wrong? With regard to another point which was mentioned in the F.I.R. I want to say that it is false. Even if the allegations have been found to be true it is only a civil liability. I have discounted under the given limit of the bank. In those limits I have not paid the money. If only Rs. 2 crores I have to pay, it is O.K. It is much more than that for which they have filed suit. So this includes his liability. Whether the party pays or not it is the liability of the Company to pay it back.

నేను అప్పు తీసుకున్నాను. అప్పు ఇచ్చిన విజయాబ్యాంకు, తీసుకున్న కంపెనీ, కంపెనీ తరఫున నేను పర్సనల్ గ్యారంటీ ఇచ్చాను కాబట్టి I am liable personally if the money cannot be paid by the owner and the Company. To that extent only. The second thing is they said that I have diverted ten lakh rupees to Nellore. And that is why, these ten lakh rupees have been utilised other than the Company purpose, if I want. దొంగతనం చేయాలనుకుంటే సార్, 10 లక్షల రూపాయలు డ్రాఫ్టు ద్వారా నెల్లూరు తీసుకుపోయి, నేనంత అమాయకుడినా సార్, డ్రాఫ్టు ద్వారా డబ్బు తీసుకుపోయి ఆ డబ్బు దొంగతనం చేయాలనుకున్నానని నా మీద ఎలిగేషన్ పెట్టారు. No. I can take action. There is no proof. This is only to develop -ఉదయగిరి ఫారెస్టు ఏరియా. అక్కడ రేకులు తయారుచేసే ఇండస్ట్రి డెవలప్ చేయడానికి It is a sick Company and nobody takes cheques. We have to send drafts for them for material supply. When a Company becomes sick you must understand that nobody accepts cheques. Whether it is DD or Cash, the same is the thing. You have to revive the Company with confidence in the market. The third thing is stocks. I am giving answer. స్టాక్స్ అనేవి నేను ఎగ్జాగరేట్ చేసి డబ్బులు తీసుకున్నాను అని చెప్పినారు. స్టాక్స్ పర్మినెంట్‌గా వుండేవి కావు. ప్రతి బ్యాంకు 15 రోజుల కొకసారి వచ్చి స్టాక్స్ తనిఖీ చేసుకొని డబ్బు రిలీజ్ చేస్తారు గానీ తరువాత stocks are never standard. Stocks can be exported next day, next minute or next hour. So, stock is not a constant one. If anybody knows business they will know that this is not. At any given time it will be more or less and it is a raw-material stock. It is finished goods stocks. It is stock lying in the process also. All these things are there. In the D.R.I. case today one newspaper has made a big headline that it is Exim stock. I am telling you, Sir, that D.R.I. people have raided our Company and they have levied penalties for which we have got stay from the Tribunal. There are many people in this House who have to pay Income Tax, who have to pay Sales Tax, who have to pay Excise Tax and they are pursuing in different Courts. What is wrong in it? I have got a stay from the Tribunal for the penalties levied and I will fight it out.

If any moral turpitude is there let them prove in a Court of law and then only the issue of a Minister resigning arises. Sir, on the floor of this House, it has been alleged that I have been arrested and that I am absconding. What is all this? How can a Minister be arrested without your permission or without the permission of the Chief Minister? Does it not amount to telling lies here? Sir, I would like to ask why do they assassinate my character? Why are they so uncharitable to me? What have I done to them?

As a Minister, If I have done anything మమ్ముటలను నీలదీసి అడగండి. I am prepared to answer. In my previous life when I have done business there may be some defaults and there may be some mistakes. Law is there. Law will take its own course. But, there is no need for this House to discuss the business dealings of my previous life.

Sir,.in Indian mythology Valmiki is being respected even today. Even if I would have done a mistake law will take its own course. Phoolan Devi was allowed to contest the elections. Why? Unless it is proved in a Court of Law how can they say that I am guilty?

Day in and day out they will ask the Prime Minister to resign. They will ask the Chief Minister to resign. They will ask the Ministers to resign. Sir, I am asking my friend, XXX whether XXX Chief Minister of Uttar Pradesh has been alleged as C.I.A. Secretary, is going to resign? XXX has said in Madhya Pradesh.

(Interruptions)

Sir, what is this? They can make allegations against me. But, I cannot make allegations. Sir, they are dancing to the time of my enemies outside.

(Interruptions)

(Pointing at the Opposition Benches) You are only trying to malign me. You are trying to malign my party. You are trying to malign my leader.

(Interruptions)

Mr. Speaker:- Not to take any names.

Sri M. Janakiram:- Sir, otherwise, what business they have got to say that I have been arrested?

Mr. Speaker:- I am expunging the names.

Sri M. Janakiram:- Sir, cannot my relatives and friends do business in this country? I am asking. XXX అనే ఒక హోటల్ ఓనర్ వున్నాడు. ఆ XXX ఈ బిజినెస్ చేశారు. ఆయన, ఈయన కలిసి The Hon'ble XXX gave him permision to run canteen in New Delhi. He happens to be my friend. He is from Gudivada. He may be thinking that he belongs to our caste. That is why, he is indulging in scathing attacks. Sir, I am telling you that he is a friend of mine.

---

XXX Expunged as ordered by the Chair.

Another thing is XXX name has been brought. XXX XXX is a Pakistan repatriate. He is in no way related to me. He is a doctor.

Mr. Speaker:- Leave all these things. You defend your case.

Sri M. Janakiram- No, Sir. Why I have been telling is that the names of all these people have been tarnished. Sir, they have created an atmosphere where I cannot have relatives and I cannot have friends. People are afraid to come near me. What is their aim? I am asking.

(Interruptions)

Mr. Speaker:- I am expunging the names.

Sri M. Janakiram:- If it is not political why all this has been brought? They can bring what has appeared in the Press. They said: "This year from NABARD you have taken Rs.20 crores loan." Who have taken? Sir, you know very well that NABARD or IMF or World Bank do not give loans directly to the parties. They are only refinancing agencies. If my Hon'ble friend does not know what is business he has no business to make such tarnishing statements saying that 'I have got information, Sir, that he has been arrested by CBI people'. That is what he said on the floor of the House. Sir, it passes beyond my conprehension why he has been making such uncharitable comments. I have not done anything like that against him. Sir, as an MLA or as a Minister if I have done anything wrong let them pin-point. The Hon'ble Leader of the Opposion has said: 'He has no business to continue in the Cabinet'. Sir, I am asking that when a man in his party was caught with bombs by his own Police he was made Minister in his own Cabinet. What an irony? I am not responsible for all that has been said. Law will take its own course. I request the Hon'ble Members of this House not to indulge in such things. ఏమండీ, విద్యాసాగరరావుగారూ, ఒక లక్ష రూపాయలు అప్పు తీసుకుంటే, అది కూడా యిక్కడ డిస్కస్ చేయాలా? విజయాబ్యాంక్ దగ్గర అప్పు తీసుకున్నాను. దానికి కోర్టులో వేశారు. ఆ కోర్టులో వేసిన డబ్బుకు - The Company and I am liable. If I have to pay I can pay. If I cannot pay I will become insolvent. That is none of the business of this House. Sir, they are only tarnishing my image. They are targeting somebody by using me as a weapon. Let them please do not make these uncharitable comments and inhuman comments. Sir, I am worried about my own children and not about all these people. It is good that they do not read all newspapers like the opposition leaders. Otherwise, how hurt they will be? What they will think of their own father? Have they ever thought of my family members? How they will fell?

---

XXX Expunged as ordered by the Chair.

This is a business transaction that has gone through. Who is there a businessman who does not have cases of Sales-tax, Excise, D.R.I, Customs and what not? This is too much on their part. That is why, I make humble submission to all the Hon'ble Memmbers to close it here. I will give all the relevant documents of civil suits in the Courts of D.R.I. and all these things. Everything I will give you. You can persue whatever you want. It is a open book. There is nothing. The only thing is my earlier friends are trying to feed material to them and they are trying to expose me in public.

Sir, at the end, let me tell you that all the media in the world condemned Sanjay Gandhi but he came up like anything. I take inspiration from him.

Mr. Speaker:- Do not mention any name. You defend your case.

Sri. M. Janakiram:- Sir, even Chandrababu Naidu has benefitted by negative publicity. In politics that negative publicity also helps people.

I thank every one and I leave it to the Hon'ble Members. Finally, I totally deny whatever allegations they have made and I request all news media to take a note of this. Sir, the newspapers have written about the D.R.I case. They have written only upto the extent that I have been fined.. But, they have not written about what orders I have got from the Tribunal staying the orders. They have not written. Why? That means it is only intentional. It is only commercial that people are trying to do their part. If that is the case, then everybody is guilty. The intention is 'If we do not raise what people will think'. What is this? This is a personal matter. This is nothing to do with the State Government. During my tenure as Minister I have not misused my position to do any business. పదేండ్లనాటి సంగతులు తవ్వి, ఇప్పుడు రాజకీయంగా నన్ను అప్రతిష్టపాలు చేయడానికి రాజకీయ దురుద్దేశ్యం చేయడం మంచిది కాదని సభ్యులందరికి చేతులెత్తి మొక్కుతున్నాను. ఇక్కడితో, ఈ విషయాన్ని క్లోజ్ చేయమని తమ ద్వారా వారందరిని ప్రార్థిస్తున్నాను.

40 మిస్టర్ స్పీకర్:- నా విద్యాసాగరరావుగారు అడుగుతున్నారు, 304 ఎడ్మిట్ చేస్తారా అని, మీరు ఇంతకుముందు ఏదో అడుగుతుండిరి, స్పీకర్‌గారు పంపించారని, 304 నేను అడ్మిట్ చేసిన మాట వాస్తవమే. దాని పోస్టింగు కొరకు నేను ఉంది అని చెప్పినాను, చెబుతూ, మీరు నిన్న అడిగారు, ఎందుకు 304 తొందరగా చేస్తారని, మినిష్టర్ లేడు, నిన్న లెటర్ వచ్చింది - తరువాత మీతో మాట్లాడి స్టేట్‌మెంటు అయితే, నిన్న కూడా మాట్లాడాను. నేను అడిగాను.....

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఈవాళ 18వ తారీఖు అండి. మేము అడిగాము సర్, 304 ఇచ్చాము, మాతో 18 అని చెప్పారు సర్, మీరు రికార్డులు చూడండి. మేము ఛెయిర్ అథారిటీని క్వశ్చన్ చేయడంలేదు సర్. మిమ్మల్ని అపార్థం చేసుకునే సమస్యే లేదండి.

మిస్టర్ స్పీకర్:- లెట్ మి టెల్. నేను 18న చేస్తానండి. మీళ్లే ఒకటి అడుగుతూ, వారు లేరు, నేను స్టేటుమెంటు ఇప్పించిన తరువాత వారు 21న ఆయన ఉండేటట్లు ఉంది, ఎక్స్‌టెన్షన్ వచ్చింది. బోత్ ఆఫ్ దెమ్ దేర్. నేను చెప్పాను అడగండి, విద్యాసాగర రావుగారు,

శ్రీ పి. నాగేశ్వరరావు:- అది కాదు సర్. ఇంత పెద్ద స్టేట్‌మెంటు ఇచ్చిన తరువాత, మరి రికార్డు చేసింది అంతా మాకు టైప్ చేయించి ఇప్పిస్తే, మేము ఏద్కైనా అడగడానికి అవకాసం ఉంటుంది సర్. లేకపోతే, మాకు అవకాశం ఇవ్వండి. మేము క్లారిఫికేషన్సు అడుగుతాము. ఎందుకంటే ఆయన క్లారిటీ కావాలని అడుగుతున్నారు. We have got every right to elicit some more information.

మిస్టర్ స్పీకర్:- వన్ మినిట్, మీకు ఇస్తున్నాను. యు హియర్ మి ఫస్టు, ఐ విల్ క్లారిఫై ఇట్. ఇట్ డజంట్ మేటర్. ఇన్ కంటిన్యూయేషన్ ఆఫ్ మై లెటర్ అన్న దాని మీద, లీవ్ ఆఫ్ ఆబ్సెన్స్.....

(అంతరాయం)

ఇంపార్టెంట్ సబ్జెక్టు. ప్లీజ్ హియర్ ఇట్. 17 నుంచి, మీకు చెప్పాను కూడా, 17 నుంచి 19 వరకు ఆయన ఎక్స్‌టెన్షన్ వస్తే, 18న పోస్టు చేసి, కన్‌సెర్న్‌డ్ మెంబర్ లేకుండా బాగుండదు, నేను 21న చేయనా అని అడిగాను. అడిగితే, ఈవెన్ ఆఫ్టర్ అడ్మిటింగ్, అంటే, వాళ్లు ఏమన్నారంటే, స్టేట్‌మెంట్ అన్నా ఇప్పించండి. సర్ అని అన్నారు. దట్ ఈజ్ ది మేటర్. స్టేట్‌మెంట్ అన్నా ఇప్పియ్యండి అని విద్యాసాగరరావుగారు కూడా అన్నారు. అంటే, నేను 21న పోస్టు చేసేటివన్నీ, రీజన్ బీయింగ్ హి వాజ్ నాట్ దేర్. చీఫ్ మినిష్టర్ ఆనాడు లేరు కనుక అని అన్నాను, అంటే, స్టేట్‌మెంట్ అన్నా ఇప్పియ్యండి అని అన్నారు. దేర్‌ఫోర్, స్టేట్‌మెంట్ ఆయన ఇచ్చేందుకు రీజనింగ్ చెబుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- మేము అడిగింది చీఫ్ మినిస్టర్ స్టేట్‌మెంట్ సర్.

Mr. Speaker:- Probably he has come under rule 284, he has a right to give a statement.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:- సర్, మీరు ఇప్పుడు దానిలోకి పోకండి సర్. మేము అడిగినాము, మీరు 18నాడు ఉందని చెప్పినారు. మీనుంచి మాకు - మరేమీ కాదు,

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సర్, మీరు ఇప్పుడు దానిలోకి పోకండి సర్. మేము అడిగినాము, మీరు 18నాడు ఉందని చెప్పినారు. మీ నుంచి మాకు - మరేమీ కాదు, మీరు ఏది చెప్పినా అది మాకు ఒక ఆర్డర్.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఇప్పుడు 284 క్రింద స్టేట్‌మెంటు . . .

(అంతరాయం)

ప్రతి శాసనసభ్యుడికి ఆరోపణ వచ్చినప్పుడు ఆయన స్టేట్‌మెంటు ఇవ్వడానికి అవకాశం ఉంది. దేరీజ్ నో క్వశ్చన్ ఆఫ్ డిస్ప్యూట్ . అన్ దట్. కాని తమరిని మేము ఆ రోజు అడిగింది 304 క్రింద అడ్మిట్ చేయండి అని. లేదంటే, ముఖ్యమంత్రిగారిని వచ్చి స్టేట్ మెంట్ ఇవ్వమనండి. There is an allegation against this Government that this Government is interfering with the C.B.I. enquiry and not allowing C.B.I to enquire - అని పేపర్‌లో వచ్చింది. ముఖ్య మంత్రిగారిని స్టేట్‌మంట్ డిన్నై చేయమనండి. లేకపోతే ముఖ్యమంత్రిగారి ఆఫీసుని డిన్నై చేయమనండి. అది ఏదీ రాలేదు కాబట్టి, ముఖ్యమంత్రి హౌస్‌లోకి వచ్చి స్టేట్‌మెంట్ ఇవ్వాలని చెప్పి మేము అడిగాము. అంతేకాని ... మీరు ఏమన్నారు? 21 దాకా రారు, లెటర్ కూడా పంపారని చెప్పారు. చెప్పిన తరువాత మేము కోరింది ఏమిటంటే, అధ్యక్షా, 304 క్రింద అడ్మిట్ చేయండి. ఎందుకంటే, సి.యం. కూడా క్లారిఫై చేయలేదని చెప్పి 18న సి.యం. చేత స్టేట్‌మెంట్ ఇప్పించమనండి అన్నాము.

మిస్టర్ స్పీకర్:- నాట్ ట్వంటీ ఫస్ట్. 18న. మీరు 21 అంటే, హిజ్ లెటర్ హేజ్ కం టిల్ 19.

శ్రీ కె. విద్యాధరరావు:- కాదు అనలేదు సర్, మీరు, వారు లేరని అన్నారు కాబట్టి సి.యం.తో స్టేట్‌మెంట్ ఇప్పించమనండి, లేదంటే, 304 క్రింద అడ్మిట్ చేయమని అన్నాము. సి.యం. ఇప్పటికి కూడా, వారు 284 క్రింద ఇచ్చిన దాని మీద మేము చర్చించడం బాగుండదు. He has made certain counter allegations that people carrying bombs were made Ministers. Nobody was carrying bombs, who made a Minister. C.M. has to clarify whether C.B.I. has initiated an enquiry and whether this Government is denying the C.B.I. of that enquiry. C.M. has not denied. The Minister clarified his stand. Let the C.M. answer to our allegations.

Mr. Speaker:- You hear me now ... If you want tomorrow or day-after-tomorrow, I will post the same.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, దయచేసి, నేను ఒకటి మనవిచేస్తున్నాను. ఆయన స్టేట్‌మెంట్ మీద డిస్కషన్‌కు అవకాశం లేదు. కాని హి హేజ్ మేడ్ అలిగేషన్స్. కాబట్టి మాకు కార్లిఫై చేసుకునే అవకాశం ఉంది. అదే కాకుండా, రెండోది, 304 క్రింద మేము ఇచ్చాము, మీరు ఈవాళ పోస్టు చేస్తామన్నారు; సి.యం. వచ్చి స్టేట్‌మెంట్ ఇవ్వాల్సిన అవసరం ఇప్పటికి ఉంది. ఆయన క్లారిఫికేషన్ సరిపోలేదు. C.M. should clarify. ఎందుకంటే, ఈ నిముషం వరకు కూడా మేము హెచ్చరించి, లీడ్ ఇచ్చినప్పుడు కూడా, సి.యం. డిన్నై చేయలేదు; సి.యం. ఆఫీసు కూడా డిన్నై చేయలేదు. మేము అడిగాము కూడా, బి.ఎ.సి.లో కూడా, అడిగితే, మేము డిన్నై చేయవలసిన అవసరం లేదు,

అవసరం వచ్చినప్పుడు, మీరు నోటీసు ఇచ్చారు కాబట్టి సమాధానం చెబుతాను అని సి.యం. చెప్పారు. అందుకని అధ్యక్షా, ఈనాడు 304 పోస్టు చేస్తామన్నారు. అడ్మిట్ చేయ్యండి. డిస్కషన్‌కు అవకాశం ఇవ్వండి, సి.యం.ని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. హి హెజ్ టు క్లారిఫై అబౌట్ ది ఎలిగేషన్స్.

మిస్టర్ స్పీకర్:- యు హియర్ మి నౌ, లెట్ మి టెల్, ఇప్పుడు నిన్ననే మనం అడ్మిట్ చేసి, స్టేట్‌మెంట్ వస్తుంది కాబట్టి అడ్మిట్ చేస్తే గవర్నమెంటుకు కూడా, నోటీసు పోవాలి. గవర్నమెంటు రిప్లై ఇచ్చేదానికి ఉండాలి. ఇఫ్ యు వాంట్ టుమారో ఆర్ డే ఆఫ్టర్ టుమారో, ఐ విల్ పోస్ట్ ఇట్.

శ్రీ కె. విద్యాధరరావు:- సర్, ఇవాళ పోస్ట్ చేస్తామని తమరు మాకు మాట ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్:- ఈవాళ పోస్టేమో చేసుకున్నాను. వారికి నోటీసులు నిజంగానే, నిన్న రాత్రి పోతే, అందలేదు. దేర్‌ఫోర్, మీ దగ్గరకు అందలేదని....

శ్రీ కె. విద్యాధరరావు:- దయచేసి వినండి సర్, వారు స్టేట్‌మెంటు ఇవ్వాళ వచ్చి, మా ఎలిగేషన్స్ ఏమిటో చెప్పుకునే అవకాశం లేకుండా, ఈవాళ మీరు పోస్టు చేస్తే, ఒక రోజు ఆయన అన్నాడు, అనవసరంగా పబ్లిసిటీ .....

(అంతరాయం)

Sri P. Nageswara Rao:- The Minister has gone on record that they are ready for discussion. సర్, దే ఆర్ రెడీ ఫర్ డిస్కషన్. ఇందాక చెప్పారండి, ఇంత పెద్ద స్టేట్‌మెంటు వచ్చిన తరువాత మా 304 పర్పస్ సర్వే కాదు. సర్, అన్యాయం మాకు జరిగింది.

మిస్టర్ స్పీకర్:- గవర్నమెంటు నుంచి అయితే రెస్పాన్సు వచ్చేందుకు నోటీసు పోవలెనా, వద్దా అని అడుగుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సర్, రూల్సు మీకు నేను చెప్పాల్సినంతగా ఫాలో కాలేదు సర్, ఈవెన్ దెన్, యు హావ్ గాన్ ఆన్ రికార్డ్స్ దట్ ఇట్ విల్ బి పోస్టెడ్ టుడే సర్. మాకు సంబంధించినంతవరకు, మేము తయారై వచ్చామండి. వారు కూడా రెడీ అని చెప్పారండీ.

మిస్టర్ స్పీకర్:- ఎవరు చెప్పారు రెడీ అని?

శ్రీ పి. నాగేశ్వరరావు:- మినిష్టరుగారు చెప్పారండి, ఆయన స్టేట్‌మెంట్ ఇస్తాము, ఐ యాం రెడీ ఫర్ డిస్కషన్ అన్నారండి.

మిస్టర్. స్పీకర్:- నో, నో. డిస్కషన్‌కు ఆయనే ఇచ్చినా, విద్యాధరరావుగారు చెప్పింది రైట్. ఆయన స్టేట్‌మెంట్ మీద యు కెనాట్ డిస్కస్.

శ్రీ కె. విద్యాదరరావు:– ఆయన స్టేట్‌మెంటు మీదు డిస్కస్ చేయాలని కాదు సర్. 304 మీద ఈవాళ మీరు అవకాశం ఇస్తామని స్పష్టంగా చెప్పారు.

మిస్టర్ స్పీకర్:– యు ఆర్ నాట్ హియరింగ్ మి. 304 ఈవాళ ఇస్తామంటే, ఆయన ఉండకుండా, ఇద్దరు ఉండకుండా, బాగుండదు కనుక నేను విద్యాధరావుగారికి చెప్పాను, స్టేట్‌మెంట్ ఉంటుంది, 21వ అని మళ్ళీ చెప్పాను సర్.

శ్రీ కె. విద్యాధరరావు:– దేరీజ్ ఏన్ ఎలిగేషన్ ఎగెనెస్ట్ ది గవర్నమెంటు ఇక్కడ చెప్పాము, మేము, బి.ఎ.సి.లో కూడా చెప్పాము. చీఫ్ మినిస్టర్ క్లియర్ చేశారు, మీరు స్టేట్‌మెంట్ ఇవ్వాలని అడిగితే, చంద్రబాబు, నేను, విద్యాసాగర్, అందరం అడిగితే, he said that he will not make a statement, he will only answer when 304 is posted. మీరు ఈ హౌస్‌లో రూలింగ్ ఇచ్చారు. ఇట్ విల్ బి పోస్టెడ్ ఆన్ 18. లెట్ ది చీఫ్ మినిష్టర్ కార్లిఫై నౌ.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మీరు నేను చెప్పింది ఫాలో కాలేదు. వెన్ ఐ ఆస్క్‌డ్ వన్ ఆఫ్ ది మెంబర్స్, రేపు ఆయన ఉండడండి, స్టేట్‌మెంటు ఇప్పింయ్యండి, స్టేట్‌మెంట్ ఇప్పించినాక మళ్ళా పోస్టు చేయమని చెప్పారు అని చెబుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– విద్యాసాగర్ అడిగాడు, నేను అడిగినాను, మేము అడిగింది చీఫ్ మినిష్టర్ స్టేట్‌మెంట్ సర్?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– దీనిలో ఒకటి నేను మీకు మనవి చేస్తున్నాను. 304లో మీరు ఏ నిర్ణయం తీసుకున్నా, మీరు 18 నాడు పోస్టు చేస్తానని శాసనసభలో అఫీషియల్‌గా ఎనౌన్స్ చేసినారు. దాని తరువాత, మీరు వారితో మాట్లాడినారు, మాతోను, మాట్లాడినారు. యాజ్ వుయ్ హావ్ ది రైట్, వుయ్ రిక్వెస్ట్ యు – మీరు మళ్ళా ఏమి చేస్తారో, వుయ్ విల్ ఎబైడ్ బై ది డెసిషన్. That is not a subject for discusion. పాయింట్ నెం. 1: గౌరవనీయులు మాదాల జానకిరాంగారు చాలా విషయాలు మాట్లాడినారు సర్. వారు వ్యక్తిగతంగా మా పేర్లు తీసుకుని, వారిని ఏదో హ్యుమిలియేట్ చేయడానికి, లేక రాజకీయంగా లబ్ధి పొందడానికి మేము ఏదో చేశామన్నారు సర్, ఒకవేళ మంత్రిగారు వ్యక్తిగతంగా, యాజ్ ఏన్ ఇండివిడ్యుయల్.....

మిస్టర్ స్పీకర్:– వన్ మినిట్ – ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్స్ .....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సర్, మంత్రిగారు చాలా ఉద్రేకంగా, చాలా బాధ పడుతూ స్టేట్‌మెంట్ ఇచ్చినారు. ఒక కొలిగ్‌గా, ఒక తోటి శాసనసభ్యునిగా నాకు కూడా వ్యక్తిగతంగా అసలు ఏమీ లేదు సర్. అంతేకాదు, మంత్రిగారు మాట్లాడుతూ, వాళ్ళ కుటుంబ సభ్యులు కాని వాళ్ళ పిల్లలు కాని నా పరిస్థితే ఉంటుందనే భావన వ్యక్తపరుస్తున్నారు,

దానికి నా సంపూర్ణమైన బాధ వ్యక్తపరుస్తున్నాను. I wish that Hon'ble Minister will come out in flying colours, Sir. అంతేకాక, మంత్రిగారు ఒక విషయం అన్నారు, వాళ్ళు అరెస్టు అయినారని, అబ్‌స్కాండింగులో ఉన్నారని, బట్ దే వర్ ఎక్స్‌పంజ్డ్ బై ఆనరబుల్ స్పీకర్ సర్· సర్, రెండోది, మంత్రిగారు స్టేట్‌మెంట్ చేస్తూ వారు వ్యక్తిగతంగా తీసుకున్నట్లుగా ప్రధానంగా మెన్షన్ చేయడం జరిగింది· అసలు మంత్రిగారికి నాకు పరిచయం వారు ఎం·ఎల్·ఎ· అయిన తరువాతనే; మంత్రి అయిన తరువాతనే· లేకపోతే, వారి నియోజకవర్గం కాని, వారి గురించి కాని, నాకు సంబంధం లేదు· ఇది కేవలం పత్రికల్లో వచ్చిన వార్తలే కాకుండా, బెంగుళూరులో సి·బి·సి·ఐ·డి· రూపొందించిన ఆ కేసుల సందర్భంగా మాట్లాడడం జరిగింది· ఒక భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా, వ్యక్తిగత లాభం కోసం, రాజకీయ లబ్ధి పొందడానికో లేదా మంత్రిగారిని, మనసులో వారికి బాధ కలిగించాలనే ప్రవృత్తిలో చేయలేదు· మంత్రిగారు వారు పెటితేనే నాకు తెలియకుండా ఏమో చేశారన్నారు· 10·5
రాజ్యాంగంలో మిగతా అన్ని అంశాలలో ఎగ్జిక్యూటివ్‌గానీ జుడిషియరీగానీ, మన లెజిస్ ఉ·
లేచర్‌గానీ ఈ మూడు మన రాజ్యాంగపరంగా ఉన్నాయి· రాజ్యాంగబద్ధంగా నీతివంతమయిన పరిపాలన మనము ఇవ్వాలి· దీనిలో వాల్యూ బేస్డ్ పాలిటిక్స్ అనేది మనము ఆలోచించినప్పుడే ఖచ్చితంగా మంత్రిగారు తాము స్వంతంగా, నైతికంగా విషయం కాకుండా ఇది రాజకీయంగా ఈ ప్రభుత్వంలో ఒక మంత్రిగా ఉన్నారు కాబట్టి అటువంటి అపవాదులు వచ్చినప్పుడు వారు వివరణ ఇచ్చి నిర్దోషి అని నిరూపణ చేసుకోవాల్సి ఉంటుంది· మేము కోరుతున్నాము, వ్యక్తిగతంగా వారి మీద ఎలాంటి కక్ష లేదు, మంత్రిగారు అంటున్నారు ఎన్నోసార్లు యిగ్నోరెన్స్‌తో ఎన్నో చేసుండవచ్చు కాని చట్టప్రకారంగా ఇన్నోసెన్స్ ఆర్ ఇగ్నోరెన్స్ దేర్ ఈజ్ నో ఎక్స్‌క్యూజ్ ఇన్ ది లా, అంతేకాకుండా మేము మాట్లాడింది మంత్రిగారి మీద కాకుండా ఎక్కువ ఈ రాష్ట్రం మీద, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మీద సి·బి·ఐ· వాళ్ళు ఈ రాష్ట్రప్రభుత్వానికి ఎన్ని ఉత్తరాలు వ్రాసారు, ఎన్ని ఉత్తరాలు వ్రాస్తే, దానికి రెస్పాన్స్ ఇవ్వకపోతే, వాళ్ళు కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించారు· కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించి మంత్రిగారు ఇవాళ చెప్పిన స్టేట్‌మెంట్ అంతా వారు కోర్టులో వారి ఇన్నోసెన్స్ ప్రూవ్ చేయడం కోసం ఇవన్ని కోర్టులో చెప్పిన విషయాలు· లేక కాన్ఫిడెన్షియల్ స్టేట్‌మెంట్ సి·బి·ఐ· వాళ్ళు రికార్డు చేస్తే చెప్పే విషయాలు ఇవన్నీ వాళ్ళు ఎక్కడయినా చెప్పవచ్చు· మాకు ఏమీ లేదు· ఈ భారతదేశంలో మిగతా చట్టాలు కానివ్వండి నిర్వీర్యంగా ఉన్న వ్యవస్థ కానివ్వండీ మిగతా వ్యవస్థల గురించి వారు చెప్పినారు· అందరూ దొంగలే అయినారు· నేను మాత్రం ఏమీ చేసేది లేదనే విషయం, కాబట్టి అసలు భారతదేశంలో ప్రస్తుతం ఉన్నటువంటి సమాజంలోని ఉన్న దుర్గుణాలన్నీ ఈ వ్యవస్థలోని దుర్గుణాలను వారు చెబుతూ ఏదో డిఫెండ్ చేయడానికి వారు ప్రయత్నించారు· దానికి కూడా వారు యాజ్ ఏ మినిష్టర్ హీ ఈజ్ డూయింగ్, ఐ డోంట్ హోవ్ ఎనీ అబ్జెక్షన్· నేనొకటి మీకు మనవి చేసేది ఏమంటే, రాష్ట్ర ప్రభుత్వం బెంగుళూరు నుంచి సి·బి·ఐ· అధికారులు మూడు కేసులలో యస్·ఆర్·ఇష్యూ చేసి ఒక సెషన్ కోర్టు ముందు కేస్ పెట్టిన తరువాత they wanted to interrogate our Hon'ble Minister. Interrogate చేయాలంటే he has to be arrested. For that .....పర్మిషన్ ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వానికి వ్రాస్తే పర్మిషన్ ఇవ్వలేదు· ఇవ్వకపోతే, వాళ్ళు కేంద్రప్రభుత్వానికి వెళ్ళారు·

ఎందుకు ఇవ్వలేదు? దీనికి కారణాలు ఏమిటి? వారి యొక్క కరెస్పాండెన్స్ ఏమి? మీరు పర్మిషన్ ఇవ్వకపోవడానికి బలమైన కారణాలు ఏమిటో ప్రభుత్వం చెప్పాలి. ప్రభుత్వం తీసుకోవాలి అని ఇప్పుడు మేము చేసిన పొరపాటు ఏదో మేము వ్యక్తిగతంగా .....

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- ఆయన డిస్కషన్‌లోక వెళుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- నేను ఎలౌ చేసిన దాని మీద చెబుతున్నారు - He is not going into the discussion.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నో, ఐ వాంట్ దట్. జానకీరామ్‌గారు వారి మీద అభియోగాలు మేము మోపినామని వ్యక్తిగతంగా వారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. దానికి మాకు అభ్యంతరం లేదు. హిస్ స్టేట్‌మెంట్ ఈజ్ వోవర్. వారు వ్యక్తిగతంగా బాధపడితే ఆ బాధను మేము కూడా వ్యక్తపరుస్తాము. వారు ఆ కేసులో ఇరుక్కుపోకుండా బయటికి రావాలనే అభిప్రాయం తోటి శాసనసభ్యుడిగా నేను కూడా కోరుతున్నాను. I want that the State Government should clear now. This entire failure of the State Government amounts that they have protected the Minister. How there can be a confrontation between the CBI authorities and the State Police. This Government ought to have cleared long ago, but it is not that Minister మినిష్టర్‌గారు వాళ్ళు చెప్పిన విషయాలన్ని కోర్ట్ విచారణలో ఉంది. యఫ్.ఐ.ఆర్. ఉంది దాని ప్రకారంగా సి.బి.ఐ. అధికారులు వస్తే, దాని క్రింద స్టేట్‌మెంట్ ఇచ్చుకోమనండి. that is a differenct aspect. What our Government is doing? ఇది ఎక్కడా ఏ రాష్ట్ర ప్రభుత్వంలోనో జరగలేదు. దానికి కారణం మీరు చెప్పండి. ప్రభుత్వం ఇవన్నీ ఫ్యాక్ట్సతో అసలు కరెస్పాండెన్స్‌తో రావాలని నేను మనవిచేస్తున్నాను. కాబట్టి కేవలం నేను మంత్రిగారు రిజైన్ చేయాలన్నది వాల్యూ బేస్డ్ పాలిటిక్స్‌లో, యఫ్.ఐ.ఆర్‌లో ఉన్నంత మాత్రాన వారు చెప్పారు, ఆ ప్రభుత్వంలో ఆ మంత్రి ఉన్నారు, ఈ ప్రభుత్వంలో ఈ మంత్రి ఉన్నారని, మంత్రుల సమస్య కాదు, కేస్ ఉన్నప్పుడు కేస్‌ల మీద వీరిని అరెస్టు చేయడానికోసం వాళ్ళు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వ్రాసినప్పుడు ఖచ్చితంగా ఆ ప్రభుత్వం జవాబు ఇవ్వవలసి ఉంటుంది. మోరల్‌గా, ఖచ్చితంగా he has to resign. Not only against the State Government, responsibility must be fixed against all the officials concerned.

Mr. Speaker:- You can not demand.

Sri Ch. Vidyasagar Rao:- I can demand. I have got a right. All the officials concerned must be pointed out. Responsibility should be fixed against them and the Government must also resign on this aspect.

మిస్టర్ స్పీకర్:– మీరు పేపర్లలో వచ్చినది, నన్ను నా మీద వచ్చింది చెప్పాను. అది అయిపోయింది. పత్రికలలో వచ్చిన దాని మీద మీరు రిజైన్ అనకుండా ఈ కేస్ ఏమైంది అనాలి. Now, what do you want? Do you want to have discussion on this?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మీరు పదే పదే పత్రికా స్వాతంత్ర్యం గురించి కించ పరిచే విధానంగా మాట్లాడం సరిఅయిన పద్ధతి కాదు అని గౌరవప్రదంగా మనవిచేస్తున్నాను. ఈ గాలరీ ఎందుకు ఇక్కడ పెట్టాం సార్ (ప్రెస్ గాలరీ వైపు చేయిచూపించి).

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు మీరు 304ని వేసోక్కని .....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– 304 కాదు సార్. You have allowed a lengthy statement of the Hon'ble Minister. నేను ప్రభుత్వాన్ని అడుగు తున్నాను, ఈ సందర్భంలో. గవర్నమెంట్ అఫీషియల్స్‌కి మీరు రెస్పాన్సిబిలిటీ ఫిక్స్–అప్ చేయండి – అండ్ ది ఫేల్యూర్ ఆఫ్‌ది గవర్నమెంట్ – తప్పకుండా రిజైన్ చేయాలి.

(అంతరాయం)

నేను స్పీకర్‌గారు ఆదేశించి కూర్చోమంటే కూర్చుంటాను.

మిస్టర్ స్పీకర్:– సమయం కేటాయించాను, చెప్పేది చెప్పండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– బెంగళూరు సి.బి.ఐ. అథారిటీస్ రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తరాలు వ్రాసిన మాట వాస్తవమా? ఆ లెటర్స్ కరెస్పాన్‌డెన్స్‌కి జవాబు ఇవ్వని కారణాలను వారు కూడనాట్ ఇన్‌టారాగేట్ మాదాల జానకీరాంగారు, దీని వల్ల కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:– మీరు అది చెప్పి యూ ఆర్ గోయింగ్ ఏ డిస్‌కషన్ ఆన్ ది స్టేట్ మెంట్. మీరు అనేది వారు ఏమి ఇచ్చినా. You want to say that Government should respond on all these things.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– దీనికి సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదు, ప్రభుత్వం తరఫున ఇన్ని వచ్చాయి కాబట్టి ప్రభుత్వ స్టేట్‌మెంట్‌లో రావాలి. ఇది ప్రజా స్వామ్యమా, ఇంకేమన్నానా? ఇది వ్యక్తిగతమయిన విషయం కాదు, మీ వ్యక్తిగతం, నా వ్యక్తిగతం కాదు, పార్టీ వర్‌కర్స్‌గానీ, వారు ఎవరున్నాగానీ రిజైన్ డెఫినెట్‌లీ, నాకు చెప్పమనండీ if I am there or my party workers are there, they would have resigned. I will find by that. That is the value based politics. If I am involved in any case I will go out of this and resume my practice.

శ్రీ యన్.టి. రామారావు:- అధ్యక్షా, ఇది ముఖ్యంగా మాదాల జానకీరాంగారికి సంబంధం ఏమీ లేదు. ఆయన విషయం మేము మాట్లాడడం లేదు. ఇట్ ఈజ్ ఏ మేటర్ కన్‌సర్న్‌డ్ విత్ ది గవర్నమెంట్. సి.బి.ఐ. ఎంక్వయిరీలో బెంగళూరు సి.బి.ఐ. మూడు యఫ్.ఐ.ఆర్. కోర్టులో దాఖలు చేశారు. దాన్ని ఫర్దర్ ఇన్వెస్టిగేషన్‌కి ఈ ప్రభుత్వాన్ని వారు కోరారు. ఎన్నో సార్లు కోరినా కూడా దాన్ని ఇంతవరకూ కంటిన్యూ చేయవద్దునని అనుమతి ఇవ్వకుండా ఎగవెయ్యడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది అనేది మా ఎలిగేషన్ తప్ప ఇప్పుడు మాదాల జానకీరాంగారు ఏ బిజినెస్ చేశారో, ఆయన తప్పు చేశారో, రైట్ చేశారో అనేది ఏ మాత్రం కూడా మా మనస్సులో లేదని మనవిచేస్తున్నాను. యఫ్.ఐ.ఆర్. రిపోర్ట్‌లో ఉంది, మాది కాదు. It is not our allegation. Open own cash credit - అనే ముసుగులో పటాన్‌చెరువులోని ఏషియన్ బ్రైరూప్ అనే కంపెనీ ఒక కోటి రూపాయలు ఇచ్చారని యఫ్.ఐ.ఆర్.లో అన్నారు, ఇట్ ఈజ్ నాట్ అవర్ అలిగేషన్. మాకు దానికి ఏమీ సంబంధం లేదు.

Mr. Speaker:- Not discussion. Whether I have to allow 304 or whether the Government will come forward to give a statement? These are the two questions. నేను స్టేట్‌మెంట్ మీద డిస్కషన్
10 అలో చేయడం లేదు. వచ్చిన తరువాత ఈ లెటర్ మీద మాట్లాడతాను వాళ్ళతో ప్రయివేటుగా అఫిషియల్‌గా కాదు మీకు వినే ఓపిక ఉండాలి కదా. మాట్లాడిన తరువాత వారు ఏమన్నారంటే స్టేట్‌మెంట్ రావాలి అన్నారు. గవర్నమెంటు ఇస్తానంది.

శ్రీ యన్.టి. రామారావు:- అధ్యక్షా, మొదటి ఎఫ్.ఐ.ఆర్‌లో లేని స్టాకు చూపించి కోటి రూపాయలను రెండో ఎఫ్.ఐ.ఆర్.లో 34 దొంగ బిల్లులు చూపించి ఒక కోటి నలభై నాలుగు లక్షల తొంభైతొమ్మిది వేల రూపాయలు 365 బ్యాంకులు.... ఇది ఎఫ్.ఐ.ఆర్. రిపోర్టులో వచ్చింది. ముఖ్యంగా ఇది ప్రభుత్వానికి సంబంధించిన విషయం ప్రభుత్వం దాచేస్తోంది. ఏ నేరం లేకపోతే వాళ్ళు 1991 జూన్ నుంచి కూడా ఎందుకు సి.బి.ఐ.కి ఇన్‌వెస్టిగేషన్ ఫర్ధర్ కంటిన్యూ చేయవద్దని వారికి అనుమతి ఇవ్వడం లేదని మా ఎలిగేషన్. మాదాల జానకీరామ్ ఆయన మంచి వారా చెడ్డ వారా అన్నది మాకు అనవసరం. వి డిమాండ్ దట్ ద గవర్నమెంట్ షుడ్ కమ్ అవుట్ విత్ ది జడ్జ్‌మెంట్. ఇది ప్రభుత్వం మీద వచ్చిన ఎలిగేషన్ మేముచేసింది కాబట్టి సి.ఎమ్.గారు రావాలి.- We demand the presence of the Chief Minister here. It is an allegation against the Government. They are coming in the way of C.B.I. enquiry. దోషులను కప్పిపుచ్చుతున్నారు. సి.బి.ఐ. ఇంక్వయిరీ చేయించడం లేదని ఎలిగేషన్ మేము పెట్టాము. Let him give a statement.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ప్రభుత్వములో ఉన్నత పదవులలో ఉన్నటు వంటి కొంతమంది పైన ఏదైనా ఎలిగేషన్స్ వచ్చినప్పుడు వాస్తవా వాస్తవాలు ఏమిటని తెలుసుకొనే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుంది. ప్రతి ఒక్కరికి ఉంటుంది మేము గౌరవనీయులైన మాదాల జానకీ రాం పైన సి.బి., సి.ఐ.డి. వాళ్ళ ఇంక్వయిరీ పెట్టారని

ఇది రాష్ట్రప్రభుత్వానికి వ్రాసినా దీనికి సమాధానం లేదు. కేంద్రప్రభుత్వాన్ని అర్థించారని సిబిఐని అర్థించారని వచ్చింది ఆ సిబిఐ కేసు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సమాధానం రాలేదని మేము 304 ఇచ్చాము. సిబిఐ వాళ్ళు కేంద్రప్రభుత్వానికి వ్రాస్తున్నారని చెప్పి వార్త తెలిసిన తరువాత మేము రాష్ట్ర ప్రభుత్వం తనకు తానుగా తన మంత్రివర్గంలో ఉన్న సహచరులపైన ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు తనకుతానుగానే ప్రభుత్వం ఒక ప్రకటన చేసినట్లు ఉంటే ఈ గందరగోళం వచ్చేది కాదు. చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. అయితే మేము 304 ఇచ్చినప్పుడు ఇట్లా ఈ రకమైన ఆరోపణలు రావడం జరిగింది. దీనికి చర్చించమని పట్టు పట్టాము తమరు టైము ఇస్తామని ఈ రోజు టైము ఇచ్చారు. తనపైన వచ్చిన ఆరోపణలు సరిచేసుకోడానికి మంత్రిగారికి అవకాశం ఇచ్చారు. ఇస్తే ఇచ్చారు అందుకు అభ్యంతరం లేదు కాని తమరు వాయిదా వేసిన తరువాత ప్రభుత్వ బాధ్యత వెంటనే స్టేట్‌మెంట్ ద్వారా రావాలి ముందుకు అందుకని తమరి ద్వారా మనవి చేసేది ఏమంటే ప్రభుత్వంతో ప్రకటన ఇప్పించాలి దీని మీద చర్చించడానికి అవకాశం కలిగించాలని తమరి ద్వారా మనవిచేసుకొంటున్నాను. తమ వాగ్దానము మేరకు ఈ 304 నిబంధన క్రింద చర్చ జరిపించాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా నేను కేవలం పాయింట్స్ మాత్రమే మాట్లాడతాను. ఇవి మీ దృష్టికి తీసుకురావాలన్నదే నా ఉద్దేశ్యం. అధ్యక్షా ఈ సిబిఐ వాళ్ళు గౌరవ నీయులైన మాదాల జానకీరాం పై మరి ఎఫ్ఐర్ ఫైల్ చేశారని మూడుసార్లు ఫైల్ చేశారని ఆ తరువాత ప్రభుత్వాన్ని కోరారని పత్రికలలో వచ్చింది. దర్యాప్తుకు అనుమతి కావాలని కోరినారు అధ్యక్షా. పత్రికలలో వచ్చినంత మాత్రాన మీరు ఎందుకు ఆందోళన చెందుతున్నారని తమరు అడుగుతున్నారు అధ్యక్షా. ప్రజాస్వామ్యంలో అధ్యక్షా ప్రభుత్వం ఎప్పుడు కూడా క్లీన్ చిట్ సర్టిఫికెట్ పొందాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వానికి క్లీన్ చిట్ పొందవలసిన అవసరం లేదు అనుకొంటే దానికి చెప్పగలిగింది ఏమీ లేదు కాని అది పొందాలనే భావము నాకు ఉంది. ప్రజాస్వామ్యములో పత్రికలలో వచ్చినది ప్రభుత్వం గమనించకపోయినప్పటికి ప్రతిపక్షాలు గమనిస్తాయి, అయ్యా మీపై నేరము వచ్చింది మీరు దీనిని అంగీకరిస్తున్నారా అంటే నిశ్శబ్దముతో ఉంటే అంగీకరించినట్లుగా భావించ బడుతుంది. దీనికి ఏమైనా సమాధానం చెపుతారా అని ఈ సభలో ప్రశ్నించాము కానీ ఈ రోజు వరకు ప్రభుత్వం ఏ ఒక్క మాటా చెప్పలేదు శ్రీ జానకీరామ్‌గారు మాట్లాడుతూ వారి చరిత్ర చెప్పారు దీనిలో మాకు ఏమీ అభ్యంతరం లేదు కాని ఈ సిబిఐ ఇంక్వయిరీ ఏమిటి మీరు ప్రభుత్వాన్ని ఏ విధంగా అయినా అనుమతి కోరినారా ప్రభుత్వం ఏ అనుమతి నిరాకరించింది, వీరి పైన మోపిన నేరాలు ఏమిటి? ఈ సభకు చెప్పవలసిన అవసరం ఉంటుంది అధ్యక్షా, మాకే కాదు అనుమానం, యావత్ ఆంధ్రరాష్ట్రానికి జనాలకు రక రకాల అనుమానాలు కలిగే అవకాశం ఉంది. ఈ అనుమానాలకు తావు ఇస్తే ప్రభుత్వం పైన విశ్వాసం పోతుంది. వీరు కొనసాగే హక్కు నశిస్తుంది. అందుకని మేము సదుద్దేశ్యంతో ఈ ప్రభుత్వం కొనసాగాలి మంచి పరిపాలన చేయాలనే ఉద్దేశ్యంతో సలహా ఇస్తున్నాను. మరి ఆరోపణ ఏది అయితే ఉందో దాని మీద ఒక స్టేట్‌మెంటుతో వస్తే బాగుంటుందని మేము 304 క్రింద ఇచ్చాము అనుమతించి చర్చించే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మళ్లీ 304 ఇవ్వాలా అంటున్నారు దానికి సమయం.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అయ్యా 304 మర్చిపోండి ప్రతి క్షణంలో ఒక రేప్, ఒక డెకాయిట్ అయిన ఆలోచిస్తున్నాము అన్నారు సార్ Law has to take its own course. At that point of time it is the bounden duty of the Government to say that the Minister is innocent or he has to resign. అధ్యక్షా, ఈ రోజు ఉదయం మేము పేపర్‌లో చూశాము జర్మనీ కంపెనీ నుంచి కూడా రాక్ ఇంపోర్టింగ్‌కి వన్ కోర్ సిక్స్టీ లాక్స్ ఎక్కువని The customs Collector gave a finding. He has to appear before the Court and also before the customs Collector. How serious it is? Mr. Madala Janakiram is my close friend. I cannot say that he is the accused. There are allegations. It is my bounden duty to request the Government to force the Government and it is the duty of the Government to say it. The Chief Minister should drop Madala Janakiram otherwise.....

(Interruptions)

ఈ చీఫ్ మినిష్టర్ కాదు రాష్ట్ర ప్రభుత్వం రిజైన్ చేసి మళ్ల రాష్ట్రములో అధ్యక్ష పాలన విధించి మళ్లీ ఎన్నికలు జరుపవలసిన పరిస్థితి వస్తుందని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, వారి స్టేట్‌మెంటు మీద ఇప్పుడు ఏమి చర్చించడం లేదు అంటే సార్ ఎఫ్ఐఆర్‌లో తాను ఉన్నట్లు మంత్రి ఒప్పుకొన్నారు మరి కొత్తగా తెలిసింది సార్ గతములో సిబిఐవారు ఆయన మీద కేసు ప్రొసీడ్ కావడానికి ప్రశ్నించడానికి అవసరమైతే అరస్టు చేయడానికి మన గవర్నమెంటు సహాయం అడిగారు. సిబిఐ తన ప్రాసెస్ బిగిన్ చేసి చట్టపరముగా తీసుకోడానికి మన ప్రభుత్వం అడ్డుపడు తున్నట్లు మాకు తెలిసింది దానివల్ల మరి 304 ఇచ్చాము ఇప్పుడు 304 అనే సమస్యపై He has assured. మరి ఈ రోజు 18వ తారీకని చెప్పారు. The Government should come forward to give a statement.

Mr. Speaker:- You told a very good point that the Government should come forward and give a statement.

11.10 ఉ. శ్రీ పి. నాగేశ్వరరావు:- ముఖ్యమంత్రిగారిని పిలిపించి స్టేటుమెంటు ఇప్పిస్తే దాని మీద క్లారిఫికేషన్ అడగడానికి అవకాశం ఉంటుంది మాకు మీ ద్వారా. వ్యక్తిగతంగా ఉన్నది కాదు కాని ఆయన ఒప్పుకొన్నారు నేను ఎఫ్ఐఆర్‌లో ఉన్నానని. మంత్రిగారు ఇక్కడ ఏమైనా తప్పుచేసినా అంతకుముందు తప్పులు చేస్తే ఫర్వాలేదు అంటే వెనుకటి తప్పులు ఏమైనా ఉంటే ఇప్పుడు వెలుగులోకి వచ్చినాయి అనుకుంటే We are answerable.

Everybody is answerable. నేను ఏమి ఆందోళనతో చెప్పి ఉన్నది కాదు. We are answerable. మీరు ఇప్పుడు మినిష్టరుగా ఉన్నారు సిబిఐ ఎంక్వైరీకి అడ్డువస్తుంది కాబట్టి అక్కడ వారు అడిగితే ఈ గవర్నమెంటు పర్మిషన్ ఇవ్వలేదని ఉంది. They have to clearify. They have to issue a statement today itself.

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారి ఆరోగ్యం సరిగాలేక రానందుకు గవర్నమెంటు ఎవరైనా మినిష్టరు ... నేను అడగవచ్చు కదా on behalf of the Government.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా! మినిష్టరుగారి మీద ఎలిగేషన్ వచ్చింది ఇప్పుడు అసలు మన బయట ఉన్న వాతావరణం అయితే సీరియస్ ... రికార్డులోకి పోవాలని కాదు. అంటే ఇప్పుడు ఎవరు సమ్మతో, అసమ్మతో చెప్పలేము ఎవరిని ఎవరు ఒదారుస్తారు మేము చెప్పలేము అందుకని The leader of the House should come and give a statement.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు ఆయన ఆరోగ్యం బాగాలేకుంటే లేచి రమ్మంటే రాలేరు. కదా!

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా! వచ్చేదాకా సభను వాయిదా వేయించండి. It is a serious issue. ఈవెన్ కాబినెట్ కొలీగ్సు కూడా గవర్నమెంటు తరఫున ఆన్సర్ ఇవ్వడానికి వీలులేదు. ముఖ్యమంత్రిగారే ఇవ్వాలి. It pertains to a cabinet Minister. He is a Minister.

Mr. Speaker:- You want the C.M. should come and give a statement? This has to be postponed tomorrow. He is not well. He cannot getup.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, సభా గౌరవానికి సంబంధించిన విషయం. కొద్దిగా ఆగండి, అన్ని రంగాలలో డిటోరియేషన్ వచ్చింది. అందరి నైతిక విలువలు పడి పోతున్నాయి, దౌర్భాగ్య పరిస్థితి చేరుకొంటుంది. దాన్ని ఏమైన రిఫాం చేయడానికి మనం ప్రయత్నం చేయాలి కాని వారు నాశనం అయిపోతున్నారని మనం కూడ ఊబిలో ఇరుక్కు పోవలసిన పనిలేదు. ఇది శాసనసభ గౌరవానికి సంబంధించిన విషయం. అన్నిటికంటే ముఖ్యంగా ప్రభుత్వ మనుగడకు సంబంధించిన విషయం రేపు ఈ ప్రభుత్వం కొనసాగలా, వద్దా అన్న విషయం దీనితో ముడిపడి ఉన్నదని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, మీకు సంబంధించిన విషయం ఇది. మీరు శాసనసభలో ఇటువంటి సమస్య ఉత్పన్నం అయినప్పుడు సరైన సమాధానం ప్రభుత్వంతో ఇప్పించవలసిన నైతిక బాధ్యత మీ మీద ఉంది. మీరు ఈ క్షణంలో ప్రభుత్వం జవాబు రాబట్టకపోతే మీరు కొన్ని నిముషాలసేపు సభను వాయిదా వేయండి 5, 10 నిముషాలు తరువాత సొల్యూషన్ తీసుకొని రండి కాని.....

మిస్టర్ స్పీకర్:- మీర వినండి నేను అర్థ గంటో ఒక గంటో టైము తీసుకుంటా అందరూ కూర్చోండి మిగతా విషయం జరగనీయండి అది ఏమిటో తెలుసుకొంటా ఎప్పుడు వస్తారన్నది. సభను వాయిదా వేసే అవసరం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా! ప్రజలందరు ఏమి అనుకొంటున్నారు? మారు మూల ప్రాంత గ్రామాల్లో అందరూ చాలా నైతిక విలువలతో ఉన్నారు. వాళ్ళు అందరూ ఏమి అనుకొంటున్నారు? శాసనసభలో వీళ్ళు అందరూ కలసి ఎడ్జెస్టు చేసుకొంటున్నారనే దురభిప్రాయం కల్గుతుంది ప్రజలలో.

Mr. Speaker:- I have no objection.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా! ప్రజలందరు, నైతిక విలువలు పోగొట్టుకొని ఎవరు లేరు, నైతిక విలువలు పరిరక్షించుకోవాలని ప్రజాస్వామ్య పద్ధతిని పరిరక్షించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. వాళ్ళు అనుకొంటారు మన అందరం ఇక్కడ పంచుకొంటున్నామని. మనం అందరం ఎడ్జెస్టు అయిపోతున్నామనే భావన కల్గడానికి వీలు లేదు కాబట్టి మీరు బాధ్యులుకారు. మీరు ఎన్నిసార్లు అన్నా కూడా ప్రభుత్వం నుంచి ఒక్కరు కూడా స్పందించలేదు. You have to adjourn the House.

మిస్టర్ స్పీకర్:- నేను అడుగుతున్నాను. నామాట వింటారా? మీరు కూర్చొంటారా? నేను అనేది ఎడ్జెర్న్ చేసి అర్థ గంట తీసుకొని అప్పుడు ముందు మిమ్ములను పిలుస్తాను. నేను మాట్లాడుతాను. అప్పుడు ఆయన వస్తారా తెలుసుకొంటాను. అర్థగంట అయినా తీసుకోవాలి కదా మీరు అన్న ప్రకారం.

Sri Ch. Vidyasagar Rao:- The issue should not be diluted.

మిస్టర్ స్పీకర్:- అర్థగంట తీసుకొని మాట్లాడతాను, ఎడ్జర్న్ చేసి మాట్లాడితే -

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా! మాకు వచ్చేది ఏముందని.

Mr. Speaker:- The other matters will go -

Sri Ch. Vidyasagara Rao:- The Hon'ble Minister has not denied the FIR. He has not denied the case, he has to appear before CBI. He has to give the statement. సిబిఐ ముందు స్టేటుమెంటు ఇవ్వవలసిన అవసరం ఉంది. కేవలం రాష్ట్ర ప్రభుత్వ జోక్యం వల్ల స్టేటుమెంటు ఇవ్వలేక పోయినాడు. అప్రతిష్ఠ మనం తొలగించాలంటే - You have to adjourn the House.

Mr. Speaker:- The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 11-20 A.M.)

సభా తిరిగి మధ్యాహ్నం 12-26 నిముషములకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు.)

## సభా కార్యక్రమము

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారైన శ్రీ మాదాల జానకీ రాంగారి విషయంలో మేము 304 ఇచ్చాము. అది ఏమైంది?

మిస్టర్ స్పీకర్:- అది పర్మిట్ చేసాను, రేపటికి పోస్టు చేసాను.

## రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము. 19-7-92వ తేదీన చిత్తూరు జిల్లాలో స్త్రీలప్పై జరిగిన అత్యాచారము గురించి.

శ్రీమతి జి. అరుణ (చంద్రగిరి):- అధ్యక్షా, జూలై 17వ తేదీన చిత్తూరులో ముగ్గురు యువతులను సామూహిక మానభంగం చేయడం జరిగింది. ఈ విషయం ఈనాడు పేపరులో పెద్ద స్టేట్‌మెంటుగా వచ్చింది, మీరు చదివే ఉంటారు. అదేరోజున రాష్ట్ర వ్యాపితంగా - తిరుపతిలో కాని, ఎక్కడైనా కాని కాలేజి స్టూడెంట్సు ఆర్‌డిఓ కార్యాలయాల ముందు ధర్నాలు చేయడం జరిగింది. చిత్తూరులో ఒక మహిళా శాసనసభ్యురాలిగా ఉంటూ చిత్తూరు టౌనులో సామూహిక మానభంగాలు జరిగాయని అంటే వారిని పరామర్శించడానికి వెళ్ళాను. అక్కడ జరిగిన సంఘటనలు ఎంతో దారుణంగా ఉన్నాయి. నేను ఆ రోజు ఉదయాన్నే 8.00 గంటలకు పరామర్శించడానికి ఆ కాలనీకి వెళ్ళితే మధ్యాహ్నము 12 గంటల వరకు ఎవరూ బయటకు రాలేదు. నేను చెప్పిన మీదట వారు బయటకు వచ్చి జరిగిన దారుణ సంఘటన చెబుతూ ఉంటే కళ్ళనీళ్ళు వచ్చాయి. అది ముస్లిం కుటుంబం. పెద్ద కూతురు మీద ఈ అఘాయిత్యం జరిగింది. తండ్రి టీ అమ్ముకుని బ్రతుకుతూ ఉంటాడు. పెద్ద అమ్మాయి అరబ్ కంట్రీస్‌కు వెళ్ళి చెల్లి పెండ్లి గురించి డబ్బు సంపాదించుకుని వచ్చింది. తండ్రి ఆరోగ్యం కూడా సరిగా లేదని, అతనికి వైద్యము చేయించి ఆరోగ్యవంతునిగా చేయించాలని, చెల్లి పెండ్లి కోసము అరబ్ కంట్రీస్‌కు పోయి డబ్బు సంపాదించుకుని వచ్చింది. తండ్రి మీద కత్తులు పెట్టి వారి కుమార్తెల మీద మానభంగాలు చేయడం జరిగింది. చాలా దారుణమైన సంఘటన యిది. అరబ్ కంట్రీస్‌కు వెళ్ళి ఆమె క్షేమంగానే తిరిగి వచ్చింది కాని మన దేశంలో ఆమెను మానభంగము నుండి రక్షించలేని పరిస్థితి ఏర్పడింది. కంట నీరు కలిగే విధంగా ఆ సంఘటన జరిగింది. తరువాత ఈ సంఘటన వలన చెల్లి పెండ్లి ఆగిపోయింది - వారు చేసుకోరు రౌడీలు ఏ విధముగా చేస్తున్నదీ యువకులు ముందుకు వచ్చి నాకు చెప్పడం జరిగింది. అంబేద్కర్ కాలనీలో 300 కుటుంబాలు ఉన్నాయి. స్త్రీల మీద అత్యాచారాలు రోజు జరిగే విషయాలు అని అక్కడ యువకులు చెప్పారు. పోలీసు అధికారులకు మీరు పోయి ఎందుకు కంప్లయింటు చేయరు అని అడిగితే మేము పోయి చెప్పుకున్నా మా బాధలు ఎవరూ పట్టించుకోరు పోలీసు వారు పట్టించుకోరు అని చెప్పారు. పట్టించుకుని అరెస్టు చేసినా రాజకీయ శక్తులు వారి వెనుక ఉండి వారికి అండగా ఉండి ప్రోత్సాహమిస్తున్నారని, పోలీసు

స్టేషనులో కంప్లయింటు చేస్తే మిమ్ములను చంపేస్తామని బెదిరిస్తున్నారని, అందు గురించి రిపోర్టు చేయడం లేదని తెలియచేశారు. తరువాత ఎన్నో విషయాలు వెలుగులోనికి వచ్చాయి. కొంతమంది అమ్మాయిలు మాయమవుతూ ఉంటారు. వారు ఎక్కడకు పోయినారో ఎవరికీ తెలియదు. వారు ఏ రెండు మూడు రోజుల తరువాతనో వెనుకకు తిరిగి వస్తారు. తిరిగి వచ్చిన తరువాత వారు ఎక్కడకు వెళ్ళిందీ వారి తల్లితండ్రులకు కూడా తెలియదు. తల్లితండ్రులు అడిగినా కూడా వారు ఏమీ చెప్పరు. వారు ఎక్కడకు వెళ్ళిందీ చెబితే వారిని చంపేస్తామని బెదిరిస్తారట. అందువలన వారు ఎక్కడకు వెళ్ళిందీ ఎవరికీ చెప్పరు. పోలీసులకు పోయి రిపోర్టు చేస్తే వారు నానా బూతులు తిడతారట. అనారాని బూతులు తిట్టి, మన నోట ఉచ్చరించని బూతులు తిట్టి వెనుకకు పంపించి వేస్తూ ఉంటారట. పోలీసులు ఏమీ పట్టించుకోవడం లేదు. రౌడీలు చేసే దుశ్చర్యలు గురించి కంప్లయింటు చేస్తే మరల మరల రౌడీలు వచ్చి బెదిరిస్తారని వారు ఏడుస్తూ చెప్పుకోవడం జరిగింది. నేను కొంతమంది మహిళలు ధర్నా చేయడం జరిగింది. కలెక్టరుగారి, యస్.పి దృష్టికి తీసుకుని వెళ్ళడం జరిగింది. కలెక్టరుగారు, యస్.పి.గారు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అక్కడ ముఖ్యంగా మురుగుదొడ్లు లేవు. స్ట్రీట్ లైట్లు లేవు. అక్కడ అంతా గాఢాంధకారంగా ఉంటుంది. మరుగుదొడ్లు లేని కారణంగా వెనుక ఉన్న మామిడి తోటలలోకి బహిర ప్రదేశానికి వెళ్ళితే అక్కడ మామిడి చెట్ల కొమ్మల మీద కూర్చుని వీరి మీద పడి అత్యాచారాలు చేస్తూ ఉంటారు. చేరకొంగు కలిగినటువంటి 60 సంవత్సరాల మనిషైనా - వారు ఈ విధంగా అత్యాచారాలు చేయడం రివాజు అయినది. వాటిని ఎవరూ అరికట్టలేకపోతున్నారని అక్కడ ఉన్న మహిళలు చెప్పుకుని గొల్లున ఏడ్చారు. నేను కొంతమంది మహిళలతో ధర్నా చేయడం జరిగింది. చిత్తూరులో ఉన్నటువంటి పోలీసు వ్యవస్థను అక్కడ నుంచి సమూలంగా ట్రాన్స్ఫరు చేయాలి. మహిళలు అంతా ఆ విధంగా డిమాండు చేయడం జరిగింది. అంబేద్కర్ కాలనీలో ఉన్నటువంటి మహిళలు నేను మొదటి రోజున కలెక్టరుగారి ముందు, యస్.పి. గారి ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ ఇస్యూ టేక్ అప్ చేసిన వెంటనే రెండవ రోజున చిత్తూరులోని రైల్వే గేట్ 1 రైల్వే గేటు 2 కాలనీలకు సంబంధించిన మహిళలు మేము కూడా మీతో ధర్నా చేస్తామని ఆ రోజున వారు కూడా ముందుకు రావడం జరిగింది. మాతోపాటుగా ధర్నా చేయడం జరిగింది. ఈ విధముగా ధర్నా చేసినప్పుడు ఆ లేడీస్‌ను రౌడీలు పోయి బెదిరించడం జరిగింది. వారు బెదిరించారు, మమ్ముల్ని నాశనము చేస్తామని చెప్పారని ఆ కాలనీ మహిళలు నా దగ్గర ఏడ్చుకుంటూ చెప్పారు. తరువాత రోజున ధర్నా చేయడానికి అక్కడ స్త్రీలు భయపడ్డారు. యింత పెద్ద యెత్తున ధర్నా కలెక్టరుగారి, యస్.పి.గారి కార్యాలయం ముందు చేయడం జరిగింది. నేను మహిళలతో చెప్పాను - మీకు ధైర్యము ఉంటే ముందుకు రండి. లేకపోతే నేను ఒకర్తెనే ధర్నా చేస్తానని వాళ్ళు వచ్చి, వాళ్ళు వచ్చి ధర్నా చేయవలసిన అవసరం లేదు, నేనే ధర్నా చేస్తాను. ఈ ఇష్యూను నేనే టేక్అప్ చేస్తానని వారికి చెప్పడం జరిగింది. వీరికి కావలసినటువంటి మురుగుదొడ్లు స్ట్రీట్ లైటింగు సౌకర్యము ఏర్పాటు చేయవలసి ఉంది. యివి కల్పించవలసిందిగా నేను అధికారులను కోరడం జరిగింది. కాని వీటి విషయంలో ఎంతవరకు టేక్అప్ చేశారో

తెలియడం లేదు. ఈ విధముగా మహిళలప్పై అత్యాచారాలు జరుగుతూ ఉంటే వీటివిషయంలో నేను శాసనసభ్యురాలిగా, ఒక మహిళగా స్పందించి వారికిరక్షణ కల్పించండి అని పోలీసు అధికారులను అడిగితే రక్షణ కల్పించకుండా - చిత్తూరు నుంచి డియస్‌పి శ్రీ ఎఆర్‌కె రెడ్డి ఒక స్టేటుమెంటు యిచ్చినారు. రాజకీయ లబ్ధి గురించి లేడీస్ ధర్నా చేస్తున్నారు అని స్టేటుమెంటు యిచ్చినారు. ఈ విధముగా నా మీద డియస్‌పి స్టేటుమెంటు యిచ్చినారు. ఈ స్టేటుమెంటులో హెడ్‌లైన్సు "రాజకీయ నాయకులను అనుసరించవద్దు" అని యిచ్చారు. పోలీసులకు హితవు చెబుతున్నానని అన్నారు. ఒక పోలీసు అధికారి రాజకీయ నాయకుల పట్ల ఈ విధంగా హెచ్చరించడం జరిగింది. వారు యిచ్చిన స్టేటుమెంటు హెడ్డింగు రాజకీయ నాయకులను అనుసరించ వద్దని హెడ్డింగు పెట్టారు. మొత్తం అంతా చదవడం లేదు నేను యిక్కడ. దీనిని బట్టి పోలీసు డిపార్టుమెంటు ఎంత డిసిప్లిన్‌గా ఉందో అర్థము అవుతూంది. నా మీద నా నియోజకవర్గం నుంచి డి.యస్.పి. ఈ విధముగా స్టేటుమెంటు యిచ్చినాడు. ఈ విధముగా ఆయన నా మీదనే స్టేటుమెంటు యిచ్చినాడు అంటే మహిళా శాసనసభ్యురాలకు, రక్షణ లేనట్లయితే రాష్ట్రంలో మిగతా మహిళలకు ఏమి రక్షణ ఉంటుందో అధ్యక్షా, తమరు శలవియ్యండి. పోలీసు ఆఫీసర్సు ఈ విధముగా కాపాడకుండా ఉంటే - యిక ప్రజాస్వామ్యం ఏమి నిలుస్తుంది? శాసనసభ్యుల హక్కులను ఎట్లాగ పరిరక్షించగలుగుతారు. మహిళలను ఎవరు పరిరక్షించగలుగుతారు? ప్రజా స్వామ్యాన్ని ఎవరు పరిరక్షించగలుగుతారు? యిటువంటి అరాచకాలకు కారణభూతుడైన డి.యస్.పి.ని సస్పెండు చేయాలి. ఆ విధముగా వారిని సస్పెండు చేసి ప్రజలలో కాన్ఫిడెన్సు కలిగించాలి. ఆ విధముగా చేసినట్లయితే, మిగిలిన పోలీసు వారికి బుద్ధి రాగలదని తెలియచేస్తున్నాను. అంబేడ్కర్ కాలనీలో ఎవరిప్పైన అయితే అత్యాచారము 12.. జరిగిందో ఆమెకు ఉద్యోగము ఇవ్వాలి కలెక్టరుగారికిచ్చిన మెమోరాండములో చెప్పాము. మ. కానీ ఉద్యోగము ఇంకనూ ఇవ్వలేదు. పెండ్లి కావలసిన అమ్మాయికి పెండ్లి రద్దయి పోయింది. కనుక ఆ అమ్మాయికి నగదు రూపములో సహాయము చేయాలని కోరుతున్నాను. గూండాలను వూరికె అరెస్టు చేయడం, వాళ్ళు మరల బెయిల్ తీసుకొని రావడం తిరిగి అత్యాచారాలకు పాల్పడడం జరుగుచున్నది. ఎవరయితే స్త్రీలను అత్యాచారము చేశారో వాళ్ళకు బెయిల్ ఇవ్వకూడదు. నాన్‌బెయిలబుల్ అరెస్టు వారెంటు ఇవ్వాలి. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత హరిజనులకు ప్రివిలేజ్ యాక్టు ఒకటి ఏదయితే పెట్టారో, అలాగే పొరుగు రాష్ట్రాలకు మార్గదర్శకంగా వుండేట్లు స్త్రీని అవమానపరచినప్పుడు ఒక మంచి యాక్టును పెట్టాలని అడుగుతున్నాను. ఏ రాష్ట్రమైనా సరే, ఏ దేశమైనా సరే, స్త్రీలు సంతోషంగా వున్నప్పుడే, ఆ దేశమైనా, ఆ రాష్ట్రమైనా బాగుపడుతుంది. ఈ గూండాలు స్త్రీలను రేప్‌లు చేసి, వారి కుటుంబాలను భయభ్రాంతులను చేస్తున్నారు. దీని ఫలితంగా చిత్తూరు జిల్లాను రేపుల జిల్లాగా అభివర్ణించారు. పేపరులో కూడా వచ్చింది. తమరు చదివే వుంటారు స్త్రీలను అవమానపంచి, స్త్రీలకు రక్షణలేకుండా చేస్తే ఏ ప్రభుత్వమూ నిలవదు ఎప్పుడయితే వాళ్ళు నిర్భయంగా వుంటారో అప్పుడే దేశము సంరక్షింపబడుతుంది. పూజ్యబాపూజీగారు చెప్పారు; ఎప్పుడయితే స్త్రీ అర్థరాత్రి నడివీధిలో నిర్భయంగా నడుస్తుందో అప్పుడే నిజమైన స్వాతంత్ర్యము వచ్చినట్లు అని అన్నారు. ఈ చిత్తూరు జిల్లాలో అర్థరాత్రి కాదు, పట్టపగలు 12 గంటల సమయంలో స్త్రీకి నడిచే యోగ్యత లేదు....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, అరణ్య రోదనంగా వుంది. ఆమె ఆవేదనతో చెబుతూ వుంటే ఎవరూ వినడం లేదు.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- (బెల్). గ్రూపు టాక్స్ జరుగకూడదు. దయచేసి ఎవరి సీట్లో వారు కూర్చోండి. Comments should not be passed. There cannot be any group talk... Please resume your seats first.

శ్రీమతి జి. అరుణ:- పెండ్లి రద్దయిన అమ్మాయికి నగదు రూపంలో సహాయము చేయాలని, అత్యాచారాలకు పాల్పడిన గూండాలను నాన్‌బెయిలబుల్ అరెస్టు వారెంటు ఇవ్వాలని మరొకసారి మనవిచేస్తున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, టూ టౌన్ పోలీసు స్టేషన్ చిత్తూరు టవున్‌లోని అంబేడ్కర్ కాలనీలో జూలై 19వ తేదీన పది పదకొండు గంటల మధ్యలో .....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- సీరియస్‌గా వినండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు.- అధ్యక్షా, చిత్తూరులో జూలై 19వ తేదీన రాత్రి 10-11 గంటల మధ్య అంబేడ్కర్ కాలనీలో ముగ్గురు మహిళలను ఫతిమా 25 సంవత్సరాలు, భాను 17 సంవత్సరాలు, బేగం 16 సంవత్సరాలు గల వీళ్లు ఒకే కుటుంబానికి చెందిన యువతులను, వాసు, మహాదేవన్, అర్జున్ మరియు రమేష్ అను నలుగురు ఫతిమా అనునామెను ఇంటి దగ్గరే, భాను, బేగం అనువారిని ఇంటి వెనక భాగమునకు తీసుకొని పోవడం, అమానుషంగా అత్యాచారముచేయడం, అక్కడ కాలనీలోని వారు రక్షించడానికి పోతే, వాళ్లు కత్తులు, కటారులు చూపి, భయపెట్టడం జరిగింది. వాసు, అర్జున్, రమేష్, మహాదేవన్ ఇంతకుముందు ఎన్నో నేరాలు చేసి, గూండాల క్రింద బుక్కయి, హైదరాబాదు సెంట్రల్ జైలులో, ముషీరాబాదు సెంట్రల్ జైలులో అరెస్టయి వుంటే, కొంతమంది కాంగ్రెసు నాయకులు వారికి అండదండలుగా వుండి, వారిని విడిపించు కొని పోవడం జరిగింది. స్థానిక నాయకులు మొదట నుండి వారికి అండదండలుగా వుండడంవల్ల, వాళ్లు ఈ అత్యాచారాలను చేస్తూ వస్తున్నారు. చిత్తూరు జిల్లాలో ఎన్నో రేపులు జరుగుతున్నాయి. జిల్లాలో ప్రతిరోజూ ఏదో మండలంలో, ఎక్కడో ఒకచోట రేపులు జరుగుతూనే వున్నాయనే వార్త రాని రోజు అంటూ లేదు. హైదరాబాదులో కూడా ఈ వార్తలు చూచిన తరువాత చాలా మంది అన్ని పక్షాల శాసనసభ్యులు, కొంతమంది మిత్రులు కానీ ఏమంటున్నారంటే, 'ఏమయ్యా', మీ జిల్లాలో రేపులు తప్ప యింకొకటి జరగడం లేదు. మీ జిల్లాను రేపుల జిల్లా అంటే సరిపోతుంది. మీ జిల్లాలో ఇంత పొగరు పడ్డ వారున్నారా' అని మమ్ములను నిలదీస్తూ అంటున్నారు. మాకు సిగ్గుచేటుగా వుంది.

పేపర్లో ప్రతిరోజే వస్తున్నాయి. వీళ్ళందరూ రేప్ చేయడం, ఆ తరువాత, ఆ సమాచారాన్ని బయటపెడితే, చంపేస్తామని బెదిరించడంవల్ల, అది వెంటనే బయటపడడంలేదు. దాని తరువాత న్యూస్ పేపరు వాళ్ళు కనిపెట్టి వారి నుండి న్యూస్‌ను సేకరించి, ఈ విధంగా అత్యాచారం జరిగిందని చెప్పడం జరిగింది. పోలీసు స్టేషన్‌లో వెళ్ళి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. పోలీసు అక్కడకు వెళ్ళి ఎంక్వయిరీ చేయడం జరిగింది. ఫతిమ అనే ఆమెపైన రేప్ చేసినట్లు కేసు పెట్టారు. ఆ ఇద్దరు మైనర్ బాలికలు కూడా రేప్ చేయబడ్డారని సభాముఖంగా తెలియజేస్తున్నాను. మహదేవన్‌ను, వాసును ఇంతకుముందే అరెస్టు చేస్తే, అర్జున్, రమేష్‌ను ఈ 304 పోస్టు అయిన తరువాత అరెస్టు చేశారు. మా చిత్తూరు జిల్లా చూస్తే, ఎప్పుడు చూచినా సరే, మర్డర్స్, కానీ, దౌర్జన్యాలు కానీ, ఫ్యాక్షన్స్ కానీ, ఏర్పడి, చిత్తూరు జిల్లాలో శాంత భద్రతలు పూర్తిగా నశించి పోయాయి. చిత్తూరు జిల్లా అంతా అలజడితో ఒక జిల్లా హెడ్‌క్వార్టర్సులో ఎప్పుడు ఎక్కడ బంద్ జరుగుతుందో, ఎప్పుడు ఎక్కడ అత్యాచారము జరుగుతుందో, ఏ రోజు జరుగుతుందో, ఎప్పుడు కొట్లాటలు జరుగుతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది.

అక్కడుండే డి.ఎస్.పి. వారందరి దగ్గర మామూళ్ళు తీసుకొంటూ, వాళ్ళకు వత్తాసు పలుకుతూ, ఆయనే ఇటువంటి పనులు చేయిస్తూ వున్నాడు, కొంత మంది రాజకీయ నాయకులు అతనికి వత్తాసు పలుకుతున్నారు. కొంతమంది ప్రాబల్యముతో ముగ్గురు మహిళలు రేపు చేయబడ్డారని తెలిసి కూడా, జిల్లాకు సంబంధించిన మంత్రులు ఎవరూ అక్కడకు పోలేదు. పరామర్శించలేదు. ఇది సిగ్గు చేటని మనవిచేస్తున్నాను. మహిళలు రాస్తా రోకో చేశారు. బంద్ నిర్వహించారు. ఇన్ని జరిగినా ఎందుకు మీరు పోలేదని అంటే, మాకెమా కంప్లయింట్ ఇవ్వలేదని అంటారు. అత్యాచారము జరిగిన పోలీసు స్టేషన్‌లో కంప్లయింట్ ఇస్తారు గానీ, మంత్రులకు కంప్లయింట్ ఇస్తారా? మంత్రులు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు పోతారో తెలియదు. మనంతట మనమే ప్రజా సేవకులుగా మంత్రులు వెళ్ళి వాళ్ళను పరామర్శించాలి. ఇంతకు ముందు హోం మినిష్టరు మైసూరారెడ్డిగారు ప్రమాణ స్వీకారం చేసిన తరువాత, మూడు నెలల తరువాత వచ్చారు. అదే రోజు హెడ్‌లైన్సులో పేపరులో వచ్చింది. ఏమంటే ఒక మైనర్ బాలికను చిత్తూరు టూ టవున్ పోలీసు స్టేషన్‌లో 14 రోజులు ఇల్లీగల్‌గా వుంచుకొన్నారు. ఆ రోజు ఆమె మీద అత్యాచారం జరిగింది. పోలీసులు, ఎస్.ఐ. ఆమెతో పనులు చేయించుకొన్నారు ప్రెస్‌లో వచ్చింది. హోం మినిష్టరుగారు స్పందించి, సస్పెండు చేయమని అన్నారు. కానీ, ఈ తరువాత వాళ్ళను సస్పెండు చేసినట్లుగా, యాక్షన్ తీసుకొన్నట్లుగా ఎక్కడా దాకలాలు లేవు. సస్పెండు చేయమని చెప్పిన స్టేట్‌మెంట్ మా దగ్గరుంది. అప్పుడు ఈ కేసులో నిర్లక్ష్యము చేయడంవల్ల, రేపులు అక్కడే జరుగుతున్నాయి. ఈ వాసు అనే అతను మంజుల అనే అమ్మాయిని రేప్ చేస్తే, జయరాం అనే అతను కంప్లయింట్ ఇచ్చాడు. ఇస్తే, దానికి దిక్కు లేదు. స్థానిక నాయకుల ప్రాబల్యముతో కేసు బుక్ చేయలేదు.

(శ్రీ కె. ప్రభాకరరావు అధ్యక్ష స్థానములో వున్నారు.)

12.50 ఇంకొకటి అధ్యక్షా, గత నెల 24వ తేదీ చిత్తూరు జిల్లా నుంచి షణ్ముఖం, సుబ్రహ్మణ్యం
మ. అనే వారు కడపకి, రాయచోటికి టీచర్సు ట్రయినింగు ఇన్‌స్టిట్యూట్‌లో ఇంటర్వ్యూ ఉందని తన యొక్క సోదరితో కడపి పోయి అక్కడ బస్సు స్టేషనులో మేము ఊరికి కొత్త అని అక్కడ ఒక కానిస్టేబులు పరిచయము అయితే అతనికి చెబితే వాళ్ళను ఆ కానిస్టేబుల్ తన ఇంటికి తీసుకుపోయి మేడమీద పడుకోమని చెప్పి వాళ్ళకు ఆశ్రయమిస్తే అక్కడ ఎవరో దొంగలు వచ్చి మేము సి.బి.ఐ. పోలీసు వారము సి.ఐ.డి.లము మీ ఇంటికి ఎవరో వచ్చారు వారు దొంగలు వారిని తీసుకుపోతాము అని చెప్పి ఆ కాన్‌స్టేబుల్ శేషాద్రి ఇంటికి వచ్చి అతని భార్య వారు మాకు తెలిసిన వారు పడుకోడానికి వచ్చారు ఊరికి కొత్త అని చెప్పినా వినకుండా బలవంతంగా వాళ్ళని లాక్కునిపోయి ఆర్ట్సు కాలేజికి తీసుకుపోయి అక్కడ ఆరుగురు కలిసి ఆమెను అత్యాచారం చేయడం, రేప్ చేయడం జరిగింది. ఆమె టీచరు. వెదురుకుప్పంలో పని చేస్తున్నది. శేషాద్రి భార్య పోయి పోలీసులకు చెప్పి, ప్రక్క ఇంటివారికి చెబితే పోలీసులు వచ్చి బయట యువకుడిని అరెస్టు చేశారు. ఇంకా వెనకాల ఉన్నారని చెబితే అక్కడ ఆ మహిళ వారి యొక్క బంధువులు మొత్తం ఐదు మంది ఉంటే అందులో ముగ్గురిని పట్టుకున్నారు. అందులో ఒక రిజర్వు పోలీసు కాన్‌స్టేబుల్ కొడుకు కూడ ఉన్నాడు. ఈ రోజు వారిని తీసుకుపోయి, అత్యాచారం చేయబోయారు, చేయలేదు అని కేసులేకుండా వారి చేత డబాయించి వ్రాయించుకున్నారు. ఇట్లా కడపలోనే హోం మినిష్టరుగారు ఉండే చోటనే అట్లా రేప్ చేయబడితే ఈ రోజు మహిళలకు దిక్కు లేకుండా పోయింది.

(ఇంటరప్షన్సు)

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- సబ్జెక్టుకి రమ్మనమనండి అధ్యక్షా, చిత్తూరు జిల్లా గురించి నోటీసు ఇచ్చి కడప గురించి మాట్లాడుతున్నారు ———

శ్రీ ముద్దుకృష్ణమనాయుడు:- ఇది కూడా చిత్తూరు జిల్లా నుంచి పోయిన వారిని రేప్ చేశారు. నోట్ చేసుకుని చెప్పమనండి.

ఛైర్మన్:- అది మీరు పెర్సనల్‌గా వేరే లెటరులో వ్రాయండి ———

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- సరే సర్.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- వారు చెప్పింది అంతా రికార్డులోనికి పోనిస్తున్నారా సర్. చిత్తూరు జిల్లా వరకు మాట్లాడితే అర్థము ఉంది గాని 304లో ఇచ్చినట్లు -

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఎందుకు పోదు సర్, ఏమి తప్పు చేశాము సర్.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– కేవలము ఒక వ్యక్తి మీద ఏదో అక్కసుగా మాట్లాడుతూ ఉన్నట్లు కనిపిస్తూ ఉంది. అతను వేరే సబ్జెక్టు మీద మాట్లాడుతున్నారు. 304 అంటే ఏమిటి? అది తెలుసుకోకుండా పోలీసు డిమాండు మీద మాట్లాడినట్లు మాట్లాడుతున్నారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, వారి మీద అక్కసు ఏమి లేదు. ఆయన ఎందుకు స్వంతంగా తీసుకుంటున్నాడో తెలియదు. ఎవరో రేప్ చేస్తే ఆయనకు ఏమయింది? ఇక్కడ ఈ ముగ్గురు మహిళలు గాంగు రేప్ చేయబడ్డారు. అందులో స్థానిక నాయకుడి హస్తము ఉంది. ఫాతిమ, భాను, బేగం అనే ముగ్గురు రేప్ చేయబడ్డారు. వాసు, రమేష్ అనే వారు రేప్ చేశారు.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– నాయకులు ఉన్నారు అన్నారు కదా నాయకుల పేర్లు చెప్పండి.....

శ్రీ జి. ముద్దుకృష్ణనాయుడు:– అక్కడ రెండు వర్గాలు, ఒక వర్గం స్థానిక ఎం.ఎల్.ఏ. వర్గము ఇంకోటి ఎక్స్ ఎం.ఎల్.ఏ. వర్గము, డి.సి.సి. ప్రెసిడెంటు వర్గము. ఈ వర్గాల మధ్య తగాదాలు జరుగుతున్నాయి.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– ఊరికే వైల్డు ఏలిగేషన్సు చేయడం కాదు, వారికి ఎట్లా సంబంధం ఉందో చెప్పాలి కదా. వైల్డు ఏలిగేషన్సు ఎవరిమీద పడితే వారి మీద చేస్తే సరిపోదు, వాటిని సబ్‌స్టాన్షియేట్ చేయాలి. వారికి ఈ కేసుతో సంబంధం ఏమిటో చెప్పాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ఆ వ్యక్తులు ముషీరాబాద్ జైలులో ఉంటే స్థానిక ఎం.ఎల్.ఏ. అక్కడికి పోయి వారిని విడిపించుకుని పోయారు; ఇదివరకు వాళ్ల రికార్డులో ఉంది. ఇంత జరిగినా కూడ అరెస్టు చేయలేదు. వారి యొక్క అనుయాయులే అని చెప్పుకుంటున్నారు. ఇంత జరిగినా కూడ స్థానిక ఎం.ఎల్.ఏ. అక్కడికి పోలేదు. ఇది అంతా కూడ మేము వాస్తవాలు చెబుతున్నాము. ఈ విధంగా స్థానిక నాయకుల వత్తాసుతోనే స్థానిక డి.ఎస్.పి. వత్తాసుతోనే జరుగుతోంది.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– ఎవరిమీద పడితే వారి మీద బురద జల్లుతూ వైల్డు ఏలిగేషన్సు చేస్తే ఎట్లా? అట్లా ఏలిగేషన్స్ చేయవద్దు అంటున్నాను.

(ఇంటరప్షన్సు)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– మీరు చెప్పమంటే చెప్పాము.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– అక్కడ జరిగిన ఘటన శ్రీమతి అరుణగారు చెప్పారు. ఇది సభ్య సమాజం సిగ్గుతో తలవంచుకోవలసిన సమస్య. ఏదైనా రాజకీయ కక్షలు ఉంటే

వేరే మాట్లాడుకోవచ్చు. దయచేసి అందరము స్పందించాలి. ఆయన స్పందించలేదని నా అభిప్రాయం కాదు. ఒకవేళ వీరు తప్పు చెబితే తరువాత వారిని ఖండించమనండి. సిగ్గుతో తలవంచుకునేటువంటి విషయాలు. ఇలాంటి అత్యాచారాలు రోజు పత్రికలలో చూస్తున్నాము.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి.- రాజకీయంగా అందరిమీద బురద జల్లుతున్నారు. వారు ఎంతో ఖచ్చితంగా చెప్పండి, సంబంధం ఉంటే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, పేర్లు చెప్పడానికి తమరు పర్మిషన్ ఇస్తున్నారా, ఆయన అడుగుతున్నారు, పర్మిషన్ ఇస్తున్నారా, తమరు?

శ్రీ ఎం. రామిరెడ్డి:- స్థానిక ఎం.ఎల్.ఏ. సభలో లేనప్పుడు అట్లా అనడం సబబు కాదు, సరే ఏదో మాట్లాడినారు పొరబాటుగా, దయచేసి మీరు రికార్డునుంచి తొలగించాలని నా అభ్యర్థన అధ్యక్షా.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను మంత్రిగారికి చెబుతున్నాను. వెనకాల ఎవరున్నారో చెప్పమని అడిగారు. ఆయన హోం మినిష్టరుగా ఉండగా ఇప్పుడు మెయిన్‌గా నలుగరు, రేప్ చేసిన వారిలో ఇద్దరు సర్, వాసు, మహాదేవన్. వారిద్దరిని అరెస్టు చేశారు. అదే మాదిరిగా అర్జున్, రమేష్ అని ఇంకా ఇద్దరు ఉన్నారు సర్. అసెంబ్లీలో క్వశ్చన్సు వేసిన తరువాత నిన్న ఆయనను అరెస్టు చేశారు. ఈ నలుగురు ఒకప్పుడు రౌడీ షీటర్సు కాబట్టి ముషీరాబాద్ జైలుకి పంపించారు. జైలుకి పంపిస్తే ఎస్.పి. గారు వారిద్దరిని నాసా క్రిందనో దేని క్రిందనో బుక్ చేసి పంపిస్తే ఈ హోం మినిష్టరుగారే వదిలి పెట్టారు, ఆయనికి తెలుసు, ఎవరు చెబితే వదిలి పెట్టారో. అది రికార్డు మీద ఉంది.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి:- నేను వదిలి పెట్టానా, వారికి చట్టము ఏమైనా తెలుసా ఊరికే అట్లా వైల్డు ఏలిగేషన్సు నోటికి వచ్చినట్లు చెప్పడమేనా. మీరు ఎట్లా ప్రూవ్ చేస్తారు? చేస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ నలుగురు ముషీరాబాదు జైలులో ఉంటే ఎవరు వదిలి పెట్టారు?

డాక్టర్. ఎం. వి. మైసూరారెడ్డి:- వీరికి చట్టము ఏమైనా తెలుసా, ఏ చట్టము క్రింద అరెస్టు చేసినారు? చట్టము తెలియకుండా న్యాయము తెలియకుండా అనవసరంగా కేవలం రాజకీయంగా బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. ప్రివెంటివ్ అక్టు క్రింద అరెస్ట్
1.00 చేస్తే హోంమ్ మినిష్టర్ రిలీజ్ చేస్తాడా, కోర్టు ఉంది, దానికి బోర్డు ఉంది. వారు రిలీజ్
మ. చేయాలి కాని హోంమ్ మినిష్టర్ ఎట్లా రిలీజ్ చేస్తాడు. In which way the Home Minister is concerned with it? అనవసరంగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలాగ?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఐ ఏమ్ చాలెంజింగ్ – కోర్టు కాదు, గవర్నమెంటే విడుదల చేసింది. నేను చెప్పి అది.....

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:– నేను ఫ్రూవ్ చేయి రిజైన్ చేయకపోతే అడుగు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఏ ఏ కేసులలో పెట్టారో, ఎవరు విడుదల చేశారో మీరు చెప్పండి, ఇన్ఫరేమేషన్ తెప్పించుకోండి, మీ డి.జి.ని అడగండి. మీరు అడిగారు కాబట్టి చెపుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా,.......

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:– మీరు కూర్చోండి నాగేశ్వరరావుగారు క్లారిఫికేషన్ ఏమో అనుకున్నాను, నాయుడుగారిది అవలేదు. వారు అయిన తరువాత ఇస్తాను.

Sri P. Nageswara Rao:- I am the signatory to it.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– వారు అత్యాచారానికి గురయినారు. ఇప్పుడు 17, 19న ఇది జరిగితే 29, 30న ఇద్దరిని అరెస్టు చేశారు. మిగతా ఇద్దరిని ఈ రోజు అంటే ఈ 304 పోస్టు అయినాక అరెస్టు చేశారు. వారి వెనుక పెద్ద పెద్ద నాయకులు ఉన్నారు కాబట్టి అరెస్టు చేయలేదని మేము చెప్పాము. ఇప్పుడు మబ్బు రామిరెడ్డిగారు ఎమ్.ఎల్.ఏ. పేరు చెపుతున్నారు అన్నారు. పేరు చెప్పకూడదనే రాజకీయ నాయకులు అని చెప్పి అన్నాను. ఆయన వారి పేర్లు పదే పదే చెప్పమంటే, అడిగినప్పుడు It is my duty to tell. ఇప్పుడు దీనిలో ఎవరినో ఇది చేయాలని కాదు. ఇక్కడ జరిగింది అత్యాచారం ముగ్గురు మహిళలకు .....

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:– పేర్లు చెప్పమంటే దానికి ఏదీ సంబంధం లేకుండా హోమ్ మంత్రి, మంత్రులు, శాసనసభ్యులు ఎవరి మీద అంటే వారి మీద బురద చల్లితే ఎలాగ? ఇది చిత్తూరులో ఒక రేప్ కేసుకు సంబంధించినది. మీ. అందరి అభిప్రాయాలు ఏమీ కాదనడం లేదు. ఊరికే కేవలం బురద చల్లడం కోసం ఇష్టం వచ్చినట్లు, ఎవరి పేర్లు అంటే వారి పేర్లు అసెంబ్లీలో......

ఛైర్మన్:– మీరు కూర్చోండి. ప్లీజ్ నేరే అన్.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ఎవరి మీదా బురద చల్లవలసిన అవసరం లేదు, వాస్తవాలు చెపుతున్నాను. ముగ్గురు అత్యాచారానికి గురయ్యారు. ఆ ముగ్గురికి ప్రభుత్వం తరఫున ఉద్యోగాలు ఇవ్వాలి. ఎవరైతే అత్యాచారం చేశారో వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలి. అదే విధంగా కుటుంబానికి లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా

ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తూ డి.ఎస్.పి.ని సస్పెండ్ చేయవలసిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- చాలా బాధాకరమైన పరిస్థితులలో ఈ చర్చ 304 క్రింద మూవ్ చేయవలసిన పరిస్థితి వచ్చింది. స్థలం అంబేద్కర్ కాలనీ. అంబేద్కర్ కాలనీలో జరిగినటువంటి దౌర్జన్యాలు. రిప్లయిల్ ఒప్పుకున్నారు. నలుగురు కాదు ఇద్దరు రౌడీలని ఒప్పుకున్నారు. రౌడీలు రౌడీషీటర్స్ పర్మనెంట్ ఉన్నారు. వారు ఈ దౌర్జన్యం చేశారు. నాకు బాధాకరమైనటువంటి విషయం ఏమిటంటే ఇటీజ్ ఎ గేంగ్ రేప్, పోనీ ఎక్కడయినా వేరే చోట అనుకుంటే వారి ఇంటిలోనే గేంగ్ రేప్ ఇన్ ది ప్రజన్స్ ఆఫ్ దెయిర్ పేరెంట్స్-సరే ఎట్లా ఉంటుందో ఊహించుకోండి. పేరెంట్స్ కాని, పిల్లల పరిస్థితి కాని ఎట్లా ఉంటుంది? అసలు ఇళ్ళల్లో ఉన్న వారికి కూడా రక్షణ లేదు. జాతిపిత మహాత్మాగాంధీ ఏమన్నారు - అర్ధరాత్రి అయినా సరే స్త్రీ నిర్భయంగా ఒక చోట నుంచి ఇంకో చోటికి పోతే స్వాతంత్ర్యం వచ్చినట్లు అన్నారు. ఆ స్వాతంత్ర్యం సంగతి ఎట్లా ఉంది ఇప్పుడు 46 సంవత్సరాల తరువాత. మన ఇంటిలో మనము ఉన్నా కూడా, మన తల్లిదండ్రులు మన దగ్గరే ఉన్నా కూడా రక్షణ లేని పరిస్థితి.

శ్రీ ఎం. రామిరెడ్డి:- రామారావుగారు కూడా చెప్పారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- పోనీ రామారావుగారే కూడా చెప్పారు. ఇప్పుడు నేను కూడా చెపుతున్నాను. జాతిపిత మహాత్మాగాంధి హి ఈజ్ లీడర్ ఫర్ ఎవ్విరిబడీ. ఇక్కడ విచారకరమైన విషయం ఏమిటంటే.....

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- ఇక్కడ మాట్లాడేటటువంటి సబ్జక్టు సెన్సిటివ్ ఇష్యూ ఇది. దయచేసి సభ్యులు మధ్యలో విమర్శ చేయకుండా కొంచెము ఫెయిర్‌తో సహకరించమని కోరుతున్నాను. సెన్సిటివ్ ఇష్యూ - వినడానికే సిగ్గుచేటయిన విషయం. దయచేసి. Please co-operati with the Chair..

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీ కామెంట్స్‌తో నేను కేడా ఏకీభవిస్తాను. బాధతో చెపుతున్నాను. చిత్తూరు పట్టణములో, పోనీ ఏదయినా అడవి ప్రాంతము కాదు. వారి ఇంటిలో పేరెంట్స్ దగ్గర ఉన్న సయమములో రౌడీలు కాలనీ మీద పడి ఇట్లా గేంగ్ రేప్ చేసిన విషయం వింటూ ఉంటే ఎంతో హృదయవిదారకంగా ఉంది. పైపెచ్చు వారు త్రిటెన్

చేసి వెళ్ళారు. మీరు బయటకు చెపితే చంపేస్తామని చెప్పారు. వారు కాలనీలో ఖాళీ చేసి పెద్ద కొడుకు ఇంకో కాలనీలో ఉంటే అక్కడికి పోయారు. అక్కడికి కూడా పోయి నెక్స్ డే త్రెటిన్ చేశారు. ఎందుకు లేటు అయింది రిపోర్టు అంటే బయటకు వస్తే చంపేస్తామని త్రెటిన్ చేసినటువంటి పరిస్థితులలో It is rowdism combined with rape. అందుకని చాలా ప్రత్యేకంగా చూడవలసిన అవసరం ఉంది. మమూలు వ్యవహారంలాగ దీనిని ప్రభుత్వం చూడకూడదని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. ముగ్గురు సిస్టర్స్ ఉంటే ముగ్గురిని రేప్ చేశారని మాకు ఉన్న ఇన్ఫర్మేషన్. వాస్తవం. నేను పేపర్ కటింగ్స్ కూడా పంపిస్తాను. మా పార్టీ తరపున కూడా ఎంక్వయిరికీ పంపించాను. మాకు తెలుస్తున్నది. కూడా ఏమిటంటే ఆ మైనర్ బాలికను మానభంగం చేశారని, వారు ఏదో ఒకరే అంటున్నారు. ఇది వెరిఫై చేయాలన్నా లేట్ అయింది. లేటు అవడం ద్వారా ఇప్పుడు ఎగ్జామినేషన్‌కి పంపినా ఏమి తెలుస్తుంది. ఎందుకంటే మూడు నాలుగు రోజులు లేటు అయినా తరువాత వచ్చే ఫలితం ఎట్లా ఉంటుంది. కాని వారు రౌడి షీటర్స్. ముషీరాబాదు జైలు నుంచి విడుదలయి వచ్చారని తెలిసిన తరువాత, అటువంటి వారి మీద ఒక కన్ను వేయడం కోసం అయిన స్పెషన్ పెట్రోలింగ్ చేస్తారు కదండి, లేకపోతే పోలీసులు ఏమైనా మమూళ్ళు తీసుకొని విడిచి పెడుతున్నారా? చిత్తూరు పట్టణములో, తిరుపతి దేవుడి ప్రక్కనే ఉన్న జిల్లా పట్టణములో ఇటువంటి ఘోరకృత్యం జరుగుతూ ఉంటే మనము సిగ్గుతో తల వంచుకోవాలి. అందుకని రౌడీలు ఏమి చేస్తారని కాదు. How to control it? ఇటువంటి విక్టిమ్స్‌ని ఏమి చేయాలని ఆలోచన చేయకుండా - ఇది అరుణగారు, అట్లాగే ఉన్న మాహిళా సంఘాలు, తరువాత పొలిటికల్ పార్టీలు, ఏదో ఒక సంఘం పెట్టి ఆమె వెళ్ళిన తరువాత బయటకు వచ్చారు. అనేక మహిళా సంఘాలు వెళ్ళిన తరువాత ఈ ఇష్యూ బయటకు వచ్చింది. ధర్నాలు చేశారు, రాస్తారోకోలు చేశారు. 152 మందిని అరెస్టు చేశారు. రేప్ చేసినటువంటి రౌడీషీటర్స్‌ని కాదు. అంటే పబ్లిక్ స్పందించి ఆందోళన చేస్తే తప్ప రౌడీలను అరెస్టు చేయలేనటువంటి పరిస్థితి వచ్చింది. 29, 30న - ఈ వేళ 304 వస్తున్నదని నిన్న కూడా అరెస్టు చేయబడిన వారు ఉన్నారు. అంటే ఏదో పేట్రనైజేషన్. ఎవరిది ఉందో నాకు తెలియదు. నేను ఆ పార్టీ అని ఈ పార్టీ అని అనడం లేదు. కాని ఏదో పేట్రనైజేషన్ ఉండడం వల్ల Either with the help of police. ఏమీ ఫరవాలేదని, తరువాత అట్లా కాకపోతే కొంతమంది నాయకులు, లేకపోతే ఇంకా పెద్ద పెద్ద రౌడీలు ఉంటే తప్ప ఇంత నగ్నంగా ఇళ్ళల్లోకి పోయి రేప్ చేసి, ఆ తెల్లవారి పోయి బెదిరించి మీరు చెపితే చంపేస్తాము అన్న పరిస్థితి ఉన్న తరువాత మీ ద్వారా ఒక్క విషయం గుర్తు చేస్తున్నాను. అరుణగారు మన ఎమ్.ఎల్.ఏ. ఇంకా ఇతరులు కలిసి ఏదో ఇస్యూను ఫోకస్ చేయడం కోసం, న్యాయం చేయడం కోసం అక్కడికి వెళ్ళారు. In what way D.S.P. is concerned, Sir. డి.ఎస్.పి. రాజకీయ నాయకుకులను అనుసరించవద్దు అని చెపితే ఇది ఎటుపోతున్నది? రౌడీలను అనుసరించవద్దని చెపితే నేను అప్రిషియేట్‌చేస్తాను కానీ ఇట్లా డి.ఎస్.పి. ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి ఈ ఇష్యూను బయటకు తీసుకువచ్చిన వాళ్ళను అనుసరించవద్దని చెప్పడం, అందులోనూ ఒక ఎం.ఎల్.ఏ, అది కూడా రూలింగ్ పార్టీకిచెందిన ఒకలేడీ ఎం.ఎల్.ఏ.కు 1.1 మ.

వ్యతిరేకంగా అంత ధైర్యంగా చెపుతున్నారంటే ఇక రౌడీషిటర్లు ఎట్లా చేస్తారో ఆలోచించండి. వారు ఇంకా గేంగ్‌రేప్స్ చేస్తారు. అక్కడ హృదయ విదారకమైన పరిస్థితి ఉంది. అక్కడ స్త్రీలు మహిళాశురమర్ధిని అని ఒక సంఘాన్ని పెట్టారు. అంటే ఆడవాళ్ళకు ఎంత కోపంవచ్చిందో? మహిళాసుర మర్ధినిలా ఎవరూ దొరికితే వాళ్ళను కొట్టాలని ఆ సొసైటిలలో మెంబర్స్‌గా చెరుతున్నారు ఆడవాళ్ళు. సారా ఉద్యమంలో ఇది కూడా ఒక ఉద్యమంగా రావచ్చు. స్త్రీలు తమను తాము రక్షించుకోవడంకోసం అక్కడి పట్టణంలోని సొసైటీలో మెంబర్‌షిప్ చేసుకోవలసి వస్తున్నది. ఇకనైనా ఈ ఘటనపై స్పందించి డిపార్ట్‌మెంట్, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. అనేక చోట్లనుంచి ఇలాంటి వార్తలు వస్తున్నాయి. అందువల్ల ఖచ్చితంగా చర్య తీసుకోవాలి. అట్లాగే ఒక పెళ్ళి ఆగిపోయింది. ఆ ఇంట్లో రెండో అమ్మాయినికూడా రేప్ చేశారని మా అనుమానం. ఎవరినైతే రేప్ చేశారో ఫాతిమా అనే ఆ అమ్మాయి తన సిస్టర్ మేరేజ్ ఎటెండ్ కావడంకోసం దుబాయినుంచి వచ్చింది. ఇప్పుడు పెళ్ళి ఆగిపోయింది. వారి తండ్రి స్కిల్‌మీద టీ అమ్ముకొనేవాడు. పేదవాళ్ళ ఇంట్లో ఇట్లా జరిగితే ఇక వాళ్ళను పెండ్లిచేసుకొనేది ఎవరు? అందువల్ల ఆర్థికంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి. అంటే రేప్ చేసి ఏదో 50 వేలు ఇవ్వమని కాదు. ఈ కుటుంబం సర్వనాశనం అయింది. ముగ్గురు పిల్లలు ఘోరంగా అన్యాయానికి గురి అయ్యారు. అందువల్ల వారి పెండ్లి జరగడంకోసం సహాయం చేయాలి. ఇక నేరస్థులను కఠినంగా శిక్షించవలసిన అవసరం ఉంది. డి యస్ పి. ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటుచేశారంటే చిత్తూరు పట్టణంలో ఒక అండర్ వరల్డ్ జరుగుతోంది - That is why he held a press conference against the M.L.A. He must be transferred from that place. Action should be taken for holding such conference. I request the Home Minister to react properly. ఇక్కడ ఏదో పేర్లు చెప్పారని పేర్లమీద కాకుండా ఇస్యూమీద రియాక్ట్ అయి తగిన న్యాయం చేయాలని కోరుతున్నాను. ఫొటోలతోసహా దీనికి సంబంధించిన ప్రెస్ కంటింగ్స్‌ను తమకు పంపిస్తున్నాను. ఇది చాలా బాధాకరంగా ఉన్న పరిస్థితి కాబట్టి అక్కడినుంచి ఈ వివరాలు తెప్పించాము. వీటిని వీలుంటే హోంమినిస్టరుగారికి పంపించండి.

(సంఘటనకు సంబంధించిన పేపర్ కట్టింగ్స్‌ను అందజేశారు)

Smt. Mary Ravindranath (Secunderabad):- Speaker Sir, it is very unfortunate that even to-day we have instances like gang rapes going on in the State. We, as Women Legislators in Assembly hang our heads in shame for such things continue to go on whereas the Police stay as spectators or onlookers. It is very unfortunate that action was not initiated early. My colleague Smt. Galla Aruna has taken up this case, but they kept the whole case pending. It is wonderful to learn that police people are trying to spare the rowdy sheeters and not arresting them immediatley. It is given here that later on only two of them are arrested. They went into the house and committed this gang rape on a small Muslim family. If women cannot stay in their houses, I wonder where they can find

shelter or rescue. This has to be taken very seriously. It is aslo brought to light that persons who have committed gang rape are none other than the rowdy sheeters. Since cases were earlier pending on them the police, the District S.P., D.S.P and the local Inspector should have taken prompt action and should have dealt with them more severaly than leaving them scotfree. They have threatened the family members not to take this issue out. Under these circumstances, I feel, the Police had not acted properly. It is learnt that the D.S.P. is only transfered but not suspended. Such things are going on not only in chittoor, It can happen any where in the State. No woman is safe outside their homes. When they are not safe in their own houses and if the local Inspetor could not do anything why they are not suspended. Transfer is not a solution to this problem. Besides, there is a general feeling that police are lenient towards these culprits. When the victims are scared and not even coming out and registering their complaint and the police instead of going there, learning about the problem and rgistering the complaint, have evaded the whole episode and gave more time to the gangstes to be away. Under these circumstances I feel that the case should be registered under non-bailable section. My friend Smt. G. Aruna said she is asking only compensation to the given to these victims. It is not just one victim but it is three women and tow of them happen to be minor girls. I think it is an easiest thing for any man to rape and give some compensation, but this should not happen. I implead before you that such rowdies should be given life imprisonment. They should be given more severe penalty, a penalty which will really scare them and not just allow them to go ahead with gang rapes and then compensate the families, which generally hapen with poor families. If you are going to throw money at their face, it is a shame not ony to the society, to the women but to the society in general. Smt. G. Aruna has taken up this issue very strongly, but she was criticised. I think that was a very negataive attitude, because we, as women are responsible to this. The responsibility lies not only on the society but on the Government and I hope the Hon'ble Minister for Home will take it very seriously and thereby take severe action against these people, against these gang rapists, so that anyone else trying to indulge in this type of heinous acts will have to think twice before they do

I hope our Home Minister will take these things very seriously and will give an answer as to how he is going to deal with them. Thank you, Sir.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ. చాలా అరాచకంగా జరిగింది. రాత్రి పది, పదకొండు గంటల మధ్య 8 మంది రౌడీలు వాళ్ళ తల్లిదండ్రులను, ఆ ముగ్గురు అమ్మాయిలను నిద్రలేపారు. బయటకు వెడితే చంపేస్తామని చెప్పి పెద్ద అమ్మాయిని పేరెంట్స్ కళ్ళముందే రేప్‌చేశారు. మీరు ఆలోచించండి, మనందరికి పిల్లలు ఉన్నారు. ఆ తరువాత ఇద్దరు ఆడపిల్లల్ని బయట ఓపెన్ స్పేస్ వుంటే ఆ ఓపెన్

దగ్గరకు తీసుకువెళ్ళి వివస్త్రలను చేసి రేప్‌చేస్తుంటే ఆ సమయంలో ప్రక్కనే ఉన్న కాలనీవారు బయట ఏం జరుగుతుందో తెలుసుకొందామని వస్తే వారికి కత్తులు చూపించి బయటకువస్తే చంపివేస్తామని బెదిరించడంతో, వారంతా తమ తమ ఇళ్ళలోకివెళ్ళి బోల్ట్స్ వేసుకోవడం జరిగింది· విచ్చలవిడిగా ఈ అమ్మాయిలను రేప్‌చేసి తారువాత లోపలకు తీసుకువెళ్ళి ఈ ఎనిమిది మంది పేరెంట్స్ ముందు మళ్ళీ చెప్పారు·, ఈ విషయాలను
1·20 బయటకుచెపితే చంపుతామన్నారు·, యి విషయాలు కనుక బయట చెప్పితేమీరు వుండరు,
మ· మిమ్మల్ని చంపేస్తామని చెప్పారు· ఆ భయంతో వారు ఇన్‌ఫర్‌మేషన్ చెప్పలేదు· యివన్నీ అయిపోయిన తరువాత ఎవరికి తెలియదు· యిరోజు అంబెడ్కర్ కాలనీలో ఎమర్జెన్సీకంటే ఇంకా దారుణంగా వున్నది·, యి ఇన్‌ఫర్‌మేషన్ బయట చెప్పకపోతే ఆయన ప్రాణాలకు కూడా త్రెట్ వుండేది· ఫస్ట్, ఇన్‌ఫర్‌మేషన్ అడిగితే, అందులో డిటెయిల్స్ యిలా వున్నాయి- మేము ఒక వారం తరువాత పోయాము· కాలనివారందరిని రమ్మని అడిగాము· సగము మంది మహిళలురాలేదు· వచ్చిన మహిళలను అడిగాము· వారు, మానభంగాలను కాపాడేవిధంగా చర్యలు తీసకోండి అన్నారు· యిద ఓంతో జెన్యుయన్‌గా వున్నది· వారు బహిర్గత ప్లేసెస్‌కు పోవాలంటే, లెట్రిన్స్‌లేవు· సామాన్య కుటంబాలవారు మామిడి తోటల్లకు పోయిన అడవారు తిరిగి సేఫ్‌గా రావడం లేదు· ఇంత నాగరికత పెరిగినా జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో తెల్లవారు జామున పోయినా వారు తిరిగి యింటికి వచ్చేపరిస్థితి లేదు· అంటే .ఎంత అనాగరికతగా - బార్బేరియన్ స్థితిలో వున్నదో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను· ఇంత జరిగితే - ముగ్గురికి మానభంగం జరిగితే డి·ఎస్·పి·, పోలీసులు మానభంగం జరిగింధి ఒక్కరికేనని కావాలని హుషప్ చేశారు·, పోలీసులకు ప్రజలు తిరుగుబాటు చేసే పరిస్థితి లేదు·, బయటకు వచ్చే పరిస్థితి లేదు· పోలీసులు కావాలని ఒక స్ట్రాటజీ ప్రకారంపోయి, వారి యిల్లు డామేజి చేసి, మీమీద కేసులున్నాయి·, వెళ్ళి పోవాలని బయటకు పంపించిన ఘనత యి పోలీసులకే దక్కింది·, ఆ విధంగా జరిగింది· ఆ ఎనిమిది మంది కొత్తవారు కాదు - వారు నొటొరియస్ క్రిమినల్స్· ఇప్పడే కాదు చిత్తూరులో లా అండ్ ప్రాబ్లెమ్‌కు వీరే చాలావరకు కారకులు·, అటువంటివారు, ముషీరాబాదు జైలుకు పంపిస్తే మినిష్టరుగారు ఇంతకు ముందు పేర్లు చెప్పాము· వారు విడిచిపెట్టారు· విసిగి వేసారు లా అండ్ అర్డర్ మెయిన్‌టెయిన్ చేయలేమనే ఉద్దేశ్యంతో నాసా కింద, రౌడీయిజం క్రింద కేసులు బుక్‌చేసి పంపిస్తే వదిలి పెట్టారు·······

ఛైర్మన్:- మినిష్టరుగారు 'విడిపించిన' మాటను ఒక ప్రొసిజర్ ప్రకారం నోటీసు యివ్వాలి····

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- రాజకీయ నాయకుల అండదండలతో యిది జరిగింది·, యిట్ యీజ్ ఆన్ రికార్డు· నేను మాట్లాడినది రికార్డు వున్నది యిరోజు ముషిరాబాదు జైలునుంచి ఎవరు విడిచారు? ఎవరి ఇన్‌స్టిగేషన్‌తో బయటకు పోయారు? నొటోరియస్ రౌడీషీటర్స్‌ను అలా వదలి పెట్టారు· యిరోజు ఒకసారి ఆలోచించండి? ఇది 19 జూలైలో జరిగింది· మినిష్టరుగారు స్టేట్‌మెంటు యిచ్చారు· వాసవ్ మాధవన్

22వ తారీఖున, మరియు 29న అరెస్టు చేశారు. మిగిలిన 6 మంది ఏమయ్యారు. క్వశ్చన్ వేస్తామని భయపడినిన్న అరెస్టు చేశారు. 17న రమేష్‌ను, అర్జున్‌ను అరెస్టు చేశారు. ఇంకా నలుగురు ఏమాయ్యారు? ఎందుకు అరెస్టు చేయలేదు. ఇంత సెన్సేషనల్ యిష్యూలో ఎందుకు యివిధంగా చేయ్యాల్సి వచ్చింది. ఎంత నామూషిగా వుంటుందో ఆలోచించండి? ఇక్కడే జరిగింది కాదు. రాష్ట్రం అంతటా ఇన్‌సిడెంట్సు జరిగాయి. పేరెంట్స్ ముందు జరిగాయి, ప్రజల ముందు జరగలేదు. యిరోజు ప్రజల ముందు జరిగి, పేరెంట్స్ ముందు జరిగింది. విట్‌నెస్ చెప్పడానికి ఎవరూ ముందుకు రావడంలేదు. చిత్తూరు జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో యి విధంగా ధారుణం జరిగిందంటే, మనందరం ఎందుకు? కాబట్టి మిమ్మల్ని కోరుతున్నాను. యి జరిగిన దారుణాన్ని చాలా సివియర్‌గా తీసుకోవాలి. డి.ఎస్.పి. వున్నారు – అతను లా అండ్ అర్డర్ అతని చేతిలో తీసుకోలేదు. ఎవరు అయితే కేసులో వున్నారో వారిని కాపాడడానికి డి.ఎస్.పి. వెళ్లి ఇండ్లను డామేజి చేశారు. అంతే కాకుండా, ఇంతకు ముందు మంజుల అనే అమ్మాయిని మే నలుగురు రేప్ చేశారు. మంజుల ఇల్లు విడిచి 15 రోజులు బయటకు పోయింది. చంపివేస్తారని వెళ్లిపోయింది. యి వార్తలు తెలిసాక వచ్చింది. యి చిత్తూరులో 100 రేపులు జిరగాయి. భయపడి చెప్పలేకపోతున్నారు. అడవారిని అడిగితే మీ ముందు చెప్పలేము మీ ముందు చెప్పడానికి సిద్ధంగా లేము అన్నారు. మీరందరు మమ్మల్ని కాపాడాలంటే, మానభంగాలు జరకుండా చూడాలని మాకు నమస్కారం పెట్టారు. యి విషయం ఆలోచించండి? ఆనాడు కలక్టరు వుండి కూడా చూడడానికి పోలేదు. జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో వుండి, ఆ స్పాట్‌కు పోలేదు. వారిది ఎంత ఇర్రెస్పాన్సిబుల్ బిహేవియరో ఆలోచించండి? మంత్రులు పోలేదు. ఎందుకండి యిద్దరు మంత్రులుండి? యి జిల్లాలో రేపులు జరిగితే మంత్రులు కూడా ఎన్స్పెక్టు చేయకపోతే ఏమిలాభం? ఇంత దారుణం జరిగింది. అందుకని మిమ్మల్ని అడుగుతున్నాను. వీరందరికి కూడా రాజకీయ నాయకులు యొక్క అండదండలు లేకపోతే, ఇన్‌వాల్వు కాకపోతే, ఎందుకు ముందుకు రాలేదు. ఈరోజు ఆలోచించితే చాలా ధారుణంగా వున్నది. లా ఆండ్ ఆర్డర్ కాపాడాలి. అందరూ ఆలోచించుకుని యివన్నిచేయాలి. యి రోజు ముగ్గురు అమ్మాయిలను రేపు చేశారు. పాపము చాలా బాధలో వున్నారు. ఇంకా వారి జీవితాలు ఏమాత్రం వుండడానికి అవకాశం లేదు. ఉద్యోగాలు రావు; పెళ్లిలు చేసుకోలేరు. దయచేసి ముగ్గురికి ఉద్యోగాలు యివ్వండి? ఉద్యోగాలు యిస్తేవారు బ్రతికే అవకాశం వుంటుంది. దయచేసి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అదేమాదిరిగా వారి తల్లిదండ్రులు వున్నారు. చాలా ఓల్డు పేరెంట్సు. ఒక లక్షరూపాయలు కాంపెన్సేషన్ యిచ్చివారు బ్రతికే విధంగా చూడాలి. యిది కూడా కన్‌సిడర్‌చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. డి.ఎస్.పి.ని. వెంటనే సస్పెండ్ చేయాలి.ఇతర పోలీసు అఫీసర్లపై ఏక్షన్ తీసుకోవాలి. ఏక్షన్ తీసుకోకుంటే యి కేసు సెటిల్ కాదు. పోలీసు వారిని రిషఫిల్ చేసి, లా అండ్ అర్డర్‌ను మెయిన్‌టెయిన్ చేయాలంటే, కొత్తగా ఎ.ఎస్.పి.ని పెట్టాలి. చిత్తూరులో లా ఆండ్ ఆర్డర్‌ను కాపాడాలని డిమాండు చేస్తున్నాను ముందు లెట్రిన్స్ కట్టాలి. దురదృష్టవశాత్తూ ఏమీ చేయలేకపోతున్నాము. గవర్నమెంటును కోరేది ఏమిటంటే, వార్‌ఫూటింగులో లెట్రిన్స్ కట్టించాలి. కనీసం, అడవారు బయటకుపోయే పని వుండదు.

బయటకుపోతే మానాన్నికాపాడుకోలేరు. యిది కన్‌సిడర్‌చేయాలని కోరుతున్నాను. అధేమాదిరిగా హౌసు సైట్ పట్టాలు యివ్వలేదు. అది గవర్నమెంటు లాండు, వారికి పట్టాలు యివ్వలేదు. స్ట్రీట్‌లైట్స్ ఆ ఏరియాలో లేవు. నిన్న కొన్నిటికి వేశారు. రోడ్లు, స్ట్రీట్‌లైట్స్ వేసి కాపాడవలసిందిగా కోరుతున్నాను. అన్నిటికంటే ముందు, యి మధ్య రాష్ట్రంలో ఆడవారిపైన మానభంగాలు పెరిగాయి అందుకు మంత్రిగారిని కోరేది ఏమిటంటే, ఒక మహిళా జడ్జి ద్వారా ఎంక్వయిరీ చేయించి ఎవరు అయితే కారకులు వున్నారో వారిపై సీరియస్ ఏక్షన్ తీసుకుని యివన్నికంట్రోలు చేయాలని కోరుతున్నాను. ఒక పార్టీ అని చెప్పడంలేదు. మొత్తం రాష్ట్రంలో కంట్రోలు కావాలంటే యిలాంటి కేసులు చేసినవారికి సివియర్ పనిష్‌మెంటు యివ్వాలి, దీనికి మంత్రిగారు డిలే చేయకుండా ముందుకు రావలసిందిగా కోరుతున్నాను. ఆ విధంగా వస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎం. రామిరెడ్డి:- రాష్ట్రంలోనే మా చిత్తూరు జిల్లా ఎంతో ప్రశాంతంగా వుండింది. కానీ, దురదృష్టవశాత్తూ 1983 నుండి చిత్తూరు టౌన్ యిటువంటి దుర్మార్గాలకు, అరాచకాలకు నిలయం అయిపోయింది.....

(ఇంటరప్షన్)

శ్రీమతి కె. ప్రతిభాభారతి (ఎచ్చెర్ల).- అయన సిగ్నెటరీ కాదు - ఒక్క మాట - ఆ గౌరవ సభ్యులు ఇందాక, నాగేశ్వరరావుగారు మట్లాడుతూ ఏమి చెప్పరంటే, గాంధీ మహాత్ముడు, అర్ధరాత్రి నిర్భయంగా ఒక మహిళ వెళ్లి తిరిగి వచ్చిన రోజు నిజమైన స్వతంత్రం వస్తుందని చెప్పారని అనగా, అది మహాత్మాగాంధీగారు చెప్పలేదు. అది ఎన్.టి. రామారావుగారు అన్నారన్నారు. అటువంటి ఎం.ఎల్.ఎ గారు ఏవిధంగా మాట్లాడుతారో అని భయంతో చెప్పుతున్నాను సార్.

1.30 మ. శ్రీ ఎం. రామిరెడ్డి:- అధ్యక్షా నేను కనుక ఈ సభలో పొరబాటు మాట్లాడివుంటే అందరికి క్షమాపణ కోరుతాను. నాకు బాధ్యత వుంది. ఒక పద్ధతి వుంది. పద్ధతి లేని శాసనసభ్యుడిని కాదు నేను. చిత్తూరు టౌన్ విషయంలో సభ్యులు చెప్పింది వాస్తవమే. ఏమాత్రం అబద్ధం లేదు. ముఖ్యమంత్రి కానివ్వండి. హోం మినిష్టర్ కానివ్వండి ఒక మంచి యస్.పి.ని వేశారు. ఆయన వచ్చాక లా అండ్ ఆర్డర్‌ను చాలా చక్కగా అమలు చేస్తున్నారు. రౌడీని అరెస్టు చేయడానికి వెళ్లి, వీలుపడకపోతే నడి రోడ్డు మీద కాల్చి చంపారు. ఎంతో సంతోషపడ్డాము. లా అండ్ ఆర్డర్ బాగా వుందనే వుద్దేశంతో గవర్నమెంట్ వుంది. సోదర శాసనసభ్యులు ఒక విషయం గమనించాలి. చిత్తూరు జిల్లా తూర్పు మండలంలో గత రెండేళ్ళుగా ఒక ఉన్మాది 22 మంది అమ్మాయిలను - పేద స్త్రీలు అడవికి కట్టెలు కొట్టుకోవడానికి వెడితే - చంపివేశాడు అధ్యక్షా. ఇప్పటివరకు 22 మంది మహిళలు చనిపోయారు. వారి వంటి మీద నగలు వున్నాయని కాదు, కేవలం

ఉన్మాదంతో చంపుతున్నాడు. ఇప్పటివరకు మా జిల్లా యంత్రాంగం ఆ ఉన్మాదిని పట్టుకోవడానికి చర్యలు తీసుకోవడం లేదు. ఆ ఉన్మాదిని పట్టుకోవడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా హోంశాఖా మంత్రిగారిని కోరుతున్నాను. భవిష్యత్తులో యితర స్త్రీలను చంపకుండా పట్టుకోవాలని, ఆ విధంగా వీలుకానప్పుడు కాల్చి అయినా చంపాలని తమ ద్వారా హోంశాఖా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు ఉన్మాది అయిన వ్యక్తి గురించి మాట్లాడారు. ఎంతో అమానుషంగా అత్యాచారానికి పాల్పడిన వ్యక్తుల విషయంలో ఆలోచించడమే కాకుండా, వెంటనే తగుచర్యలు తీసుకోవాలి. ఈ సంఘటనలను గురించి చంద్రబాబునాయుడుగారు స్పష్టంగా చెప్పారు. ఇటువంటి దారుణమైన పరిస్థితి చిత్తూరు జిల్లాలో వుంది. దీనిని రాజకీయాలకు ముడిపెట్టకుండా సమస్య పరిష్కారానికి మనమందరం ప్రయత్నం చేయవసిన అవసరం వుంది. మంత్రిగారు యిచ్చిన స్టేట్‌మెంట్‌లో రేప్‌కు గురికాబడింది ఒకే మహిల అని చెప్పడం జరిగింది. ఈ సంఘటన జరిగిన స్థలానికి వెళ్లి అక్కడి సమస్యలను ప్రజల దృష్టికి తీసుకురావడానికి ఒక ఉద్యమం తీసుకువచ్చిన అక్కడి శాసనసభ్యురాలు శ్రీమతి అరుణకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. వారు ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఒక మహిళ కాదు, ముగ్గురు మహిళలు దారుణంగా మానభంగానికి గురి కావడం జరిగింది. వీరు చేసిన ఉద్యమాన్ని నీరు కార్చడం కోసం శాసనసభ్యురాలు ఈ యిస్యూని ప్రభుత్వ దృష్టికి తీసుకురాకముందు పోలీసు వ్యవస్థ నిర్వీర్యంగా వుండి గూండాలను అరెస్టు చేయలేకపోయారు. కేస్‌ను యిన్‌వెస్టిగేట్ చేయలేకపోయారు. శాసనసభ్యురాలు రంగంలోకి దిగిన తరువాత ఈ సమస్య వెలుగులోకి వచ్చింది. ఆ తరువాత పోలీసులు ఎలర్టు కావడం, వికృాక్ చేయడం జరిగింది. నేరస్థుడు అరెస్టు కాకముందే డి.యస్.పి. స్టేట్‌మెంట్ యివ్వడం, అక్కడ వున్న ఉద్యమాన్ని నీరుకార్చడానికి కేవలం క్రిమినల్స్‌ను ఎంకరేజ్ చేసినట్లు భావించాలి. అతడిని ఖచ్చితంగా అక్కడినుండి ట్రాన్స్‌ఫర్ చేయాలి. (2) అధ్యక్షా, పెండింగ్ ఎంక్వయిరీ, ట్రాన్స్‌ఫర్ అన్నది. Transfer is also not a punishment, Suspension is not a punishment. I am correcting myself that he must be suspended immediately. They must be externed from the district for some time. (3) చిత్తూరులో జరిగినటువంటి దారుణాలు ఒకటొకటిగా చాలా చెప్పడం జరిగింది. వీటన్నింటినీ అదుపులోకి తీసుకురావాలంటే 376 సెక్షన్, రేప్‌కు సంబంధించిన సెక్షన్‌లో సవరణలు తీసకురావాలి. గౌరవసభ్యురాలు శ్రీమతి అరుణ మాట్లాడుతూ దోషులు కఠినంగా శిక్షించబడే విధంగా క్రొత్త చట్టాన్ని రూపొందించాలనే అంశాన్ని చెప్పడం జరిగింది. సెక్షన్ 35 క్రింద నాన్‌బెయిలబుల్ మాత్రమే కాకుండా శిక్ష కూడా పడే విధంగా చట్టాన్ని రూపొందించి సి.ఆర్.పి.సి.లో యిన్‌కార్పొరేట్ చేయబడింది. ఈ సంఘటనను దృష్టిలో వుంచుకొని సెక్షన్ 376లో కూడా మార్పులు చేయాలి. చాలా మంది రేప్‌కు గురి అయినా చెప్పలేని పరిస్థితిలో వున్నారు. సాంస్కృతిక జీవన విధానం వల్ల సిగ్గుతో, బయటపడితే భవిష్యత్తులో వివాహం

కాదేమోనని, తమ జీవితం దుర్భరం అవుతుందనే బాధాకరమైన పరిస్థితులో వారు బయటకు చెప్పలేని దుస్థితి వుంది కాబట్టి ఇటువంటి నేరస్థులను అరెస్టు కాగానే బెయిల్ రానివిధంగా 'టాడా' క్రింద ఆరు నెలలో, సంవత్సరమో జైలులో వుంచే విధంగా చట్టాన్ని సవరించడానికి గాను హోం మినిష్టరుగారు, సమరసింహారెడ్డిగారు ప్రయత్నం చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. (4) గ్యాంగు రేప్‌కు పాల్పడిన వారు జైలు నుండి వచ్చి రేప్ చేయడం జరిగింది. ఇంతకుముందు చిత్తూరులో రాజకీయంగా ఏమి వున్నప్పటికీ వీరు స్వేచ్ఛగా తిరుగుతున్నారు. చట్టప్రకారం వెంటనే ఈ నిందితులను జిల్లా బహిష్కారం చేయవచ్చు. చట్టప్రకారమే ఆవిధంగా చేయవచ్చు. దీనివల్ల యిన్‌వెస్టిగేషన్ తాపీగా జరుగుతుంది. అమాయక స్త్రీలను మరికొందరిని బలిగానే అవకాశం వుండదు. ప్రభుత్వం వెంటనే దీన్ని ప్రకటించాలి. 2 సంవత్సరాలో, 5 సంవత్సరాలో బహిష్కరించే అధికారం ప్రభుత్వానికి వుంది. (5) మహిళా జడ్జితో వెంటనే యిన్‌వెస్టిగేషన్ చేయించండి. రూలింగ్ పార్టీ సభ్యురాలు ఉద్యమంలో వుండి ఆమె స్పష్టంగా ముగ్గురు స్త్రీలు రేప్ కాబడినట్లుగా చెబుతున్నారు. మంత్రిగారి సమాధానం. యిన్‌వెస్టిగేషన్ యిందుకు భిన్నంగా వుంది. మహిళా జడ్జితో జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయించవలసిందిగా తమద్వారా కోరుతున్నాను. మంత్రిగారు ఇందుకు ఒప్పుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

Sri Mohd. Amanullah Khan (Chandrayangutta):- It is a shameful thing on the part of the Government. Gang rape is committed to two to three sisters, ఇందులో 20 సంవత్సరాల యువతి రేప్ కాబడినట్లుగా వ్రాశారు. కానీ తల్లిదండ్రుల ముందే ముగ్గురు అక్కాచెల్లెళ్ళను గ్యాంగ్ రేప్ చేసినట్లు తెలిసింది. ఆ విషయంలో నిందితులను యిప్పటివరకు అరెస్టు చేయలేదు. అసెంబ్లీ ఈ క్వశ్చన్ వచ్చిన తరువాత వాళ్ళను అరెస్టు చేశారు. ఇంటరాగేట్ చేయలేదు. చిన్న క్రైమ్ చేస్తేను పోలీసులు వెళ్ళి ఇండ్లలో దౌర్జన్యం చేసి, తలుపులు పగలగొట్టి అరెస్టు చేసి, , హెరాస్ చేసి నెలవరకు పోలీసు స్టేషన్‌లో పెడతారు. ఈ విషయంలో పోలీసులు కొల్యూడ్ అయినట్లుగా కనబడుతుంది. డి.యస్.పి. పర్సనల్‌గా కాన్‌స్పిరసీగా వుండి, రౌడీల నుండి లంచాలు తిని వారికి యింటరెస్టు వుండి డి.యస్.పి. చేయించినట్లుగా కనబడుతుంది. ఐ.పి.సి. 20 (బి) లో కాన్‌స్పిరసీ గురించి వున్నది. డి.యస్.పి.ని సస్పెండ్ చేయడం కాదు. అరెస్టు చేయాలనేది మా డిమాండ్. (2) ఎనిమిది మందిలో యిద్దరో, ముగ్గురో అరెస్టు అయినారు. వారికి బెయిల్ రావడానికి వెరు రికమెండ్ చేశారు? సెక్రటేరియట్ నుండి, హోం మినిష్టర్ సెక్రటేరియట్ నుండి, వారికి జైలునుండి రావడానికి ఎవరు హెల్ప్ చేశారనేదానికి ఎంక్వయిరీ కావాలి.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, వారు ఏమి మాట్లాడుతున్నారో అర్థం చేసుకొని మట్లాడమనండి. హోం మినిష్టర్ సెక్రటేరియట్‌నుండి ఎవరు యిప్పించారు? గుడ్డెద్దు వెళ్ళి చెలో పడింది అన్నట్లు మాట్లాడుతున్నారు. పేర్లు

చెప్పమనండి. వారు మాట్లాడింది రికార్డులోకి పోతోంది. వారు మాట్లాడింది నాకు అర్థం కావడంలేదు. Let them verify. Let them prove it. Home Minister is in no way connected with the release of any convict.

(ఇంటరప్షన్స్)

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- వారే వొదిలిపెట్టారు

శ్రీ డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి.- కూర్చోండి, మిమ్మల్ని అనలేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్.- అధ్యక్షా, నేను సూటిగా చెబుతున్నాను. రౌడీలు జైలులో వున్నారు. ఎవరి సిఫారసు మీద, ఎవరి బెయిల్ మీద, హోం డిపార్ట్మెంటు, హోం మినిష్టర్, ఎవరి సిఫారసు మీద బెయిలుపై బయటకు వచ్చారు? సూటిగా సవాలు చేస్తున్నాను.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- అర్థం లేకుండా మాట్లాడుతున్నారు. ఏమిటండీ? మీ యిష్టం, మాట్లాడించండి. వారు ఏది మాట్లాడితే అది రికార్డులోకి పంపుతున్నారు. ఆధార రహితంగా మాట్లాడుతూ వుంటే రికార్డులోకి పంపుతే ఎలా? ఎవరు ముద్దాయిలు, ఏమిటి అనేది తెలీకుండా మాట్లాడుతున్నారు.

ఛైర్మన్:- వారు చెప్పేది ఏమిటంటే ఎవరి సిఫారసుమీద, ఎవరి రికమండేషన్ మీద జరిగిందనేది యిన్వెస్టిగేషన్ చేయించవలసిందిగా కోరారు దీని వెనుక రాజకీయనాయకులు వున్నారని అంటున్నారు. అమానుల్లాఖాన్‌గారూ. ప్లీజ్ కేరీ ఆన్.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, వన్ సెకండ్ సర్. నాకు అవకాశం యివ్వండి. కాంట్రావర్సీ కాదు సర్.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి (తంబళ్ళపల్లి):- చంద్రబాబునాయుడికి అవకాశం యిస్తే నాకు కూడా యివ్వండి. సభకు ఎంటర్ అయాక యింతవరకు నేను మట్లాడలేదు. వారికి అవకాశం యిస్తే మాకు కూడా కావాలి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, నన్ను కంప్లీట్ చేయనీయండి. రెండు నిముషాల్లో ముగిస్తాను.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి:- అధ్యక్షా, ఆయన లేస్తే నేనూ లేస్తాను. ఆయన మాట్లాడితే నేనూ మాట్లాడతాను. 1.40 మ.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము - 19-7-92వ తేదీన చిత్తూరు జిల్లాలో స్త్రీలప్తై జరిగిన అత్యాచారము గురించి.

శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి (యాఖుత్‌పురా):- అధ్యక్షా, మా సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు, ఆయన ఈయన లేవడం ఏమిటి? మాకు అర్థం కోవడం లేదు. ముందుగా మా సభ్యుడిని మాట్లాడనీయండి.

(యం.ఐ.యం. సభ్యులంతాలేచి నిలబడ్డారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది చాలా క్లియర్ యిస్యూ. అందరూ ఖండించవలసిన విషయం.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, రేప్ చేసే ముందు రౌడీలు జైలులో వున్న వషయం నిజమేనా? జైలునుండి బయటకు రావడానికి ఎవరు బెయిలు యిచ్చారు? ఎవరు సిఫారసు చేసారు అని అడుగుతున్నాను. తల్లిదండ్రుల ముందు ముగ్గురు అక్కచెల్లెళ్లను రేప్ చేసినప్పటికి, పోలీసులు కొల్యూడ్ అయి ఒకరినే రేప్ చేసినట్లుగా కేస్ బుక్ చేశారు. ఇద్దరు మైనర్ సిస్టర్స్‌ను కూడా రేప్ చేశారు. ముగ్గురి విషయంలో రేప్ కేసులను రిజిస్టర్ చేస్తారా? రేప్ విషయంలో అసెంబ్లీలో యింత పెద్ద చర్చ జరిగింది. రేపు పేపర్లలో వస్తుంది. అప్పుడు వారి గతి ఏమిటి? మనందరికి అక్కాచెల్లెళ్లు వున్నారు. హోం మినిష్టర్‌గారు కోపంగా లేస్తారు. వాళ్ల కల్చర్ అలా వుంది.

డాక్టర్. యం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, కోపం లేదండీ, ఊరికే, అనవసరంగా బ్లేమ్ చేస్తూ వుంటే అన్నాను. ఆయనే కోప్పడుతున్నారు. వారు విషయం తెలియకుండా మట్లాడుతూ వుంటే చెప్పాను. విషయం తెలుసుకొని మాట్లాడండి. విషయం తెలియకుండా మట్లాడవద్దు అని చెప్పాను. రౌడీ షీటర్స్ జైళ్లలో వుండరా?

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- క్రొత్తగా మాట్లాడనక్కర లేదు. మీరు కూర్చొండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- మంత్రిగారు సమాధానం యిచ్చారు. గూండా యాక్టు క్రింద పంపించారని.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- సమాధానం చెబుతాను, మీ అపార జ్ఞానానికి నూటికి నూరు పాళ్లు సమాధానం చెబుతాను.

(బెల్)

ఎవరెవరయిందీ చెబుతాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– 376 సెక్షన క్రింద కేసును నమోదు చేయడమే కాకుండా నాసా, టాడా చట్టాలను యూజ్ చేసి వారిని ఒక సంవత్సరం అయినా జైలులో పెట్టి ఎంక్వయిరీ చేస్తేనే, ఎంక్వయిరీ కంప్లీట్ అవుతుంది. ముగ్గురు సిస్టర్స్‌కు రేప్ జరిగిన సంగతి పేపర్‌లో వస్తే వారిని ఎవరూ వివాహం చేసుకోరు. ప్రభుత్వం వారు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున ముగ్గురు సిస్టర్స్ పేరిట ఫిక్స్, డిపాజిట్ చేయాలని కోరుతున్నాను. 376 సెక్షన్ అసెంబ్లీ ద్వారా అమెండ్‌మెంట్ తీసుకువచ్చి రేప్ ప్రూవ్ కాగానే ఎఫ్.ఐ.ఆర్. రాగానే ఆరు నెలల వరకు బెయిలు యివ్వకుండా చట్టాన్ని మార్చవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. వెకంటేశ్వరరావు:– అధ్యక్షా, చిత్తూరులో, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన ఘటన గురించి శాసనసభ్యురాలు, సోదరి అరుణ చాలా వివరంగా చెప్పారు. రేప్‌కు గురి అయింది ఎందరు, ఒకరా, యిద్దరా, ముగ్గురా అనేది సమస్య కాదు. యస్.పి. ఒక్కరు అని అన్నారు. ఒక్కరైనప్పటికి అరెస్టు చేసింది ఎప్పుడు అధ్యక్షా? పేరుపొందిన గూండాలు అని హోం మినిష్టరుగారు యిచ్చిన నోట్ లోనే వుంటే ఆ గూండాలను అరెస్టు చేయడానికి ఎన్ని రోజులు పట్టిందండీ? నేను మనవి చేసేది ఒకటే. నిజనిర్ధారణ కమిటీలో అన్ని పార్టీల వారు, కాంగ్రెస్, కమ్యూనిస్టు అనే విచక్షణ లేకుండా, అన్ని పార్టీల వారు కలిసి విచారణ చేసి ముగ్గురిని సామూహిక మానభంగం చేశారని చలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఏ స్త్రీ కూడా ఆమెపై మానభంగం జరిగినప్పుడు ఎంతో బాధతో కాని చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. తోటి సోదర శాసనసభ్యుడు చెప్పినట్లుగా హోం మినిష్టర్ మీద కూడా అనేక ఆరోపణలు వస్తాయండి. ఎంతో సహనంతో హోం మినిష్టర్‌గారు వ్యవహరించాలి. ఆయనకు ఏమి సంబంధం అండీ? గూండాలను శిక్షించే విషయంలో అనేకమంది అనేక సలహాలు యిస్తారు. ఎవరు బాధ్యులో వారి పేర్లు యిస్తారు. పేర్లు యిచ్చినప్పుడు మీకు కోపం ఎందుకండీ? నేను మనవి చేసేది ఒక్కటే. అక్కడ సామూహిక మానభంగం జరిగిన మాట వాస్తవం. అనేకమంది చెబుతున్నారు. కావాలని పోలీస్ డిపార్ట్‌మెంట్ దాచిపెడుతోంది. సస్పెన్షన్ అనేది పెద్ద పనిష్‌మెంట్ కాదు. సగం జీతం వస్తూ వుంటే కూర్చోవచ్చు. డి.యస్.పి.ని ట్రాన్స్‌ఫర చేయడమే కాకుండా సస్పెండ్ చేయాలి. అతను బాధ్యత గల స్థానంలో వుండడానికి వీలు లేదు. అక్కడ న్యాయ విచారణ జరిపించండి. అక్కడ మూడు మానభంగాలు జరిగినట్లుగా తెలుస్తోంది. చిత్తూరులో అనేక విషయాలు జరుగుతూ వుంటే పిచ్చివాడు చేశాడు అనే పద్ధతిలో చర్చ రావడం దురదృష్ట కరం. డి.యస్.పి.ని సస్పెండ్ చేయించండి. న్యాయవిచారణ జరిపించండి. ఆ రకంగా కఠిన చర్యలు తీసుకుంటే తప్ప వీలు లేదు. మరొక సూచన ఏమంటే ఇలాంటి మాన భంగాలు చేసిన గుండాలకు బెయిల్ దొరకకుండా చేయాలి. న్యాయశాస్త్ర నిపుణులతో ఆలోచించి బెయిలబుల్ సెక్షన్ కాకుండా చట్టాన్ని సవరించే అవకాశం ఉన్నదేమో 1.50 పరిశీలించమని విజప్తి చేస్తున్నాను. అదే విధంగా అతి సామాన్యమైన కుటుంబం. మ. వాళ్లకు పెళ్లి కావడం చాలా కష్టం. దీని విషయంలో ప్రభుత్వం స్పందించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. న్యాయవిచారణ జరిపించండి. డి.ఎస్.పి. ని సస్పెండ్ చేసి ఆ రకంగా న్యాయం జరిగేట్లు చూడండి. భవిష్యత్తులో పోలీసు

ఆక్షేసర్లకు, గుండాలకు ఇలాంటి భయం కలగాలంటే ఈ చర్య తీసుకోవడం ద్వారానే సాధ్యమవుతుందని మనవి చేస్తున్నాను. హోం మంత్రిగారిని పాజిటివ్‌గా స్పందించమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సర్ హౌసుకి ఇన్‌ఫర్మేషన్ ఇవ్వాలి. ***

ఛైర్మన్:- వాటీజ్ ఇట్ పాయింటాఫ్ ఆర్డర్?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇన్‌ఫర్మేషన్ సర్.

(అంతరాయం)

శ్రీ వి. జగపతిరావు (కరీంనగర్):- అది ఇక్కడ అప్రస్తుతం. 304 మీద చర్చ జరుగుతోంది.

Sri D.K. Samarasimha Reddy:- Are you allowing Mr. Chandrababu Naidu's remarks to go into the records.

(Interruptions)

Chairman:- They are deleted from the proceedings చంద్రబాబు నాయుడుగారూ ఇందాక మీరంతా మాట్లాడినప్పుడు అందరూ ప్రశాంతంగా విన్నారు మీరు కూడా ప్రశాంతంగా వినాలి. కో ఆపరేట్ చేయాలి.

శ్రీ వి. జగపతిరావు:- అధ్యక్షా, వుమన్స్ అట్రాసిటీస్ మీద జరిగిన సందర్భంలో ఇతర సబ్జక్టులు తీసుకు వచ్చి సభలో మాట్లాడడం మంచిది కాదు. ఈ సభ్య సమాజానికి తలవంపులు తీసుకు వచ్చే చిత్తూరు సంఘటన విషయంగా సభలో వ్యక్తపరచిన అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను. ఈ క్రైం ప్రొఫెషనల్ క్రిమినల్స్ ఎవరియితే ఉన్నారో, క్రిమినల్స్‌తోబాటు క్రైం చేసే వాళ్లను ప్రోత్సహించే వాళ్లను, వాళ్లకు అంబ్రెల్లా ప్రొవైడ్ చేసేవాళ్లను కూడా శిక్షించాలని సభకు మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది కాకుడా రాజకీయాలకు అతీతంగా, రాగ ద్వేషాలకు అతీతంగా, పర్సనల్ కక్షలకు అతీతంగా ఈ సబ్జక్టును డిస్కస్ చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఎందుకంటే ఇక్కడ ఎవరినీ ఉద్దేశపూర్వకంగా రాజకీయాలకు సంబంధించిన సమస్య కాదు. ప్రొఫెషనల్ క్రిమినల్స్‌ను, ఈ సంఘటనలో ప్రత్యేకంగా ఇన్‌వాల్వ్ అయిన వాళ్లను, వాళ్లకు అంబ్రెల్లా ప్రొవైడ్ చేసి వాళ్లను తప్పకుండా శిక్షించాలని అది ఎంత శిక్ష అయినా ఫర్వాలేదని అనుకుంటున్నాను. కానీ దీనిలో రాజకీయ వాకడ నాకు ఎక్కువ కనపడతోంది. ఎవరో వ్యక్తులను దీనిలో లాగాలని కనపడుతోంది. అది రాకుండా చూడాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

*** Expunged as ordered by the chair.

Dr. J. Geetha Reddy:- At the outset. I would like to complement my colleague, Mrs. Aruna for being brave enough to bring up this point in front of you through the Members of the Assembly. ఇక్కడ స్టేట్‌మెంట్ చూస్తుంటే మూడు పాయింట్లు గుర్తుకు వస్తున్నాయి. అంబేద్కర్‌నగర్, చిత్తూరు డిస్ట్రిక్ట్, ఫాతిమా మైనారిటీ లేడి. అంటే చిత్తూరులో ఎబోడాఫ్ లార్డ్ వెంకటేశ్వరా, అంబేద్కర్‌నగర్ A leder who had dedicated to the uplift of the weaker sections. అదీకాకుండా మైనారిటీస్‌కు మనం రక్షణ ఇస్తున్నామని చెప్పకుండా ఒక మైనారిటీ కుటుంబంలో, తల్లి దండ్రుల ముందు ఇంత దారుణంగా వారిపై గ్యాంగ్ రేప్ జరిగిందంటే ఈరోజు తలవంచుకుని సిగ్గుతో కుమిలిపోవాలి. అలాగే ఇంతమంది పేరెంట్స్ ఇక్కడ ఉన్నారు. Sir, it is the gruesome crime but the colour is worse on account of its happening in front of the parents. What can be worse than this crime. ఎక్కడ చూసినా రేప్స్. This has become the order of the day. ఇంతకు ముందు కూడా మీకు తెలుసు. Gang rapes have been taken place in Prakäsam district. If is the order of the day..... ఇలాగే గ్యాంగ్ రేప్స్ ఆర్డర్ ఆఫ్ ది డే అనవచ్చు. మన హోం మంత్రిగారు ఇంకా కఠినంగా వాళ్ళను శిక్షించాలి. ఇక్కడ చెప్పారు 8 మంది ఉన్నారని. 8 మంది ఉన్నప్పుడు నలుగురికి శిక్ష వేయడం జరిగింది. మిగతా 4 ఏమయ్యారు? ఈ ప్రశ్నకు వారు ఇప్పుడే ఇక్కడే జవాబు ఇవ్వాలి. ఆ తరువాత డి.ఎస్.పి.కి ఏమి సంబంధం. The D.S.P. is supposed tc be the law- protector, but he he has became law-breaker లా బ్రేకర్‌గా ఎలక్టయిన ఒక ప్రతినిధికి వ్యతిరేకంగా ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టి అవిడను అనుసరించవద్దు అని చెప్పడం ఏమిటి? అతనిపై తగు చర్య తీసుకోవాలి. ఆయనను సస్పెండ్ చేయడం కాదు డిస్మిస్ చేయమని కూడా కోరుతున్నాను. He is supposed to be the protector of the Law. రేపయిన వాల్లల్లో ఇద్దరు మైనర్స్ ఉన్నారు. లాటాఫ్ సెక్షన్ కోట్ చేసారు. ఆ నెంబర్లు అన్నీ నాకు అర్థం కావు. నోమెనీ సెక్షన్ 307, 354, 376, 354, 302 ఇన్ని అంకెలకు బదులు వాళ్ళను అరెస్టు చేసి విగరస్ ఇంప్రిజన్‌మెంట్ ఇస్తే బాగుంటుంది. నేను సౌదీలో కూడా పనిచేసి వచ్చాను.. మిడిల్ ఈస్ట్‌లో కూడా ఇక్కడున్న ముస్లిం సోదరులకు తెలిసే ఉంటుంది. దొంగతనం చేస్తే చెయ్యి నరుకుతారు. మాన భంగం చేస్తే వాళ్ళను బజారులో నిలబెట్టి ఉరి తీస్తారు. మెడ నరుకుతారు. పేరెంట్స్ ఎదుట ఇంత అన్యాయంగా దారుణంగా ఇంత అత్యాచారం జరిగింది అంటే.. Even the castration is the very small punishment, Sir. So I have full sympathies with Mrs. Aruna. I want the Home Minister to give some answer to it, otherwise I will plead my lady Members to stand in the House/today if the Home Minister does not give satisfactory answer.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము - 19-7-92వ తేదీన చిత్తూరు జిల్లాలో స్త్రీలపై జరిగిన అత్యాచారము గురించి.

శ్రీ ఎం.బి.చౌహాన్(దేవరకొండ):- అధ్యక్షా, ఫస్టు నేమ్ ఉన్న అరుణగారు ఇంకా ఇతరనాయకులు మాట్లాడారు. హోంమంత్రిగారు లాఠీచార్జి చేసేలాగా ఉన్నారు ఎందుకంటే ముగ్గురు జీవితాలు నాశనం అయ్యాయని ఇవ్వాళ గడిచినదాని వల్ల తేలింది. వివాహం సెటిల్ అయింది కూడా ఎత్తిపోయింది. గౌరవ సభ్యులందరూ ఏవో విషయాలు మట్లాడారని హోం మినిష్టరుగారు కక్ష సాధింపుగా దీనికి జవాబు ఇచ్చి ఈ విషయానికి అన్యాయం చేయకుండా చేయాలి. ముఖ్యంగా ఈ రేపుకు గురయిన ముగ్గురిలో అర్హత ఉన్నవాళ్లకు ఉద్యోగాలు కల్పించాలని ఏ అర్హత ఉంటే ఆ క్యాటగిరి పోస్టు వాళ్లకు ఇవ్వాలని కోరుతున్నాను. వృద్ధులయిన తల్లిదండ్రులు అధ్వాన్న పరిస్థితిలోకి ఈడ్చబడ్డారు కాబట్టి వాళ్లకు నష్టపరిహారం కనీసం లక్ష రూపాయలు చెల్లించాలని కోరుతున్నాను మూడవది
2.00 గీతారెడ్డిగారు చెప్పినట్లు ఆ డి.ఎస్.పి శాంతి భద్రతలు కాపాడే అధికారి. ఒక గౌరవ
మ. సోదరీమణి అరుణగారు ఇనీషియేట్ చేస్తే, పేపర్ స్టేట్‌మెంట్ అంతా వారు చదవలేదు కాని అయన ఎస్.పిని కూడా ఛాలెంజ్ చేస్తూ, ఎస్.పి సారాయి పట్టాడు. ఇది రిక్షా వాడు కూడా పడతాడు అని ఉన్నతాధికారిని కూడా సవాలు చేసిన ఆ డి.ఎస్.పి ని డిస్‌మిస్, సస్పెండ్ ఎట్లా అధికారం ఉంటే అట్లా చెయ్యాలి, పోలీసు అధికారి ప్రెస్‌కు వెళ్లి తన బాస్‌ను క్వశ్చన్ చేశాడంటే, వెంటనే అతడిని డిస్‌మిస్ చేయాలి. అపోజిషన్ నుంచి వచ్చిన విమర్శనలు, సూచనలు కానీ స్పోర్టివ్‌గా తీసుకుని, అవివాహిత అమ్మాయిల గొంతు కోశారు కనుక ఉద్రేకంతో ఈ కేసుకు అన్యాయం చేయ్యకుండా, న్యాయం చేయ్యాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, చిత్తూరు జిల్లా, చిత్తూరు ప్రాపర్‌లో జరిగిన విషయాన్ని గౌరవసభ్యులు అంతా కూడా చెప్పారు. ఏ విధంగా ముగ్గురు అమ్మాయిల మీద అత్యాచారం జరిగిందో చెప్పారు. మంత్రిగారి దృష్టికి ఒకటే తెస్తున్నాను. ఒక పాత సంగతి చెప్పాలి. కొండవీటి రాజా అనే రౌడీషీటర్ ఉండేవాడు. అతడి శిష్యులు, వీరంతా కలసి అక్కడ దౌర్జన్యం, అక్రమాలు చేసి, ఏ మాత్రం భయం లేకుండా అక్రమాలు చేస్తున్నారు. ఈ సంఘటన జరిగిన తరువాత మా పార్టీ నుంచి కొందరం వెళ్లి గొడవ చేశాము. ఈ విధంగా అక్రమాలు, అన్యాయాలు జరిగాయన్నీ, పేద స్త్రీల మీద అత్యాచారాలు జరిగాయన్నీ చెప్పాము, కాంగ్రెస్ పార్టీకి చెందిన అరుణగారు ఈ విషయాన్ని బయట పెట్టడం జరిగింది. దీని వెనుక ఏదో హస్తం ఉంది, బ్యాక్ చేస్తున్నారు అని చెబుతున్నారంటే కొంత అనుమానం ఉంది. హోం మంత్రిగారికి బాధ్యత ఉంది. చెప్పాలి. శాసన సభ్యురాలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి, అన్యాయాలు జరిగాయి, అక్రమం జరిగింది, అత్యాచారం జరిగింది అని అంటే, గొంతు చించుకుని అరుస్తుంటే ఆ జిల్లాకు చెందిన

(సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మంత్రులు కానీ శాసనసభ్యులు కానీ సపోర్టు చేయ్యలేదు, ఎంకరేజ్ చేయ్యలేదు. దీని వల్ల అనుమానం వస్తోంది. లోకల్‌గా ఉండే నాయకుల హస్తం ఉండి ఉంటుందని కనుకనే

సపోర్టు చేయ్యలేదని అనుమానం వస్తోంది. ఈ జిల్లాలో ఇంతకుముందు రాంమోహన్ రెడ్డిని కిడ్నాప్ చేశారు. ఎంక్వయిరికి అక్కడకు డి.ఐ.జి. వచ్చారు ఆయన దృష్టికి తేసుకువెడితే ఏమీ జరగలేదు అన్నారు ఎంక్వయిరీ కూడా లేకుండా రాంగ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఖచ్చితంగా అనుమానం వస్తున్నది ఆ డి.ఎస్.పి.కి డి ఐ జి పోలీసు డిపార్ట్మెంట్, లోకల్‌గా ఉండే రాజకీయ నాయకుల మద్దతు ఉంది. ఈ రౌడి షీటర్స్‌ని కఠినంగా శిక్షించాలి వారి ఇష్టారాజ్యంగా చేస్తున్నారు. నాన్‌బెయిలబుల్ కేసు పెట్టండి, ఏం పెట్టండి, ఎట్లాగో బెయిలు తేసుకుని బయటకు వస్తున్నారు. డి ఎస్ పి ఇష్టం వచ్చినట్లు శాసన సభ్యురాలి మీద ప్రెస్ స్టేట్‌మెంట్ ఇస్తున్నారు సెలవు పెట్టారు కనుక యాక్షన్ తేసుకోలేము అంటే ఎట్లా? వారి తప్పులుంటే సెలవు పెట్టి రాజకీయ నాయకులను, శాసన సభ్యులను దూషించడం, వారిప్పై అభాండాలు వేయడం, ప్రెస్‌లో తిట్టడం తరువాత డ్యూటీలో చేరితే సరిపోతుందా? ఈ విధంగా చెయ్యడం న్యాయమా? అక్రమం ఇది. ఆ డి ఎస్ పిని సస్పెండ్ చేసి, ఆ కుటుంబాలకు రు. 1 లక్ష ఎక్స్‌గ్రేషియా ఇచ్చి, ఆ అమ్మాయిలకు ముగ్గురికి ఉద్యోగాలివ్వాలి. మహిళా జడ్జితో ఎంక్వయిరీ చేయించాలి.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- సీతారాంగారూ మాట్లాడండి.

శ్రీమతి పి. శమంతకమణి:- మహిళా సభ్యురాలికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- అప్పుడప్పుడు సమస్య మీద వారయినా మాట్లాడవచ్చు. ఆమెకు కూడా ఇస్తాను. రెండు నిమిషాలు వారికి ఇస్తాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. సీతారాం:- ముందు ఆమెకే ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- ముందు ఆమెకు ఇస్తే అంతే. మీరు మాట్లాడండి. తరువాత ఆమెకు ఇస్తాను. రెండు నిమిషాలు మాట్లాడండి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- ఒక్కొక్క పార్టీకి ఒకరికి ఇచ్చేవారు. రిప్లయ్ వచ్చిన తరువాత క్లారిఫికేషన్స్ అడిగేవారు.

మిస్టర్ స్పీకర్:- నిజమే. ఒక్క నిమిషం మాట్లాడనివ్వండి.

డా. ఎం.వి మైసూరారెడ్డి:- ఒక్క నిమిషం కాదు అరగంట మాట్లాడనివ్వండి నియమ నిబంధనలు గాలికి వదలి, మీ ఇష్ట ప్రకారం మాట్లాడనివ్వండి. మాకేం అభ్యంతరం? మీ డిస్క్రిషన్. మేము ఏం చెబుతాము?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇటీజ్ టూ మచ్ సర్

శ్రీ టి. సీతారాం:- హోం మంత్రిగారు ఆ విదంగా మాట్లాడకూడదు. ఆయన బెదిరిస్తున్నారా?

మిస్టర్ స్పీకర్.- హౌస్ అడ్జర్న్ చేసి పోతాను. నేను చెబుతాను కదా? చెప్పనిచ్చే సమాచారమే లేదు

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.- ఎమిటి సార్ ఇది?

మిస్టర్ స్పీకర్:- మీరు ఆర్డర్స్ ఇచ్చేవారు సీతారాంగారూ మీకు అవకాశం ఇస్తే గొడవ అవుతోంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-ఆర్డర్ వెయ్యడం లేదు మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాము ఈనాడు మీరు శ్రీపాదరావుగా కాదు. సభాపతిగారు. హోం మినిస్టర్‌గారు మిమ్మల్ని నియమ నిబంధనలు గాలికి వదలి పెడుతున్నారు అన్నారు. అతను ఆ మాటలు ఉపసంహరించుకోవాలి. ఇది మహాదారుణం. స్పీకర్ స్థానాన్ని గౌరవించాలి. కట్టుబడి ఉండాలి. నియమ నిబంధనలు గాలికి వదలి సమయం ఇస్తున్నారంటే ఎట్లా? కోర్టు తీర్పు వల్ల వారికి బాధకలగవచ్చు. ఆ కోపం మీ మీద తీర్చుకోవాలా? ఆ మాట వారు విత్‌డ్రా చేసుకోవాలి.

మిస్టర్ స్పీకర్:- మళ్లీ సబ్జెక్టు వేరేదానికి మళ్ళింది.

డా. యం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- మాట వినకుండా అందరూ మాట్లాడితే ఎట్లా? నన్ను ఎట్లా డిక్టేట్ చేస్తారు మీరు?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– నేను డిక్టేట్ చేయ్యలేదు మీరు అపార్థం చేసుకున్నట్లున్నారు. ఒక్క మాట వినండి.

మిస్టర్ స్పీకర్:– అపార్థం కాదు. గాలికి వదిలేసి అని అన్నారు. ఆ మాట అనరాదు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– నియమ నిబంధనల ప్రకారం పార్టీకి ఒక్కరికి ఇచ్చేవారు. నియమ నిబంధనలు లేకుండా పేర్లు లేని వారిని మాట్లాడనిస్తున్నారు మీ డిస్క్రిషన్ మాట్లాడనివ్వండి అన్నాను.

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు కూడా మీ మాటలు విత్‌డ్రా చేసుకోవాలి పేరు ఉంది.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– కొందరు లేని వారు కూడా మాట్లాడారు. చాలామంది మాట్లాడారు. రిప్లయ్ వచ్చిన తరువాత, క్లారిఫికేషన ఇప్పించండి. అన్నాను.

మిస్టర్ స్పీకర్:– ఆ మాట అనాలి. గాలికి వదిలేసి అనే మాట అనరాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– హౌస్ డిగ్నిటీని మెయిన్‌టెయిన్ చెయ్యకపోతే మనందరం హౌస్ వదలి వెళ్ళిపోదాము.

మిస్టర్ స్పీకర్:– డిగ్నిటీ ఎవరూ మెయిన్‌టెయిన్ చెయ్యలేకపోవడం జరుగుతోంది. వెళ్ళిపోదాం. మోస్ట్ వెల్‌కం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– హోం మినిష్టర్ రికార్డులోకి పోయారు. పేపర్‌లో వస్తుంది. స్పీకర్‌గారు నియమనిబంధనలు పాటించకుండా గాలికి వదిలిపెట్టి అని వారంటే ఎట్లా? మీరు ఎక్స్‌పంజ్ చెయ్యడం కాదు వారు ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వం నుంచి వారు ఉపసంహరించుకోవాలి.

డా. ఎం.వి. మైసురారెడ్డి:– అధ్యక్షా ఈ సభలో నిబంధనలు బాగా పాటిస్తున్నారు. నాకు అభ్యంతరం లేదు. ఒకవేల నేను అన్న మాట బాధ కల్గిస్తే నేను ఉపసంహరించుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్:– బాధ అయింది కనుక ఉపసంహరించుకోవాలి.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా చిత్తూరులో జరిగిన సంఘటనతోబాటు మన రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాల పట్ల సభ చాల అవేదన వ్యక్తపరిచింది. నేను ఒక్కటే

చెబుతున్నాను నాటి భారతం నుండి నేటి భారతం వరకు స్త్రీలపై అత్యాచారాలు జరగుతున్నాయి. నాడు నిండుసభలో ద్రౌపదీ వస్త్రాపహరణం జరిగితే పట్టించుకొని విధంగా, ఈనాడు చిత్తూరులో అమ్మాయిలపై గ్యాంగ్ ల రేప్ జరిగితే, ఈ నిండు సభలో చర్చ జరుగుతూ ఉంటే, ప్రభుత్వం పరిష్కార మార్గంతో ముందుకు రాకపోతే, ఈ చట్ట సభలు, ఈ చట్టాలు ఖాళీ చట్టాలుగానే మిగిలిపోతాయి. మనం స్త్రీలకు రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. మనిషి ఒకవైపున చంద్రమండలంలో అడుగుపెడుతున్నాడు, జలాంతర్గాములు భూమార్గాలతో కలిసిపోతున్న ఈ రోజులలో, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన అపరిమితంగా పెరిగి, నాగరికత విచ్చలవిడిగా వెర్రితలలు వేస్తూ ఉంటే, సమాజంలో ఒక స్త్రీ మీద అత్యాచారం జరిగితే, ఈవేళ వాళ్ళు చూచి నవ్వుతుంటే, ప్రభుత్వం రక్షణ కల్పించవలసింది పోయి, సకలించే పరిస్థితికి, విధానానికి మేము బాధ పడాలో, ఆవేదన వ్యక్తపరచాలో మాకేమి అర్థం కావడం లేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మహిళల రక్షణ కోసమని, ముస్లిం మైనార్టీలకు రక్షణ కల్పిస్తామని చెప్పి ఎన్నో చట్టాలు చేసుకోంటున్నాం. శాసనాలు చేసుకొంటున్నాం. ఈ సందర్భంగా నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా. ఎవరైతే ఈ మానభంగాలకు పాల్పడ్డారో వాళ్లను విడిచిపెట్టిన అదృశ్య శక్తులు ఎవరో ప్రభుత్వం ఈ రోజు సభ ముందు వచ్చి చెప్పాలి. అట్లా చెప్పలేని పరిస్థితి ఉంటే, ఇక దాని కన్నా సిగ్గుచేటుకరమైన సంఘటన ఉండదు.

(బెల్)

దయచేసి వినండి సార్. "జిల్లాలో ఉన్న శాసనసభ్యులను కాని, రాజకీయ నాయకులను కాని అనుసరించకండి" అని ఒక డి.యస్.పి. రాజకీయనాయకుడు మాదిరిగా పత్రికలలో ప్రకటనలు ఇచ్చాడంటే, హౌ డేర్ హీ ఈజ్ అని నేను అడుగుతున్నాను. ఆయనకు ఉన్న బ్యాక్ గ్రౌండ్ ఏమిటి అని అడుగుతున్నాను. ప్రజలు-రాజకీయ నాయకుల్ని అనుసరించ కుండా, యస్.పి., డి.యస్.పి., పోలీసుల్ని అనుసరించమంటారా? ఇదే పరిస్థితి కొన సాగిస్తే, శాసనసభ్యుల పట్ల గౌరవభావం నశించిపోయే పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి దయచేసి ఈ డి.ఎస్.పి.ని సస్పెండ్ చేయడమే కాకుండా, ప్రివిలేజెస్ కమిటీకి దీనిని రిఫర్ చేయండి. అంతేకాకుండా, ఇలాంటి తప్పుడు పనులు చేసిన గూండాలను ప్రోత్సహించిన శాసనసభ్యులను వచ్చే ఎన్నికలలో వారిని సెలక్టు చేయకుండ చూడవలసిందిగా కూడ నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- అధ్యక్షా, ఈ సమాజాన్ని గురించి, సమాజంలో జరిగే అన్యాయాల గురించి సభలో చాలా మంది మనవిచేశారు. ఇది ఒక పార్టీకి సంబంధించినది కాదు. మహిళలకు సంబంధించిన విషయం. మహిళలు గౌరవించబడే మన ఆంధ్రప్రదేశ్‌లో, సంస్కృతి, సభ్యత తెలియని కామాందులు గుడ్డిగా ప్రవర్తిస్తూ ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు మూసుకొని కూర్చొని ఉంది. మా పార్టీ సభ్యులు చంద్రబాబునాయుడుగారు లేచి మాట్లాడితే, రయ్యమని హోం మినిస్టరుగారు మాట్లాడుతున్నారు. అసలు హోం మినిష్టరుగారికి మహిళల మీద ప్రేమ, అభిమానం గౌరవం ఉందా అని అడుగుతున్నాను.

ముగ్గురు అమ్మాయిలకు జరిగిన అన్యాయానికి కోట్లతో వెల కడతారా? నైతిక విలువలను కోట్లాది రూపాయలతో కొంటారా? వారికి పెళ్ళిళ్ళు జరగవు సమాజంలో వారు గౌరవించబడరు. ఇటువంటి పరిస్థితిలో ఆ అమ్మాయిల జీవితాలు ఎట్లా గడుస్తాయి. వాళ్ళ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తే, లక్ష రూపాయలు ఇస్తాము, విచారణ చేయిస్తాం అంటున్నారు. ఆ అమ్మాయిలకు పోయిన నైతిక విలువలను తెచ్చిపెట్టమని ముఖ్య మంత్రిగారిని, హోమ్ మినిస్టరుగారిని అడుగుతున్నాను ఇంతవరకు నిందితులను అరెస్టు చేయలేదు. ఏ తల్లి అయినా సరే సభ్యసమాజంలో తన బిడ్డకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ, కళ్ళు మూసుకొని కూర్చొని ఉండదు. ఏదో అసెంబ్లీకి వస్తున్నాం, మాట్లాడు తున్నాం అని శాసనసభ్యులు మంత్రులు అనుకొంటే, ఇలాంటి అత్యాచారాలు రాష్ట్రంలో అనేకం జరుగుతూ ఉంటాయి. ప్రభుత్వం ఏమి చేస్తున్నది? కళ్ళు మూసుకొని కూర్చొని ఉందా? దీనికి సమాధానం చెప్పమని నేను అడుగుతున్నాను అధ్యక్షా. అంతేకాకుండా, ప్రజాసామ్య పద్ధతిలో ప్రజలచే ఎన్నుకోబడిన, పార్టీ ఏది అయినా సరే, తోటి శాసన సభ్యురాలు డేర్ చేసి, ఉద్యమం లేపితే, ఆ డి.యస్.పి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. ఈ ప్రభుత్వాన్ని మనం పరిపాలిస్తున్నామా? లేక పోలీసులు పరిపాలిస్తున్నారా? ఇది పోలీసు పరిపాలన అని మీకు మనవి చేస్తున్నాను. ఒక్క చిత్తూరులోనే కాదు మన రాష్ట్రం మొత్తం మీద పోలీసు పరిపాలన జరుగుతున్నది. అందుకే ఈవేళ మహిళలకు అన్యాయం జరుగుతున్నది ఆ ముగ్గురు అమ్మాయిలకు మూడు లక్షల రూపాయలు, ముగ్గురికి ఉద్యోగాలు కల్పించవలసిందిగానూ, మరియు మహిళా శాసనసభ్యులతో హౌస్ కమిటీని వేయవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:-- అధ్యక్షా, 22 సంవత్సరాల వయసు కలిగిన 2.20
డి. వాసు, 24 సంవత్సరాల వయసు గల సి. మాధవన్ చిత్తూరులోని శంకరాయగుట్ట మ.
అంబేద్కరు కాలనీకి చెందిన రౌడీలు. వీరు 19–7–92 రాత్రి తెల్లవారితే 20వ తేదీన అంబేద్కరు కాలనీలో తలిదండ్రుల వద్ద నివసిస్తున్న 27 సంవత్సరాల ఫాతిమా యింట్లోకి అక్రమంగా ప్రవేశించి, యింట్లో వారికి కత్తులు చూపి, చంపుతామని బెదిరించారు. ఆరోపించినట్లుగా ఫాతిమాను యింటి వెనుకకు తీసుకువెళ్ళి మానభంగం చేశారు. ఆలస్యంగా, తేదీ 27–9–92న చేసిన ఫిర్యాదును పురస్కరించుకుని చిత్తూరు రెండవటౌను పోలీసుస్టేషనులో ఐ.పి.సి. 120 బి తో బాటు 307, 354, 376, 392, 452, 506 సెక్షన్ల క్రింద నేరం నెం. 10592 గా కేసు రిజిస్టరు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితురాలిని పరీక్ష కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ఆమెను 1–8–92న ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. సి.ఆర్.పి.సి. 164 క్రింద ఆమె యిచ్చిన వాంగ్మూలాన్ని చిత్తూరులోని 4వ అదనపు జిల్లా మేజిస్ట్రేటు రికార్డు చేశారు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండుకు పంపారు. వారిపై రౌడీషీట్లను రూపొందిస్తున్నారు ఫాతిమా యింటి వద్ద పోలీసు పికెట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. కేసును ఖరారు చేస్తున్నారు. న్యాయ, వైద్య అధికారుల, నిపుణుల అభిప్రాయం అందిన వెంటనే ఛార్జి షీటు దాఖలు చేయడం జరుగుతుంది. తరువాత, అధ్యక్షా, చాలా మంది ఈ రేపు విషయం గురించి సభలో ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది వీరు చెప్పిన విషయాల మీద అక్కడ

ఉన్న పోలీసు అధికారులు, ప్రభుత్వము చర్యలు తీసుకోవడానికి వెనకాడదని మనవి చేస్తున్నాను. వారి ఆందోళనలో నేను కూడ పాలు పంచుకుంటున్నాను. సభ్యసమాజంలో ఈ రేపులు, అత్యాచారాలు అరికట్టేందుకు ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని మనవి చేస్తున్నాను. ఎటువంటి రాజకీయ నాయకులు గాని. ఎటువంటి అభయహస్తాలు గాని ఎంతవారైనా శిక్షార్హులైతే శిక్షించడానికి వెనుకాడమని మనవిచేస్తున్నాను. ఎవరినీ మేము దాచవలసిన అవసరం, అణచిపెట్టవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను. ఎంతవారైనా శిక్షపడేందుకు అనుకూలంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. అక్కడ ఆ కాలనీలో కొన్ని సివిక్ ఎమినిటీస్ కావాలని గల్లా అరుణగారు, చంద్రబాబునాయుడుగారు కోరుతూ పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుందన్నారు. వారు కూడ 7 సంవత్సరాలు అధికారంలో వున్నారు. ఆ కాలనీలో పరిస్థితి అలాగే వుందంటున్నారు ఆ సివిక్ ఎమినిటీస్ విషయం చూసేందుకు మా ఎస్.పి. గారు జిల్లా కలెక్టరుతో మాట్లాడు తున్నారు. అక్కడ మొట్టమొదటగా ఈ కేసుకు సంబంధించి చిత్తూరు జిల్లా ఎస్ పి గారు వారి వద్దకు వెళ్ళి విచారించడం జరిగింది At the first instance the girl, parents, brother and sister-in-law denied the occurrence of any case of rape or any incident. ఆయనకు ఈ విషయం తెలిసి, ఈ కుటుంబం దగ్గరకు వెళ్ళి వారిని ఈ విషయంగా ప్రస్తావించినప్పుడు వారు ఖండించారు తరువాత పేపర్లో వచ్చిన తరువాత మరొకసారి విచారించి కేసు పెట్టడం జరిగింది ముందు ఖండించారు, మళ్ళీ కేసు గురించి ఎస్ పి.గారు చొరవ తీసుకుని వారి పర్యవేక్షణలో ఈ ఇన్వెస్టిగేషను చేస్తున్నారు పోలీసులు ఎంత మాత్రం నిర్లక్ష్యంగా లేరని మనవి చేస్తున్నాను. డి.ఎస్.పి. గారికి ఈ కేసుకు ఏమీ సంబంధం లేదు. వారు బదిలీ అయ్యారు. బదిలీ అయ్యేక ఇన్‌వెస్టిగేషనులో ఏమీ సంబంధం లేదు. వారు శాసనసభ్యురాలి మీద ప్రకటన యిచ్చారు. ఆ ప్రకటన గురించి ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేశారు. మీరు అడ్మిట్ చేశారు కూడ. తర్వాత పత్రికాప్రకటన యిచ్చినందుకుగాను వారిని డిసిప్లినరీ యాక్షను కింద డిపార్టుమెంటు తరపున సంజాయిషీ కూడ కోరడం జరిగింది. కేసుకు సంబంధించి వారి పాత్ర ఏమీ లేదు. వారి సంజాయిషీ అడిగాం. తగు చర్యలు తీసుకోవడం కోసం. ప్రివిలేజ్ మోషను కూడ మీరు అడ్మిట్ చేశారు కనుక దాని ప్రకారం తగు చర్య తీసుకోవచ్చు. ఇకపోతే చిత్తూరు జిల్లాలో చంద్రబాబునాయుడుగారు కొందరు గుండాలను మేము విడుదల చేశామన్నారు. మేము యాంటీ గూండా యాక్టు కింద చిత్తూరులో కొందరిని అరెస్టు చేయడం జరిగింది. వారు ఎస్.కుమార్, సి.ఎం.వెంకటేశ్, వినాయకన్ కె ఎం. కుమార్, కె.ఎస్ సంపత్, పుష్పరాజ్, యాంటీ గూండా యాక్టు అనేది ప్రివెంటివ్ యాక్టు సార్. దీని మీద వారు బోర్డుకు అపీలు చేసుకున్నారు. కొందరు కోర్టుకు అపీలు చేసుకున్నారు. కోర్టు, బోర్డు వారిని విడుదల చేశారు. అది జుడిషియల్ నేచర్. It is in no way connected with the Government. They are judicial in nature. దీనికి, ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేదు. వీరు ఈ కేసులో నిందితులు కాదు. మరి ఎందుకు అడిగారో తెలియదు. చిత్తూరు పట్టణంలో యిటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు ముఖ్యమైన ప్రదేశాలలో పోలీసు పికెట్లు, బీట్లు

ఏర్పాటు చేసి అత్యాచారాలు, వంటివి నిరోధించి శాంతిభద్రతలు కాపాడుతున్నారు. 1985 నుంచి 354 ఐపిసి కింద జరిగే చర్యలు మీకు విన్నవిస్తాను. 1985లో 3 కేసులు రిజిష్టరు అయ్యాయి. అన్నీ అక్విట్ అయ్యాయి. 86లో 3 కేసులు రిజిస్టరయితే అందులో ఒకటి మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్టుగా అయితే, ఒకటి రిఫర్డ్ యాజ్ ఎం.ఎఫ్, మరొక కేసులో రెండు పార్టీలు కాంప్రమైజు అయ్యాయి. 87లో 4 కేసులు రిజిస్టరు అయితే ఆ నాలుగూ అక్విట్ అయ్యాయి. 88లో 4 కేసులు రిజిష్టరు అయితే ఒక పెండింగు ట్రయల్, ఒకటి కన్విక్షన్, మిగిలిన రెండూ అక్విట్ అయ్యాయి. 89లో 4 కేసులు రిజిస్టరు అయితే అందులో 3 అక్విట్ అయ్యాయి, ఒకటి పెండింగ్ ట్రయల్, 90లో 3 కేసుల్లో ఒకటి కన్విక్షన్ అయింది; రెండు అక్విట్ అయినాయి. 91లో అన్నీ పెండింగ్ ట్రయల్‌లో వున్నాయి. ఈ రోజే అక్కడ యిది జరిగినట్లు శాసనసభ్యులు ఆందోళన చేస్తున్నారు. వీటన్నింటినీ ఐరన్ హెండుతో డీల్ చేసి మరి జరగకుండా ఉండటానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండాలని ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తుందని మనవిచేస్తున్నాను. ఈ కేసులు డి. వాసు అరెస్టు అయ్యాడు. శరవణన్ తప్పించుకుని తమిళనాడు పారిపోయాడు. పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. రమేష్‌ను అరెస్టు చేయడం జరిగింది. రాజేందర్ కూడ అరెస్టు అయ్యాడు. మధుబాబు అనేవారి గురించి, ప్రస్తుతం ఫాల్స్ అడ్రస్ ప్రభుత్వం వద్ద ఉంది కాబట్టి వారిని పట్టుకునేదానికి ప్రయత్నం చేస్తున్నాము ఈ కేసు విషయంలో ఏ మాత్రం చులకన చేయకుండా తీవ్రంగా ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది వాళ్లను పట్టుకునేదానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాము. చిత్తూరు పట్టణంలో జరిగిన విషయం గురించి బాబుగారు చాలా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు చిత్తూరు టౌన్‌లో ఈ రేప్ కేసు అయితేనేమి 1989 సంవత్సరంలో 14 కేసులు రిపోర్టు అయినాయి. 1990 లో 23, 1991లో 21, వీటిని లేకుండా అరికట్టేదానికోసం మంచి పరిస్థితులు కలుగజేసేదాని కోసం చిత్తూరు పట్టణంలో తగుచర్యలు తీసుకుంటున్నాము. ఎందుకంటే అత్యాచారాలు జరిగాయని చాలామంది మహిళలు, శాసనసభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది దేశం మొత్తం మీద ఈ కేసులు రిజిష్టర్ అయినంతవరకు - ఇంతకుముందు కాన్షస్‌గా లేక పోవడం అయితేనేమి, ఇప్పుడు కాన్షస్ రావడం అయితేనేమి ఏ విధమయిన కారణం అయినా దేశ పరిస్థితి గురించి ఒకమారు వివరించవలసి ఉంటుంది. చాలామంది సభ్యులు ఈ విషయాన్ని గురించి ప్రస్తావించారు కాబట్టి ఈ విషయాన్ని తీసుకురాదలచుకున్నాను. దేశం మొత్తం మీద ఈ మానభంగాల కేసులు గురించి చెప్పాలంటే 1983 లో 5298 జరిగాయి. ఇవి రిజిస్టర్ అయినవి ఈ 5298 రికార్డ్ అయినవి, రిజిష్టర్ అయినవి. 85లో 6356, 89లో 9150, 90లో 9518, 91లో 9113 ఏ రకంగా అయినా పెరుగుతున్నాయే గానీ తరగడం లేదు కాబట్టి దీనిని గురించి మనం ఆందోళన చెందవలసి ఉంది. వీటిని రూపు మాపవలసిన అవసరం కూడా ఉంది. ఇందుకు అవసరం అయిన చర్యలు కూడా తీసుకోవలసిన అవసరం ఉంది. కట్టుదిట్టమయిన చర్యలు తీసుకునేదానికి ఈ ప్రభుత్వం చట్టాన్ని సవరించడం జరిగింది. వేరియస్ మెజర్స్ తీసుకున్నాము. To protect the interests of the women we have taken a multipronged action both legislative and enforcement side. ఇవి జరగాలని కాదు. We want to put

down all these things. వీటిని తీసుకునేదానికోసం - మరి ఈ సమస్య పట్ల తీవ్ర ఆందోళన చెందుతూ అనేక మహిళా మండలులు ఆందోళన వ్యక్తం చేశాయి. వారి ఆందోళనను అర్థం చేసుకొని ఇటువంటివి జరగకుండా చూడాలని మా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని మనవిచేస్తున్నాను అధ్యక్షా.

శ్రీమతి జి. అరుణ:- అధ్యక్షా, హోం మినిస్టరుగారు బాగా చెప్పారు. మేము అడిగింది బాధితుల కుటుంబాలకు సహాయం చేయమని, ఆ విషయం ప్రస్తావనకు రాలేదు. అక్కడ వాళ్లకు ఉద్యోగాలు యిప్పించమని, మ్యారేజ్ కావలసిన గరల్స్, పెళ్లి చేసుకోమని వాళ్లు చెప్పారు. మరి వారికి నగదు రూపంలో సహాయం చేసి పెళ్లి జరిగేట్లు చూడాలి. కుటుంబంలో పెద్ద అమ్మాయికి ఉద్యోగం యిప్పించాలి.

ఇక్కడ ఒక బాధాకరమయిన విషయం హోం మినిస్టరుగారు చెప్పారు. డి ఎస్. పికి దీంట్లో ఏ విధమయిన సంబంధం లేదని చెప్పారు. డి. ఎస్. పి. గారు రెండున్నర సంవత్సరాల నుండి చిత్తూరులో ఉన్నారు. ఈ మొత్తం కేసు జరిగినప్పుడు ఉన్నారు. లీవు పెట్టుకుంటే మాత్రం సంబంధం లేదంటే మేము ఒప్పుకోము. సంబంధం లేకపోతే, రియాక్ట్ అయి, నా మీద గానీ, సుపీరియర్ ఆఫీసర్ అయిన ఎస్. పి. గారి పైన గానీ అటువంటి స్టేట్‌మెంట్ యివ్వాల్సిన అవసరం లేదు. తప్పనిసరిగా డి. ఎస్. పి. పైన కఠినమైన చర్య తీసుకొని సస్పెండ్ చేయాలి. ఇక మీదట ఏ అఫీషియల్ అయినా ఇటువంటి ధైర్యం చేయకుండా ఉండేలా చూడాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:- సార్, ఇప్పుడు మంత్రిగారు కొన్ని విషయాలు చెప్పారు. ఈ ఎస్. పి వచ్చిన తరువాతనే లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేశారు, అని చెప్పారు. వాస్తవంగా ఈ డి. ఎస్. పి వచ్చిన తరువాతనే ఇవన్నీ జరిగాయి. డి. ఎస్. పి. ఏమీ చేయలేదు అంటున్నారు. డి. ఎస్. పి గారు కాలనీకి వెళ్లి ఇండ్లు కాపాడాలనే ఉద్దేశ్యంతో వెళ్లినట్లుగా వెళ్లి ఎస్. పి. గారు యాక్షన్ తీసుకుంటారు, పట్టు బడకుండా ఉండాలని ప్రజలే తిరగబడ్డారని చెప్పి ఆ ఇండ్లన్నీ ధ్వసం చేసినారు. కాబట్టి ఆయనను సస్పెండ్ చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు పేర్లు చెప్పారు. యాంటీ గూండా యాక్ట్ క్రింద ఎవరయితే అరెస్టు చేయబడ్డారో, వారిని కోర్టు వదిలిపెట్టింది అన్నారు, కోర్టు ఎంతమందిని వదిలిపెట్టింది? డిపార్ట్‌మెంట్ ఎంతమందిని వదిలి పెట్టింది పేర్లు చెప్పారు. వాళ్లు అంబేద్కర్ కాలనీ వాళ్లా? బయటివాళ్లా ఆ లొకాలిటీ వాళ్లా? కాదా? కేసు చిత్తూరులో లేదన్నారు, కేసు పెట్టడానికి వాళ్లు భయపడ్డారు. ప్రజలముందే మానభంగాలు జరిగాయి. జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల వారు వచ్చారు. మీ వాళ్లు కూడా వచ్చారు. చాలా మంది మహిళలు పెటిషన్ చేయడం జరిగింది. అందువలన ఈ కేసు రిజిస్టర్ చేయబడింది. మేము అక్కడకు పోయినప్పుడు, మేము చెప్పలేకపోయాము. మాలో చాలామందికి మానభంగాలు జరిగాయని చెప్పారు.

చిత్తూరులో లా అండ్ ఆర్డర్ మ్యైన్‌టెయిన్ చేయాలంటే ఐపిఎస్ ఆఫీసర్‌ను ఎడిషనల్ ఎస్.పి.గా వేయండి. అప్పుడు టోటల్‌గా కంట్రోల్ అవుతుంది ఆ ముగ్గురిని ఇంకెవరూ పెళ్లి చేసుకోరు. అమానుల్లాఖాన్‌గారు చెప్పినట్లు రాష్ట్రం మొత్తం కూడా ఇదే పరిస్థితి ఉంది. ఆ ముగ్గురికి పెండ్లి చేయాలంటే, మంత్రిగారు కూడా చేయలేదు. అందుకని మంత్రిగారిని కోరింది ఏమిటంటే ఆ ముగ్గురికీ ఉద్యోగాలు యిప్పించండి. టి.టి.డి. గానీ, మహిళా విశ్వవిద్యాలయం గానీ ఆ ముగ్గురికీ ఇమ్మీడియట్‌గా ఉద్యోగాలు యిప్పించాలి. కంపెన్సేషన్ కనీసం లక్ష రూపాయలు యిచ్చి ఓల్డ్ పెరెంట్స్‌ను ఆదుకోవాల్సిందిగా కోరుతున్నాను. ఆ డి.ఎస్.పి.ని సస్పెండ్ చేయాలి. ఒక మహిళా జడ్జి ద్వారా ఎంక్వయిరీ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయి. చేయించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- అందరం చెప్పేది అదేకదా, వాళ్లకు ఏ విధమయిన సహాయం చెస్తారో, ఆ డి.ఎస్.పి. మీద ఎటువంటి యాక్షన్ తీసుకుంటున్నారో చెబితే సరిపోతుంది. అరుణగారు కూడా మాట్లాడారు. వారు కూడా విన్నారు మీరు మాట్లాడిన రెండు మూడు మాటలు. అందుకని వాళ్లు అడిగిన దానికి చెబితే ఈ విషయం ఇంతటితో తేలిపోతుంది.... మీ శాసనసభ్యులు కూడా వినాలి. నేను డైరెక్షన్ యిస్తే వినాలి కదా.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- అధ్యక్షా, మంత్రిగారు ముగ్గురిపైన అత్యాచారం జరిగిందని చెప్పి మళ్లీ ఒక్కరిపైన జరిగిందని చెబుతున్నారు.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- యాక్షన్ ముగ్గురి మీద తీసుకుంటున్నాము. చంద్రబాబునాయుడుగారు పేర్లు చెప్పమన్నారు, చెప్పాను. వాళ్లు ఈ కేసులో నిందితులు కాదు. ప్రివెంటివ్ క్రింద తీసుకోబడ్డారు. ప్రివెంటివ్ హోం డిపార్ట్‌మెంట్‌కు సంబంధించింది కాదు. జి.ఏ.డి.కి సంబంధించింది. The anti-goonda act is connected with Preventive Department in the GAD. This is in no way connected with the Home Department. It is connected with G.A.D. వాళ్లు రిలీజ్ అయింది కోర్టు నుండి బోర్డు నుండి రిలీజ్ అయ్యారు. కోర్టు జుడీషియల్ నేచర్ కాబట్టి గవర్నమెంట్‌కు ఈ రిలీజ్ విషయంలో ఎటువంటి ప్రమేయం లేదు. చట్టం తెలుసుకొని మాట్లాడాలి. చట్టం తెలియకపోతే నేనేమీ చేయలేను. ఇటువంటి రౌడీలను పట్టణంలో ఉంచకూడదని ప్రభుత్వం గూండా యాక్ట్ క్రింద కూడా అరెస్టు చేయడం జరిగింది. గూండా యాక్ట్ క్రింద అరెస్టు చేస్తే కోర్టుకుపోయి రిలీజ్ అయ్యారు. బోర్డు నుండి రిలీజ్ అయ్యారు. ఏదానికి అంటే ఆ దానికి అరెస్టు చేయడానికి వీలుండదు. 7 సంవత్సరాలు పాలించిన తరువాత కూడా ఎట్లా పడితే అట్లా చేయడానికి వీలుండదని తెలుసుకోకపోతే ఎట్లా?

مسٹر اسپیکر:۔ کیا بات ہے۔ تین، تین، چار، چار لوگ ایک ساتھ ٹھیر جائیں تو کیا فائدہ۔ آپ بیٹھ جائیے۔

شری محمد وراثت رسول خان:۔ منسٹر صاحب برابر جواب نہیں دے رہے ہیں۔

مسٹر اسپیکر:۔ آپ بھی ادھر رہے تو جواب نہیں دے سکتے تھے۔

డా యం వి. మైసూరారెడ్డి:- మీరు ఉర్దూలో మాట్లాడినారు నాకు ఉర్దూరాదు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- వాళ్ళకు మేరేజ్ కాదు. వాళ్ళకు సాయం ఒకటి, ఎక్స్‌గ్రేషియా అన్న పదం ఇంగ్లీషు పదమే. వాళ్ళకు కావలసినటువంటి సాయం చేయమని అన్నారు

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, డి.యస్.పి.గారు ఈ కేసు ఇన్‌వెస్టిగేషన్‌లో లేరు ఇంకొక పాయింటు ఏమిటంటే, డి.యస్.పి గారు పత్రికలకు ఎక్కి, మన మహిళా శాసనసభ్యురాలిగారిని విమర్శించినారు అనేది కాని, ఈ కేస్‌కు డి.యస్.పి. గారికి పెద్దల అమావాస్యకు, పిల్లల పండుగకు ఉన్నటువంటి సంబంధమే. ఈ కేస్‌కు సంబంధించి డి.యస్.పి. గారికి సంబంధించి, వారు అడుగుతున్న డిమాండుకు నేను చెప్పేది, అది వారు ఇన్‌వాల్వ్‌మెంటు కాదు అధ్యక్షా, ఇన్‌వెస్టిగేషనో, ఇంకొకటో, ఇంకొకటో ఉంటే, I can take action against that D.S.P. He is in no way connected with the rape case which occured on that day in Chittoor. But he has gone to the press against the lady M.L.A. దాని ప్రకారం సర్వీసు రూల్సు ఉన్నాయి. సర్వీసు రూల్సు ప్రకారం మేము ఎక్స్‌ప్లనేషన్ అడిగినాము. అతని మీద చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నాము అధ్యక్షా, రెండోది, హి హెజ్ ఆల్‌రెడీ బీన్ ట్రాన్స్‌ఫర్డ్ ఫ్రం దట్ ప్లేస్. తరువాత అక్కడ చాలా మంది అక్కడ ఉన్న పోలీసు యంత్రాంగాన్ని ప్రక్షాళన చేయమన్నారు. సి.ఐ. ఆల్‌రెడీ ట్రాన్స్‌ఫర్డ్, డి.యస్.పి. ట్రాన్స్‌ఫర్ అయినాడు. క్రొత్తగా యస్.పి.ని వేయడం జరిగింది. క్రొత్త యస్.పి. వచ్చిన తరువాత పరిస్థితులు కుదుట పడినాయని చిత్తూరు జిల్లా శాసనసభ్యులే చెప్పినారు. ఇంకా ఏమిటో చెప్పండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- ముగ్గురు మహిళలకు సాయం అడుగుతున్నారు.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- మీరు ప్రివిలేజ్ నోటీసు ఇచ్చారు. మీరు ఏక్షన్ ఏమి తీసుకుంటారో, విచారించండి. మీరు ఏక్షన్ తీసుకోండి.

(అంతరాయం)

Sri Mohd. Virasat Rasool Khan:- Mr. Speaker Sir, all the Hon'ble Members have been talking about rape case and they put forward before the Home Minister only three points - one is action against the D.S.P., second is ex-gratia and the

third is to book the culprits under anti-goonda act or under N.S.A. In this city, if a person slaps another person immediately the Police Commissioner is using his magisterial powers and sending him under N.S.A. or TADA. Why can't the police of the district or the Collector use the same powers and book the culprits under U.S.A.? We want the ex-gratia to be paid to the victim girls. Kum. Fathima the lady who has been raped should be appointed in the Police Department. Moreover, Sir, in the police Department, police people are involved in many rape cases. It is nothing new that there are so many cases against them. Home Minister himself knows it. Secondly, you make a surprise visit to any City police station. The police personnel during night XXX.

آپ بولنے نہیں دے رہے ہیں۔ آپ مجھے بولنے دیجئے۔ ہر پولیس اسٹیشنوں میں جاکر دیکھیں تو معلوم ہوگا xxx

Mr. Speaker:- Please resume your seat.....

Mohd. Virasat Rasool Khan:- What do you mean by resuming?

డాక్టర్ యం·వి· మైసూరారెడ్డి:- సర్, అవి రికార్డులోకి పోవడం బాగుండదు సర్· అవి ఎక్స్‌పంజ్ చేయండి·

Mr. Speaker- Definitely they will be expunged. What all is said beyond the scope of subject should be expunged. ఎక్స్‌గ్రేషియా ఒకటి, డి·యస్·పి· మీద ఏక్షన్ తీసుకునేది తెలుసు· వాటికి కావలసిన ఎక్స్‌గ్రేషియా విషయం ఏమైనా ఇస్తున్నారా? అన్న దానికి సమాధానం కావాలి· అప్పాయింట్‌మెంట్, పోలీసు చర్య - ఆ మూడు చెబితే అయిపోతుంది·

డాక్టర్ యం·వి· మైసూరారెడ్డి:- అధ్యక్షా, నాకు అయితే, ఇందులో అర్థం కాని సమస్య ఏముందో అర్థం కాలేదు· ఎవరో రౌడీ ఎలిమెంట్సు We are booking those elements. We are not sparing them. Whatever the act they have done, they have to be punished. We are not leaving them. సర్, ఇక్కడ ఏమో జరిగినట్లు, ఏదో జరిగినట్లు, ప్రభుత్వం మీద బురద చల్లడానికి ప్రయత్నం చేస్తున్నారు అధ్యక్షా·

---

XXX Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- వారు అడిగేది ఎక్స్‌గ్రేషియా సంగతి అడుగుతున్నారు.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- వీరు ఎవరి శిష్యులో తెలుసాండి? ఈ కేసులో నిందితులైన వాళ్ళు సర్, బాబా ప్రసాద్, చిత్తూరు జిల్లా, టి.డి.పి. అధ్యక్షుని శిష్యులు. తరువాత, ఈ ఎక్స్‌గ్రేషియా గురించి సభ్యులు చెప్పింది పరిశీలిస్తాము సర్. తరువాత, నాసా, అన్నారు. నాసా ఉపయోగించడానికి లేదు అధ్యక్షా. City Act is different from the rural Act.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.- ఈ గాంగ్ రేప్స్ చాలా జరుగుతున్నాయి అధ్యక్షా. ఇంతకు ముందు తోటి సభ్యురాలు చెప్పినట్లుగా ఎన్నో హెడ్‌క్వార్టర్స్‌లో కూడా, మనం సర్వసాధారణంగా పేపర్‌లో చేస్తున్నాము. అధ్యక్షా, ఇవి ప్రివెంట్ కావాలంటే, 376లో ఎవరైనా ఎక్యూజ్డ్ కేసు రిజిస్టర్ చేస్తే, ఇది వరకు ఉన్న 352లో నాన్ బెయిలబుల్ చేసినాము, పనిష్‌మెంట్ కూడా ఎక్కువ చేసినాము. 376లో కూడా, మీరు అమెండ్‌మెంట్ తీసుకువచ్చి, ఒకసారి దోషి అరెస్టు అయితే, వాడికి కనీసం ఆరు నెలల వరకో, నెల వరకో విడుదల కాకుండా చూడాలనేది ఒకటి, రెండోది, ఈ నేరస్తులను మీరు టాడా చట్టం పెట్టుకున్నా, మరే చట్టం పెట్టుకున్నా, పోలీసు యాక్టు ఉంది. వారిని జిల్లా బహిష్కరణ చేయవచ్చు. ఈ దోషులు వస్తే, ఈ నేరానికి పాత కక్షలతో చేసింది కాదు, దీని మీద చేయడానికి సంబంధం కూడా పూర్వాపరాలను మంత్రిగారు ఏమీ చెప్పలేదు. సింపుల్, గాంగ్ స్టర్స్ ఎక్కడ పడితే అక్కడ రేప్ చేసే తత్వమే కనపడుతుంది. ఇటువంటి దోషులను జిల్లా బహిష్కరణ చేసే అవకాశం చట్టంలో ఉంది. మీరు జిల్లా బహిష్కరణ చేసే, చిత్తూరులో శాంతి ఉండే అవకాశం ఉంది. ఇక లాస్ట్ పాయింట్ సర్, శ్రీమతి గీతారెడ్డిగారు ఒక సజెషన్ చేసినారు, మనం చట్టాన్ని ఎంత పకడ్బందీగా చేసుకున్నా, ఎంత పనిష్‌మెంటల్‌గా పెట్టినా, మన బాధలు మళ్ళీ వెనుకకుపోవద్దు, ముందుకు పోవాలి. అక్కడ ఇస్లామిక్ స్టేట్స్‌లో ఉన్నటువంటి చట్టాన్ని కాని - ఎందుకంటె, టూత్ టు టూత్, నెయిల్ టు నెయిల్ అనే బార్బారిక్, అటవిక చట్టం కూడా మంచి పద్ధతి కాదు. మరి, గీతారెడ్డిగారు స్త్రీమూర్తి, మన భారతీయ సంస్కృతి పరంపరలో చాలా దయామయురాలు అనేటువంటి ఆలోచన ఉంది స్త్రీలంటే. ఇంత ఘోరమైన కేస్ట్రేషన్ అనే పద్ధతి మంచిది కాదు. ఎందుకంటే స్త్రీలు కూడా ఇటువంటి నేరానికి పాటుపడితే ఏమి చెయ్యాలన్నది లేదు, దానిని ఆమె ఉపసంహరించుకుంటే మంచిది. మంత్రిగారు దీనికి జవాబు చెప్పాలి. ముందర హోం మంత్రిగా వారు దానికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. కాబట్టి దానిని డినై చేసి, హోమస్టు అపీల్ టు హెర్ టు గెట్ బ్యాంక్ దిస్.

శ్రీమతి జి. అరుణ:- అధ్యక్షా, చిన్న పాయింట్. 304 క్వశ్చన్ వస్తుందని తెలిసి కూడా హోంమంత్రిగారు ఎక్స్‌గ్రేషియా పరిశీలిస్తామని అనడంలో అర్థం ఏమిటి?

మిస్టర్ స్పీకర్.- పరిశీలించి, మీరు ఇచ్చిన దాని మీద ఎక్స్‌గ్రేషియా ఇస్తారు. ఇమ్మీడియట్‌గా ఎట్లా చెబుతారు? పరిశీలించి చెబుతారు.

(అంతరాయం)

దానికి ఒకటి కాదు, ఎవరి మీద జరిగినా యాక్షన్ తీసుకుంటామని చెప్పినారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు కొందరు ముందుకు చొచ్చుకొని వచ్చారు)

ఈ సమస్య మళ్లీ చెబుతున్నాను.

(Interruptions)

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- ఎంత అన్యాయం సార్.

మిస్టర్ స్పీకర్:- నేను ఏమి చెబుతున్నానంటే యాక్షన్ తీసుకునే దాని మీద సత్వర చర్యలు తీసుకోమని చెబుతున్నాను. All of you should resume your seats.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- అధ్యక్షా, మేము మంత్రిగారితో జరిగిన విషయాలను 2.50 తమ ద్వారా చెప్పడం జరిగింది. ఎంత సేపు వారు స్టేట్‌మెంట్‌లో ఇంతమంది హౌస్‌లో ము. ఉన్నవారు మాట్లాడిన వారందరూ ముగ్గురు మహిళలప్పై అత్యాచారం జరిగిందని చెబుతూ ఉంటే, మంత్రిగారు రిపీట్ చేస్తున్నారు ఒక మహిళప్పైనే అత్యాచారం జరిగిందనీ, రెండవది ఏమంటే ఆ ముగ్గురు మహిళలకు ఉద్యోగాలు ఇవ్వండి. అట్లాగే ఎక్స్‌గ్రేషియా కుటుంబానికి ఒక లక్ష రూపాయలు ఇవ్వండి, మహిళా జడ్జీతో ఎంక్వయిరీ చేయించండి. ఆ డి.యస్.పి. రెండున్నర సంవత్సరములు నుంచి ఉన్నాడు. అలాగే శాసనసభ్యులను కూడా ఇన్‌సల్ట్ చేసి మాట్లాడాడు ప్రెస్‌ని పెట్టి. అందుకే ఆయనను సస్పెండ్ చేయాల్సిన అవసరం ఉందని మేము అడిగిన ఒక్క దానికి కూడా మంత్రిగారి నుంచి సమాధానం రాలేదు.

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పిన మూడు ప్రశ్నలకు సమాధానాలు రావాలని అలవాటు పడి మొదలు పోడియం దగ్గరకు వచ్చే అలవాటు మానుకోవాలి రెండవది మొత్తము మేము అడిగిన సమాధానాలు దేశం అంతా పెట్టినాకూడా రావు; మూడవది మేము అడిగిన దానిలో సత్యం అనుకోకండి. ఎంక్వయిరీ చేస్తా అన్నారు. డి.యస్.పి.ని ట్రాన్స్‌ఫర్ చేసా అన్నారు. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ట్రాన్స్‌ఫర్ అయ్యారు అన్నారు. గుండా యాక్ట్ క్రింద వస్తుందన్నారు వాళ్లు ఏ విధంగా విడుదల అయ్యింది మొత్తం మీద చెప్పడం జరిగింది. మీరు ముగ్గురని వాళ్లు ఒక్కరని అన్నా ఎంక్వయిరీ అనేది ఉంటుంది. ఎంక్వైరీ లేకుండా చేయలేరు. ఎంక్వయిరీ చేసి సత్వర చర్య తీసుకుంటామని వారు చెప్పిన సమాధానం. సమాధానం ముగ్గురు, ఒక్కటి అన్న దానికి ఇంకా రెండు ఉంటే తీసుకోవాలి. ఎక్స్‌గ్రేషియా అయినా నేను పరిశీలించి తప్పకుండా యాక్షన్ తీసుకుంటానని ఆన్ ది ఫ్లోర్ ఆఫ్‌ది హౌస్ చెప్పినారు. మీకు అంతా చెప్పినా .....

(అంతరాయం)

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- డి.ఐ.జి.గారు చెప్పారు, అక్కడ అత్యాచారం జరగ లేదని అందుకే మాకు అనుమానం పోలీసు వ్యవస్థ మీద.

Mr. Speaker:- Suspension is not a punishment. Transfer is not a punishment. వాళ్లను జైల్లో పెడితే పనిష్మెంటా? హి ఈజ్ సేయింగ్

(Interruptions)

ఏ సమస్య అయినా ఒక్కటే, మహిళలే కాదు, అందరూ కూడా ఒకటే, మానవుడు అన్న దాని మీద అన్యాయం జరిగితే యాక్షన్ తప్పక తీసుకోవాలి ఎవరయినా. వారు అడిగింది మూడు, వారు ఏమి అడిగారూ అంటే, ఒకరు కాదు ముగ్గురు మీద అని వాళ్లు అన్నారు. మేము ఇంత మంది చెప్పినా ముగ్గురి మీద అని అన్నారు ఆ ముగ్గురి మీద జరిగిన అత్యాచారం, ఒక్కరి మీద కాదని, మేము చెబితే దాని మీద సమాధానం రాలేదు అని వాళ్లు అన్నది ఒకటి. వాళ్లకి ఎక్స్‌గ్రేషియా ప్లస్ ఉద్యోగాలని మూడు అడిగారు, మళ్లీ డి.యస్.పి.ని ట్రాన్స్‌ఫర్ వద్దట, సస్పెన్షన్‌అట.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, మా యస్.పి.గారు వెళ్లారు, అక్కడ వున్న వదంతులను పట్టుకొని వారి ఇంటికి వెళ్లి విచారించారు, విచారిస్తే మొట్ట మొదట ఏమీ జరగలేదని అన్నారు, మళ్లీ వెళ్లి విచారిస్తే, ఇచ్చిన కంప్లయింట్ బేస్ చేసుకొని నేను కంప్లయింట్ ఉన్న ప్రకారము నేను చెప్పాను. ఇప్పుడు వీలయితే చూశారేమో కానీ నేను మాత్రము చూడలేదు. నేను కంప్లయింట్ ఆధారం చేసుకొని సమాధానం చెబుతున్నాను. మరి వాళ్లు చూసినట్లయితే కనుక వాళ్లు కంప్లయింట్ ఇచ్చి సాక్ష్యాధారాలతో చెబితే తప్పకుండా రిజిష్టర్ చేస్తాము.

(అంతరాయం)

నాకు వచ్చిన కంప్లయింట్ మీద డిపార్ట్‌మెంట్ యాక్షన్ చేయగలదేకానీ, అక్కడికీ ఈ తీవ్రతను బట్టి ఈ సమస్యను బట్టి యస్.పి.గారే స్వయంగా వెళ్లి ఆ కుటుంబం దగ్గరకు వెళ్లి విచారించడం జరిగింది. ఒకమారు విచారించినప్పుడు ఏమీ లేదన్నారు. మళ్లీ వెళ్లి కాన్ఫిడెన్షియల్‌గా తీసుకొని మళ్లీ విచారించినప్పుడు కంప్లయింట్ ఇచ్చారు. కంప్లయింట్ ఆధారంచేసుకొని మీకు సమాధానం చెప్పాను. సభాదృష్టికి తీసుకొచ్చాను. ఇకపోతే డి.యస్.పి.కి సంబంధించి డి.యస్.పి.కి గాని ఆ కేస్‌కి సంబంధించికానీ సమస్య కాదు. డి.యస్.పి. పత్రికలను ఎకారనేది ప్రశ్న. ఈ సమస్య మీద యం.ఎల్.ఏ.గారిని చులకన భావంతో చూస్తూ పత్రికలకు ఎక్కినారు. కానీ ఈ కేస్‌కు డి.యస్.పి.గారికి సంబంధం లేదు. ఈ పత్రికలను ఎక్కిన దానికి వారి మీద చర్యలు తీసుకొనే దానికి నేను ఆల్‌రెడీ ఎక్స్‌ప్లనేషన్ అడిగినాను. హి వాజ్ ట్రాన్స్‌ఫర్డ్ ఎల్స్‌వేర్. అక్కడ ఉన్న సి.ఐ.కూడా

ట్రాన్స్‌ఫర్ అయిపోయారు. అక్కడ చిత్తూరు పట్టణంలో శాంతిభద్రతలుగానీ ఇతర సమస్యలు కానీ బాగా ఉండాలి. ప్రభుత్వం తీవ్రమయిన చర్యలు తీసుకొని వాళ్ళందరినీ తీసేయడం గానీ పెట్టడం గానీ జరిగేదుంది. మీరు వచ్చి ఎక్స్‌గ్రేషియా గురించి ఎంప్లాయ్ మెంట్ గురించి పోలీస్ డిపార్ట్‌మెంట్ అన్నారు. ఇక్కడ డిపార్ట్‌మెంట్‌లో ఎక్స్‌గ్రేషియా గురించి సభ్యులు......

(అంతరాయం)

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– నేను మంత్రిగారిని ఏమడిగానంటే, ఆ ముగ్గురు అమ్మాయిలపైన యస్.ఐ. చెప్పిన ప్రకారం ఒక్కరిపైన అన్నారు, కానీ యస్.పి.గారు ఫస్టు టైం వెళ్ళినప్పుడు ఎవరిపైన చేయలేదన్నారు. రెండవసారి చెప్పినప్పుడు ఆ అమ్మాయి ఒప్పుకుంది అప్పుడు కంప్లయింట్ ఇచ్చింది, ఇప్పుడు వాస్తవాలు ఏమంటే ముగ్గురి పేర్లు చెబితే పర్మనెంట్‌గా వాళ్ళకు పెళ్ళిళ్ళు కావనే భాయంతోనే వాళ్ళు చెప్పడం లేదు, అదీ కాకుండా అవతల వాళ్ళు వారిని చంపుతారు అనే భయపడుతున్నారు. నేను మిమ్మలను అడిగేది, ఆ ముగ్గురికీ తిరుమల తిరుపతి దేవ స్థానం ఉంది .మహిళా యూనివర్సిటీ ఉంది. వాళ్ళను రికార్డ్సు అసిస్టెంట్‌లుగాగానీ ఏదో ఇవ్వండి వాళ్ళ చదువులు బట్టి, అర్హతలను బట్టి అయిదర్ పద్మావతి ఉమన్ యూనివర్సిటీ లోగానీ, తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగాలు ఇవ్వండి. అది చాలా సింపుల్ అది ఇవ్వడానికి ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్ అవసరం లేదు...... టి.టి.డి.లో ఉద్యోగాలు ఇప్పించండి అది చాలా సింపుల్ అందులో ఇవ్వడానికి ఎంప్లయిమెంటు కూడా అవసరం లేదు ఈ రోజు తీసుకొంటున్నారు అక్కడ ఇప్పించమనండి. వాళ్ళ పొట్ట కోసం మేము అడుగుతున్నాము అవి అన్నీ.

3.00 మ.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా నా వరకు సంబంధించినంత వరకు ఈ కేసునకు సంబంధించిన ఇన్‌వెస్టిగేషన్‌లో కాని అరెస్టులు చేయడంలోగాని ఇతరత్రా విషయాల్లో కాని చట్టబద్ధంగా ఎంత తీవ్రంగా తీసుకోవాలో అంత తీవ్రంగా తీసుకోడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని మనవిచేస్తున్నాను. ఎక్స్‌గ్రేషియా గురించి పరిశీలన చేస్తాము.

Mr. Speaker:- All Demands are deemed to have been moved. All cut motions are deemed to have been moved. All other items are postponed.

## 1992–93 సంవత్సరమునకు బడ్జెట్ గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం.VII –అబ్కారీ పరిపాలన

అభ్యర్థన నెం.XLVI –సర్వే, గణాంకములు

అభ్యర్థన నెం.VIII వాణిజ్య పన్నుల నిర్వహణ

అభ్యర్థన నెం. XXX -దేవదాయ, ధర్మాదాయ శాఖానిర్వహణ

అభ్యర్థన నెం. V -రెవిన్యూ, జిల్లా పరిపాలన

అభ్యర్థన నెం. VI -స్టాంపులు, రిజిస్ట్రేషను

అభ్యర్థన నెం. XXVIII -సహాయ, పునరావాసములు

అభ్యర్థన నెం. XXIX -ప్రకృతి వైపరీత్యములు

Sri P. Pamachandra Reddy:- Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 92,58,83,000 under Demand No. VII - Excise Administration".

"That the Government be granted a sum not exceeding Rs. 9,00,06,000 under Demand No. XLVI - Survey and Statistics".

Sri K. Bapiraju:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 77,92,42,000 under Demand No. VIII - Commercial Taxes Administration".

Sri K. Bapiraju:- Sir, on behalf the Minister for Endowments I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 3,07,53,000 under Demand No. XXX - Administration of Religious Endowments".

Sri D.L. Ravindra Reddy:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 145,10,32,000 under Demand No. V - Revenue and District Administration".

"That the Government be granted a sum not exceeding Rs. 13,85,42,000 under Demand No. VI- - stamps and Registration".

"That the Government be granted a sum not exceeding Rs. 1,40,93,000 under Demand No. XXVIII - Relief and Rehabilitation".

"That the Government be granted a sum not exceeding Rs. 71,03,81,000 under Demand No. XXIX - Relief on Account of Natural Calamities".

DEMAND NO.V - REVENUE AND DISTRICT ADMINISTRATION :

Rs. 145,10,32,000/-

Sri P. Nageswara Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

మెదక్ జిల్లా కంది గ్రామములో (సంగారెడ్డి మండలము) భూసంస్కరణ చట్టము క్రిందట విశాలు భూములు భూస్వామి అయిన పట్వాల మహారాజుగారు సరెండరు ఎ. 149.20 సెంట్లు చేయడం జరిగినది యిట్టిభూమి పేదవారలకు పంపిణి చేయటములో విఫలమైనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాష్ట్రములో భూస్వాముల అధీనములో వున్న ప్రభుత్వం యొక్క అన్నిరకాల భూములు - ప్రభుత్వము విఫలమైనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాష్ట్రములో భూసంస్కరణలు ప్రకటన ఖచ్చితంగా అమలు పర్చటములో విఫలమైనందులకు నిరసనగా.

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామ ఆర్.ఎస్.నెం.20లోని బంజరు భూమిని ఆ గ్రామ హరిజన, గిరిజన, వెనుకబడిన కులాల వారు 211 మంది 120 ఎకరాల బంజరు భూమిని సాగుచేసుకుంటుండగా 1985 వ సంవత్సరములో ఆ భూమిలో పరిశ్రమలు నిర్మిస్తామని చెప్పి, హరిజన, గిరిజనులకు ఉద్యోగాలతోపాటు ఒక్కొక్క కుటుంబానికి 10 సెంట్లు యిండ్ల స్థలాలు మంజూరు చేస్తామని చెప్పి ఆ భూమినుండి వారిని ఖాళీ చేయించి ఇప్పటివరకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

గుంటూరు జిల్లా కొల్లూరు మండలం చింతల్లంక గ్రామంలో సుమారు మూడు ఎకరముల ప్రభుత్వ భూమిని భూస్వాములు అనుభవించుకొనుచుండగా ఆ భూమిని హరిజనుల

ఇండ్ల స్థలాల కొరకు మంజూరు చేయవలసిందిగా చాలా కాలంగా ఆందోళన చేస్తున్నప్పటికి దానిని మంజూరు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

గుంటూరు జిల్లా కొల్లూరు మండలం పెసర్లంక గ్రామ నివాసి శ్రీ తిరుమల శెట్టి కృష్ణ మోహన్, S/o శేషయ్య అనునతనికి అన్ని అర్హతలు వుండి, గ్రామాధికారిగా సుమారు నాలుగు సంవత్సరముల అనుభవమున్నప్పటికీ, అతనిని విలేజ్ డెవలప్మెంటు అధికారిగా నియమించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

సముద్రతీర ప్రాంతాలలోని ప్రభుత్వ బంజర్లను ఆ ప్రాంతాలలోని మత్స్యకార్మిక తదితర పేదలకు కుటుంబానికి ఒక హెక్టారు వంతున పంపిణీ చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

కృష్ణాజిల్లా నిడుమోలు గ్రామంలో బలహీన వర్గాలవారికి ఇళ్ల స్థలముల కొరకు దేవాలయ భూమిని సేకరించేందుకు జిల్లా అధికారులు ప్రతిపాదనలు పంపినప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోనందుకు నిరసనగా

Dr. Ravindranath Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాదులోని అన్ని నియోజకవర్గాలలో హరిజనులకోసం పక్కా ఇళ్లు నిర్మించ నందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

For not allowing sufficient fund to undertake issue of Pattadar Pass Books (Revenue)

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాదులోని హిందూ శ్మశాన భూములను భూఆక్రమణ జాతులు ఆక్రమించి అమ్ముకొనుచున్నా యింతవరకు ప్రభుత్వం అరికట్టనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

వికారాబాద్, తాండూర్, చేవెళ్ల నియోజకవర్గాలలోని హరిజనులకు, బలహీనవర్గాల వారికి ఇండ్ల స్థలాలు పంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

కారవాన్ నియోజకవర్గంలోని మురికివాడల్లో నివసించే పేదలకు ఇండ్ల పట్టాలు ఇంతవరకు ఇవ్వనందులకు నిరసనగా

Sri K. Ramulu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మంచాల మండలము ఖానాపురం గ్రామంలోని సర్వే నెం. 79/1, 20 ఎకరములు 79/2 20 ఎకరములు 79/22-26 సుమారు 40 ఎకరముల భూమి, భూస్వాములు ప్రభుత్వ భూమిని పట్టా చేసుకొని, అనుభవిస్తున్నందుకు, అట్టి పట్టాలు రద్దు చేసి పేదలకు యివ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

---

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలము, పులిమామిడి గ్రామంలో సర్వే నెం.109 నుండి 116 సర్వే నెంబరు వరకు 234 ఎకరముల భూమి దేవాలయ భూమి ప్రభుత్వము స్వాధీనముచేసుకొని ఆ గ్రామ పేదలకు పంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలము, గుమ్మడ వెల్లి గ్రామ భూస్వామి బత్తుల రంగారెడ్డి గార్ల భూమి అడిషనల్, ఆర్డివో లాండ రిఫార్మ్సుగారు 419 ఎకరాలు సీలింగు భూమిగా తీర్పు యిచ్చినప్పటికీ ప్రభుత్వం భూమి లేని పేదలకు భూమి యివ్వ నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహీం ఏటన్ మండలములోని కప్పాపాడు గ్రామంలోని బినామీ భూములను ప్రభుత్వము రద్దు చేసి పేదలకు భూమి పంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపట్నం మండలము, పెద్ద తూండ్ల గ్రామంలోని, బినామీ, దేవాలయ భూములను ప్రభుత్వము స్వాధీము చేసుకొని పేదలకు భూమి పంచ నందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా యాచారం మండలము, తాడిపర్తి గ్రామంలోని ప్రభుత్వము భూమి సర్వేనెం. 12, 19, 66, 109/ఎ, 109/3, 104/ఎ; 109/6, 109/8, 110/ఎ, 114/ఎ, 114/3, 114/4, 114/5, 114/6, 114/7, 155/2 గల ప్రభుత్వ భూములను భూస్వాములు రెవిన్యూ రికార్డు తారుమారు చేసి పట్టాలు చేసుకొని అనుభవిస్తూ, పేదలకు భూమి దక్కకుండా భూస్వామ్య ప్రభుత్వ విధానాలకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండల రెవిన్యూ అధికారి పై ప్రజలు, శాసన సభ్యులు రాజగోపాల్ అవినీతి కార్యకలాపాలపైన ఎంక్వరీచేసి ఎమ్.ఆర్.వో. పై చర్య తీసుకోమని కొరినను చర్య తీసికోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో 1989 సంవత్సరంలో పేద హరిజన పేట అగ్ని ప్రమాదములో 7 యిండ్లు కాలి భూడిదయి నిరాశ్రయులైనందున ఇందిరా అనాటి యోజన క్రింద 7 గురికి గృహాలు మంజూరు షేయమని కోరినను మంజూరు కానందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పాడూరు మండలము వేడంగి పంచాయితీ వేడంగి పాలెంలో పేద హరిజనులకు యిండ్ల స్థలాలు కొరకు భూమి ఎంక్వరీ యింతవరకు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండల రెవిన్యూ అధికారి శాసనసభ్యుడయిన నన్ను అవమానించి నిర్లక్ష్యంగా దుర్భాషలాడితే నేను ఫిర్యాదు చేసి అతనిపై చర్య తీసికొమని కొరినను యింతవరకు చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలము భీమలాపురం గ్రామములో హరిజన, బడుగువర్గాల పేద ప్రజలకు యిండ్ల స్థలములు కేటాయించుటకు తగు భూమి ఎంక్వయిరీ చేసి చర్య తీసికోనందుకు నిరసనగా

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలము కోడేరు గ్రామములో లంకవాసులకు యిండ్ల స్థలాలు మంజూరు చేయనందుకు నిరసనగా·

Sri K. Ramulu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలము కాడమంచిలి గ్రామములో హరిజన, బలహీనవర్గాలకు యిండ్ల స్థలాలు ప్రభుత్వము మంజురు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లాలో భూస్వాములు బినామీ పేర్లతో అనుభవించుచున్న భూములను ప్రభుత్వము స్వాధీనపర్చుకొని నిరుపేదలకు పంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

ఇబ్రాహీం పటన్ నియోజకవర్గములోని అయిదు మండలములోని, ఆర్·వో·ఆర్ పని విధానము వలన రైతులకు నష్టం కలిగించినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వము భూమిలేని పేదలకు సర్టిఫికెట్స్ యిచ్చి భూములను లబ్దిదారులకు, స్వాధీనపర్చనందుకు నిరసనగా

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

ఆర్·వో·ఆర్· పూర్తి చేసి రైతులకు పాసుబుక్కులివ్వకుండా జాప్యం చేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం స్వారారం గ్రామంలో అర్హులైన జంజరాల మల్లయ్య అతని సోదరులు 20 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న ప్రభుత్వ భూమి

నుండి ఎమ్.ఆర్.ఓ, ఆర్.ఐ. గ్రామ భూస్వాముల వత్తిడికి లోనై బేదకలో చెప్పినదానికి, అనర్హులైనవారిని తొలగించని దానికి నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాష్ట్రంలో అనేక జిల్లాలో పేదలకు భూముల పట్టా సర్టిఫికెట్లు పంచి భూస్వాధీన పర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

భూసంస్కరణలు సవరించి భూమి పంపకం చేయకుండా దృష్టికి తెచ్చిన బినామి భూములు కూడా పంచని దానికి నిరసనగా

Sri N. Chandra Babu Naidu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

We protest against the Government inability to hold district development review board meetings at least once in three months at the District Level.

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 1/-

రాష్ట్ర ఆదాయం సంతృప్తికర అభివృద్ధి సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైనందుకు నిరసనగా

Smt. E. Seetharamamma:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 1/-

For making the land grab tribunal totally ineffective in the state.

Sri T. Penchalaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాష్ట్రంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా

Dr. S. Venugopala Chary:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

We regret that Government is not taking any steps to appoint village Assistant posts in the state.

Sri D. China Malliah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

కరీంనగరు జిల్లాలోని అనేక మండలాల రెవిన్యూ అధికారులు బి.టి. సి.ఎస్.లకు 5 ఎకరాల ప్రభుత్వ భూమి పట్టాలు యివ్వటములో ఆలస్యము చేస్తూ ఇబ్బందుల పాలు చేస్తూ వేలాది రూపాయలంచాలు కాజేస్తున్నందుకు నిరసనగా

Sri D. China Mallaiah:- Sir, I beg to move;

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

మండల రెవిన్యూ అధికారులు డివిజన్ అధికారులు శాసనసభ్యుల సమన్వయములో నిమిత్తం లేకుండానే ప్రభుత్వభూముల మిగులు భూముల పంపక కమిటీలు వేసి తమ యిష్టము వచ్చిన విధంగా పంపకము చేస్తున్నందులకు పంపకము పెండింగ్‌లో పెట్టినందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

గ్రామాలలో కల ప్రభుత్వ భూములను ప్రధానంగా కరహితగ్రామం గన్నెరువరం గ్రామం హుస్నాబాద్ అదే విధంగా అనేక గ్రామాలలో నంబర్‌వారీగా తేల్చి భూములు లేని పేదలకు పంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

తరీ, పోలాల రెవెన్యూ శిస్తులను పెంచినందుకు నీటి తీరువాని పెంచినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 1/-

ఆంధ్రలోని మాదిరిగా తెలంగాణా జిల్లాలలోని గ్రామాలలో రెవెన్యూ సర్వే నెంబర్ల వారి రికార్డులు సర్వే జరిపించి, మార్పులు చేర్పులు కూడ సర్వే జరిపించుటకు క్రొత్త రికార్డులు తయారుచేసే అవకాశం తెలంగాణా జిల్లాలో కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 1/-

మిగులు భూములు ప్రభుత్వ భూములు పేదలకు పట్టాలు యిచ్చి సర్వేయర్ల ద్వారా హద్దులు ఏర్పరచలేనందుకు అదే విధంగా అట్టి భూములు పేదల కబ్జాలకు యివ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 1/-

ప్రతి రైతుకు పట్టాదారు పుస్తకాలు అన్ని వివరాలలో కల్పి యివ్వబడనందుకు నిరసనగా

Sri Baddam Bal Reddy:- Sir, I beg to move;

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 1/-

హైదరాబాద్‌నగర్ గోల్కొండా మండలం గుడి మల్కాపుర్ విలేజిలోని బోజెగుట్ట 66 ఎకరముల మిగులు భూమిని ప్రకటించినప్పటికి ప్రభుత్వం యింత వరకు స్వాధీనపర్చు కోనందుకు నిరసన తెలుపుతున్నాము

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 1/-

హైదరాబాద్ నగరములో గోల్కొండా మండలము పరిధిలో హాట్టి శ్రీరాములు ప్రజలకు సర్వే నంబరు 135/2 గుడిమల్కాపురము విలేజిలోని సుమారు 3 ఎకరముల స్థలమును పేదప్రజలకు పట్టాలు ఇచ్చినప్పటికి వారిని అక్కడకి రానివ్వకుండా అక్రమ ధారులు అమ్ముకొనుచున్నారు కావున.

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 1/-

హైదరాబాదులోని గోల్కొండ మండలములోని గుడిమల్కాపురము సర్వేనెంబరు 335/1 గల సుమారు 320 గుంటల భూమి మిగులు దానిని పేదహరిజనులకు పది సంవత్సరముల నుండి పట్టాలు యిస్తానని యింతవరకు ఇవ్వనందులకు ఆక్రమణదారులు అన్ని అమ్మి కొనుచున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 145,10,32,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాదులోని గోల్కొండ మండలంలోని బాల్కాపూర్ న్యూ హాకింపేట నుండి పటాన్ చెరువు వరకు ప్రభుత్వ భూమిని అమ్మికొనుచున్నారు కావున ఆక్రమణదారులను అరికట్ట నందులకు నిరసనగా

DEMAND NO. VI - STAMPS AND REGISTRATION Rs. 13,85,42,000/-

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 13,85,42,000/- for Stamps and Registration by Rs. 100/-

రిజిష్ట్రేషన్ ఆఫీసులో విపరీతముగా పెరిగిపోయిన అవినీతిని అరికట్టనందుకు నిరసనగా

Sri B. Gopala Krishna Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 13,85,42,000/- for Stamps and Registration by Rs. 100/-

For abnormal increasing, the stamp duty in our state.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 13,85,42,000/- for Stamps and Registration by Rs. 100/-

కోర్టుకేసులో విడోల నుండి దిక్కులేని వారల నుండి పేదవారల నుండి హరిజన గిరిజనుల నుండి భర్త నుండి వేరుపడివున్న లేదా భర్తదూరము చేసిన వారల నుండి రుసుం సెర్చితో స్టాంపుడ్యూటీలు వసూల్లు చేయబడుచున్నందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 13,85,42,000/- for Stamps and Registration by Rs. 100/-

పేద, వెనుకబడిన, హరిజన గిరిజన రైతుల నుండి రిజిష్ట్రేషన్ ఫీజులు వసూలు అధికంగా చేస్తున్నందుకు ఫ్రీగా మార్పులు చేయలేనందుకు నిరసనగా

DEMAND NO. VII - EXCISE ADMINISTRATION Rs. 92,58,83,000/-

Sri P. Nageswara Rao:- Sir, I beg to move;

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

మెదక్ జిల్లా హాలుకూరు మండల పరిధిలో జెడ్డిపల్లి గ్రామంలో శ్రీవాసు దేవరాయ కల్లు కాన్‌ట్రాక్టర్‌గారు చట్ట విరుద్ధంగ స్థానిక ఎక్సైజ్ ఉద్యోగుల తోడ్పాటులో కల్లు డిపో పెట్టుటకు కట్టుటకు దాశరధి శేర్‌ఖానిపల్లి రొయ్యపల్లి అండూరు, చింతలపర్రు మొదలగు గ్రామాలలో విక్రయములను అరికట్టుటలో విఫలమైనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

రాష్ట్రములో పెద్దకల్లు మున్నాబుర్లు వేల సంఖ్య గీత కార్మిక సంఘములకు టి.ఎఫ్.టి. సంఘములకు తమ పరిధిలోకి తీసుకొని కల్తీనట్లు విక్రయించుట కోట్లాది డబ్బులు సంపాదించుతూ వున్నందున రాష్ట్ర ప్రభుత్వము పై సంఘములను కాజేయ్యకుండా కట్టుదిట్టమైన చట్టము తీసుకురావటములో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

మెదక్ జిల్లా మండలము కూతుకూరు గ్రామం ఓడ్డపల్లిలో కల్లు కాంట్రాక్టర్ అయిన శ్రీ వాసు దేవరావుగారు డైములు ఫామ్ కల్పుతూ కల్తీకల్లు సిద్ధంచేస్తూ అమాయక ప్రాణులు తీసుకున్నప్పటికిని మరియు కల్తీకల్లు పట్టుకున్నప్పటికి ఇంతవరకు అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకొనడంలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

మెదక్‌జిల్లా పెద్దకల్లు కాంట్రాక్టరులను నిర్బంధ విధానము నుండి నేటి సంఘము లను మరియు శీత కార్మిక సంఘముల (టి.ఎఫ్.టి.) సభ్యులను విముక్తి చేయటంలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

మెదక్‌జిల్లా నర్సాపూర్ మండలము అమాచలలో చట్టవిరుద్ధంగా కల్లు కాంట్రాక్టరు డిపో పెట్టుటకు కల్తీకల్లు సిద్ధం చేస్తూ సుమారు 25 దుకాణములకు కల్తీకల్లు విక్రయించుటకు జరుగుతున్నందుకు దీని అరికట్టటంలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

మెదక్‌జిల్లా మండల కూతికూరు గ్రామం రెడ్డి జ్ఞానపురం గీత కార్మిక సొసైటీ అధ్యక్షులు డ్మెమో ఫామ్ కల్పుటకు కల్తీకల్లు విక్రయించుతూ వుండగా పట్టుబడటం జరిగినది. ఇంతవరకు అరెస్టు చేసి కఠినమైన చర్యలు తీసుకోనుటలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

మెదక్‌జిల్లా మండల కూతికూర గ్రామం ఓడ్డెపల్లిలో శ్రీ వాసుదేవరావు గృహంలో డెమో ఫారమ్ కల్లు జాయింట్ కమీషనరు ఎన్విరోన్‌మెంటు ఎక్సైజ్‌గారు పట్టుకోవడం జరిగింది. కాని స్థానిక ఎక్సైజు అధికారుల సహాయంతో యథావిధిగా కల్తీకల్లు విక్రయించుట జరుగుచున్నది. కాని చర్యలు తీసుకొనడంలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

రాష్ట్రములో కల్లుకాంట్రాక్టర్లు డ్మెమో ఫామ్ కల్పుతూ కల్తీకల్లు సిద్ధం చేస్తూ విక్రయించుతూ వున్నందుకు గాను వేలాది ప్రాణులు పోవుచున్నవి. కల్తీకల్లు విక్రయించుచున్న వారలపైన చర్యలు తీసుకొనడంలో సంపూర్ణంగా విఫలమైనందుకు నిరసనగా

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

కృష్ణాజిల్లా చల్లపల్లిలోని సారా బాట్లింగ్ ప్లాంటును పునర్నిర్మాణం చేయనందుకు నిరసనగా

Sri R. Ravindra Nath Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

For not providing necessary funds to establish infrastructure to curb manufacture of illicit liquor and cultivation of Ganga.

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.,92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

ప్రతి సంవత్సరం వేలం పాటలో సారల ధర పెంచి కల్తీసారా అమ్మి ప్రజల ప్రాణాలు బలికొన్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

ప్రతి టి.ఎఫ్.టి.పి.ఎస్ లకు చెట్లు పెంచుటకు 5 ఎకరాలు భూమి కేటాయించ నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

రాష్ట్ర కల్లు, గీత పారిశ్రామిక సహకార సంఘాన్ని ఏర్పరచి అధ్యక్షున్ని నియమించి డైరెక్టర్లను నియమించక తగ్గిన ధనం కేటాయించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by. Rs. 100/-

కల్లునుంచి వచ్చే ఆదాయము నుండి 25 శాతము గీత కార్మికుల సంక్షేమానికి కేటాయించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

కల్లు చెట్లు, గీత కార్మికులు వుంటున్న పట్టణాలన్నిటిలో వేలంపాటలు కాకుండా టి.సి.ఎస్. టి.ఎఫ్.టి.నకు ఇవ్వనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

చెట్లమీద నుండి పడిన కల్లుగీత కార్మికులకు శాశ్వత వికలాంగునికి ఇచ్చే ఎక్స్ గ్రేషియా పెంచనందుకు నిరసనగా.

Sri N. Chandra Babu Naidu- Sir, I beg to move;

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

We express our regrets for huge amounts of arears to state exchequer are unrecovered, they are lime excise tax.

Sri B. Gopala Krishna Reddy:- Sir, I beg to move;

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

For issuing Molasis to manufacturers of Indian made foreign liquor instead of distileries.

Smt. D. Nagavali:- Sir, I beg to move;

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 1/-

We protest against the sales tax concessions to IMFL (Indian Made Foreign Liquour) which announced by the Government favouring ruling party people.

Sri A. Sudarshan:- Sir, I beg to move;

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

రాష్ట్రములోని ఎక్సైజు కాంట్రాక్టర్లు భారీ మొత్తంలో రాష్ట్ర ఖజానాకి బాకీలు పడినప్పటికీ వసూలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందినందుకు నిరసనగా

Sri D. Rajagopal:- Sir, I beg to move;

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా అచంట మండలం పెనుమంచిలి గ్రామం తూర్పు గరుప హరిజన పేటలో రంపా వెంకట్రావు పాఠశాల పక్కన లైసెన్సు లేకుండా ప్రభుత్వ సారాయి షాపు పెట్టి ప్రజలను యువకులను పాడు చేస్తుంటే లైసెన్సు లేక పాఠశాల ప్రక్కన నడుపు చున్న సారాయి షాపు తీసివేయమని. నేను ఫిర్యాదు చేసినాను. చర్య తీసుకొనందుకు నిరసనగా

Sri D. China Mallaiah:- Sir, I beg to move;

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

కల్లు గీత పారిశ్రామిక కార్పొరేషన్ మేనేజిమెంటు చార్జిస్ కూడా ఇవ్వనందుకని నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

తాటి ఈత చెట్లను గీయు సందర్భంలో అకస్మాత్తుగా పడి మరణించిన లేదా వికలాంగులయిన కుటుంబాలకు జీవన భృతి యాభైవేల రూపాయలు వికలాంగులకు 25 వేల రూపాయలుగా నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 1/-

కల్లు మత్తుపానీయాలు రాష్ట్రం నుండి తొలగించలేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

తాటి ఈత చెట్ల యొక్క ముడిసరుకులతో పరిశ్రమలను నెలకొల్పి గీత కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

కల్లును శీతల పానీయంగా నిలువ చేయగల అవకాశం కల్పించబడనందుకు ఇతర దేశాలకు ఎగుమతి అవకాశాలు కల్పించబడనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

కల్లు గీత కార్మికులకు పెన్షన్ స్కీములు జి.పి.ఎఫ్., పి.ఎఫ్ తదితర ట్రేడ్ యూనియన్ల హక్కుల చట్టాన్ని వర్తింపచేయబడనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

కల్లు గీత కార్మికులకు ప్రభుత్వ భూములు చెట్లు పెంచుటకు సొస్సైటీకి 5 ఎకరాల పట్టాలు యివ్వాలని ప్రభుత్వ జి.ఓ. వున్న క్రింద అధికారులు ప్రతి సొస్సైటీ వద్ద 5 నుండి.10 వేల రూపాయల లంచాలు తీసుకుంటునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 1/-

వనాలు, తోట ఈత చెట్లను పెంచుటకు ప్రభుత్వ భూములు లేని గ్రామాలలో వనాలు వున్న భూములకు లేనిచో వేల్లైన భూమిని సొస్సైటీకి 10 ఎకరాలు కొని యిచ్చే పద్ధతి అమలు చేయబడనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

కల్లుగీత కార్మికులకు పక్కా యిండ్ల నిర్మాణము వసతులు కల్పించబడనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

అబ్కారీలో 3 విధాల పన్నులను రద్దుచేసి ఒకే ఒక్క విధమైన పన్ను అధికారుల శ్రేయోభిలాషిగా వుండే విధానాన్ని అమలు చేయనందుకు, అబ్కారీలో వేలం పాటతో టి.ఎఫ్.టి.ఎ.లు టి.సి.ఎస్.లు అనే 3 పద్ధతులు కొనసాగిస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 1/-

అబ్కారీలో అదనపు చెట్ల మంజూరీలో సాలీనా వ్యవహారాన్ని తమ విధులను నిర్వహించవలసిన అధికారులు నేటికి లంచాలను ముడుపులుగా మార్చి స్వీకరిస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

ఎక్సైజులో కల్లు గీత కార్మికులకు అనుకూలమైన చట్టాలు సవరించనందుకు పాత చట్టాలనే అమలు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

గీత పారిశ్రామిక సహకార కార్పొరేషన్ ఇచ్చి దానికి రాష్ట్ర కల్లుగీత ఆదాయంలో కనీసం 25 శాతం డబ్బునైనా యిచ్చి దాన్ని కల్లుగీత కార్మికుల సంక్షేమం గురించి ఆచరించే అన్ని పార్టీల కార్యకర్తలతో కూడిన కమిటీ వేయబడనందుకు నిరసనగా

Sri N.V. Krishnaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 92,58,83,000/- for Excise Administration by Rs. 100/-

Failure to regularise the administration.

**DEMAND NO. VIII - COMMERCIAL TAXES ADMINISTRATION**

**Rs. 77,92,42,000/-**

Sri R. Ravindra Nath Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 77,92,42,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

వాణిజ్య పన్నులు సక్రమంగా వసూలు చేయనందుకు నిరసనగా

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 77,92,42,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

బిల్లులు ఇవ్వకుండా జీరో బిజినెస్సు చేస్తున్నప్పటికీ టాక్సు ఎగవేసే వారిని అరికట్టి అదనపు ఆదాయాన్ని సమకూర్చనందుకు నిరసనగా

Sri Y. Ramakrishnudu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 77,92,42,000/- for Commercial Taxes Administration by Rs. 1/-

Causing loos of Government revenues by abolishing the entry tax.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 77,92,42,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

కమర్షియల్ టాక్సెస్ విభాగమును పన్నుకట్టి కోట్లాది రూపాయలను కాజేస్తున్న జీరో మార్క్ బిజినెస్సు దారులు దొంగ నిలువ దారులను తగు విధమైన చట్టల ద్వారా అరికట్టలేనందుకు నిరసనగా

DEMAND NO. XXVIII - RELIEF AND REHABILITATIONS

Rs. 1,40,93,000/-

Sri R. Ravindra Nath Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,40,93,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

For not enhancing the sanction of ex-gratia to fire and flood victims in the state (Relief and Rehabilitation)

Sri B.V. Nagi Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,40,93,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

For not repairing breached tanks early in our state.

To reduce the allotment of Rs. 1,40,93,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

For not attempting to modernise the Godavari river delta irrigation system.

Sri N. Chandrababu Naidu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,40,93,000/- for Relief and Rehabilitation by Rs. 1/-

రాష్ట్రంలో కరువు పరిస్థితి దాదాపుగా అన్ని జిల్లాల్లో వున్నప్పటికీ ప్రభుత్వము తగిన చర్యలు తీసుకోనందుకు నిరసనగా

DEMAND NO. XXIX - RELIEF ON ACCOUNTS OF NATURAL CALEMITIES

Rs. 71,03,81,000/-

Sri P. Nageshwara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 71,03,81,000/- for Relief an Accounts of Natural Calemities by Rs. 1/-

అనంతపురం జిల్లా ఎడారిగా మారకుండా నిరోధించేందుకు ప్రాధాన్యత యిచ్చి రూపొందించిన వెయ్యికోట్ల పథకంలో భాగంగా ఏటా వంద కోట్లు కేటాయించలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 71,03,81,000/- for Relief on Accounts of Natural Calemities by Rs. 100/-

1990 మేలో వచ్చిన తుఫానుకు గుంటూరు జిల్లా ఏడ్లపాడు మండలం ఏడ్లపాడు గ్రామ నివాసి మన్నెంకోటయ్యకు చెందిన యింటి గోడ కూలి అతను చనిపోగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సహాయం వేల రూపాయలు అతని వారసులైన మన్నెం అంజనేయులు మన్నెం అంజమ్మలకు చెల్లించనందుకు నిరసనగా

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 71,03,81,000/- for Relief on Accounts of Natural Calemities by Rs. 100/-

రాష్ట్రంలో 121 జిల్లాలలో కరువు తీవ్రంగా వున్నప్పటికీ ఏ విధమైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా

Sri T. Seetaram:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 71,03,81,000/- for Relief on Accounts of Natural Calemities by Rs. 100/-

For not being able to utilise the WORLD BANK AID for cyclone reconstruction properly.

DEMAND NO. XXX - ADMINISTRATION OF RELIGIONS ENDOWMENTS

Rs. 3,07,53,000/-

Sri R. Ravindra Nath Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,07,53,000/- for Administration of Religions Endowments by Rs. 100/-

కారవాన్ నియోజకవర్గంలో కళ్యాణ మండపం నిర్మించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 3,07,53,000/- for Administration of Religions Endowments by Rs. 1/-

For not allowing the TTD funds to construct Kalyan Mandapam and to renovate old temple demaged by foreign rules -

Sri G. Appala Suryanarayana:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,07,53,000/- for Administration of Religions Endowments by Rs. 100/-

షాపులు ఇళ్ళకేటాయింపులో అవినీతికి పాల్పడ్డ టి.టి.డి. అధికారుల మీద తగు చర్యలు తీసుకోనందుకు నిరసనగా

Sri S. Venkateshwara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,07,53,000/- for Administration of Religions Endowments by Rs. 100/-

We express regrets that the Government failed to install conveyer belt to the sanctorum to take piligrims for a darshan at Tirumala.

Sri B. Gopala Krishna Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,07,53,000/- for Administration of Religions Endowments by Rs. 100/-

For not maintaining the Sri Kurmam Temple in the SriKakulam District in an reasonable condition.

Sri K. Ramulu:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 3,07,53,000/- for Administration of Religions Endowments by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరము మండలము, కొంగర విర్యాల దేవాలయ భూములు, దేవాలయ కమిటీ లేక అన్యాక్రాంతము అగుచున్నందున దానికి నిరసనగా

DEMAND NO. XLVI - SURVEY AND STATISTICS Rs. 9,00,06,000/-

Sri B. Venkateshwara Rao:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 9,00,06,000/- for Survey and Statistics by Rs. 100/-

శ్రీ సయ్యద్ అహ్మద్ అను వారు కర్నూలులో అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ సర్వేగా పనిచేస్తూ రిటైర్ సుమారు మూడు సంవత్సరములు కావస్తున్నప్పటికి, అతనిపై ఏదో ఎంక్వయిరీ పూర్తి చేయించకుండా అతనికి పెన్షన్ ఫిక్సచేసి చెల్లించకుండా అతనిని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నందుకు నిరసనగా

Mr. Speaker:- Cut motions moved.

The House is adjourned till 8-30 A.M. tomorrow.

(The House then adjourned at 3.05 P.M. till 8.30 A.M. on Saturday, the 19th September, 1992.)